జాతీయ దినపత్రిక
Postail Licence No. L/KNL/3-52(D) 2018 - 2020
# ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం
Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi
సంపుటి :03 సంచిక :334 పేజీలు 8 వెల : 5 శుక్రవారం 22 ఆగష్టు 2025

జాతీయ దినపత్రిక
ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం
వాస్తవాల్లే వార్తలుగా వ్రాసే సత్తా ఉన్న దినపత్రిక

CELEBRATING 9 Years ANNIVERSARY
వార్షికోత్సవ ప్రత్యేక సంచిక

ప్రకటనదారులకు, పాఠకులకు మా నమస్సుమాంజలులు...
9వ వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేయుట గురించి
పాఠకులారా !.. ఉదయం దినపత్రికను హృదయపూర్వకంగా అభిమానించినందుకు మేనేజ్‌మెంట్ మీకు అభినందనలు తెలియజేస్తుంది.
వాస్తవాలే వార్తలుగా మలుచుకొని నిజాన్ని ఇజంగా చేసుకొని నిరంతరం నూతన వరవడిలో పత్రికను మీ ముందుకు తెస్తున్నామన్నా విషయం మీకందరికీ తెలిసిందే.
పత్రిక నడవాలంటే ఆర్థిక మూలాలు ముఖ్యం. కావున మీరంతా వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనులు మంజూరు చేసి పత్రికాభివృద్ధికి మీ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందజేయవలసిందిగా ఆకాంక్షిస్తున్నాము ....
మీ... ఉదయం దినపత్రిక ఎడిటర్

తారీఫ్
బ్యాక్ కవర్ పేజి మల్టీకలర్ : 50,000/-
ఇన్నర్ మల్టీకలర్ పేజి : 20,000/-
ఫ్రంట్ మల్టీకలర్ పేజి : 70,000/-
బ్లాక్ & వైట్ పేజి
బ్యాక్ పేజి : 20,000/-
ఇన్నర్ పేజి : 20,000/-
ఫ్రంట్ పేజి : 30,000/-

గమనిక : సకాలంలో ప్రకటనల తాలుకా ఫోటోలు మరియు మెటీరియల్‌ను ఉదయం తెలుగు దినపత్రిక విలేకరులకు అందజేయవలసిందిగా కోరడమైనది.
ప్రకటనదారులకు విజ్ఞప్తి...

# ఎమ్మెల్యేల తీరుపై చంద్రబాబు ఆగ్రహం

**అడ్డగోలుగా వ్యవహరిస్తే సహించేది లేదని హెచ్చరిక**

**ఎమ్మెల్యేలతో మాట్లాడే బాధ్యత మంత్రులకు అప్పగింత**



అమరావతి:ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుఅధ్యక్షతన గురువారం సచివాలయంలో కేబినెట్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై సీఎం చంద్రబాబు చర్చించారు. ఈ క్రమంలో ఎమ్మెల్యేలకు సీఎం చంద్రబాబు గట్టి వార్నింగ్ ఇచ్చారు. నేతలు ఇష్టమొచ్చినట్లుగా ప్రవర్తిస్తే ఉపేక్షించేంది లేదని హెచ్చరించారు. ఎమ్మెల్యేలే అడ్డగోలుగా వ్యవహరిస్తే ఎవరూ బాధ్యత వహిస్తారని ప్రశ్నించారు. తప్పు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వార్నింగ్ ఇచ్చారు. ఏపీలో క్రిమినల్ మాఫియా ఒకటి తయారైందని ధ్వజమెత్తారు. వీళ్ల పట్ల చాలా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఆయా జిల్లాల ఇన్‌చార్జ్ మంత్రులు వారి పరిధిలోని ఎమ్మెల్యేలను పిలిపించి వెంటనే మాట్లాడాలని సూచించారు సీఎం చంద్రబాబు. ఉదయం కేబినెట్ సమావేశానికి ముందు సీఎం నివాసంలో మంత్రి నారా లోకేష్‌తో బ్రేక్‌ఫాస్ట్ మీటింగ్‌లో మంత్రులు పాల్గొన్నారు. బ్రేక్ ఫాస్ట్ మీటింగ్‌లో కూడా పలు జాగ్రత్తలను మంత్రి లోకేష్ సూచించారు. ఏడుగురు ఎమ్మెల్యేలు వ్యవహరించిన తీరుపై లోకేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి విషయం మంత్రులు లోకేష్ దగ్గర ప్రస్తావించారు. ఇలా రోడ్డు మీద పడి దాడి చేయడం ఏమిటని లోకేష్ ప్రశ్నించారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం అయితే సహించేది లేదని హెచ్చరించారు. సీఎం చంద్రబాబు కూడా చాలా సీరియస్‌గా ఉన్నారని చెప్పారు. సంక్షేమ పథకాలు ముఖ్యంగా స్త్రీ శక్తి పథకం బాగా జనంలోకి వెళ్లాయని తెలిపారు .పులివెందుల మనం గెలిచిన విషయం కూడా ప్రజల్లోకి వెళ్లిందని.. కానీ ఈ సమయంలో ఎమ్మెల్యేలు ఇలా చేస్తే అది ఎక్కువగా జనంలోకి వెళ్తుందని పేర్కొన్నారు. ఇలాంటి ఎమ్మెల్యేలు అందరినీ కట్టడి చేయాలని లోకేష్ చెప్పుకొచ్చారు. వీరిని కట్టడి చేయాల్సిన బాధ్యత ఇన్‌చార్జి మంత్రులదేనని సీఎం చంద్రబాబు చెప్పారని అన్నారు. లేడీ డాన్ విషయాల్లో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. పెరోల్ ఇచ్చే విషయంలో కూడా జాగ్రత్తగా ఉండాలని హోంమంత్రి వంగలపూడి అనితకి దిశానిర్దేశర చేశారు. ఎమ్మెల్యేలు పెరోల్ కోసం సిఫార్సు చేసిన విషయాన్ని లోకేష్ ప్రస్తావించారు. నెల్లూరు జిల్లాకు చెందిన ఎమ్మెల్యే సునీల్ పేరును లోకేష్ ప్రస్తావించారు. అందుకనే ఎమ్మెల్యేలు జాగ్రత్తగా ఉండాలని మార్గనిర్దేశర చేశారు. ఈ నెల 23వ తేదీన మంత్రులు, కొంతమంది ఎమ్మెల్యేలతో సీఎం చంద్రబాబు నివాసంలో భేటీ- అవుతారని వెల్లడించారు. జిల్లా పార్టీ కమిటీ-లు, ఇతర కమిటీ-ల నియామకంపై ఈ భేటీలో చర్చిస్తారని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు.

# ఎన్‌డిఎ అభ్యర్థికి మద్దతు జగన్ నిర్ణయం



## దీనిపై రెండో ఆలోచన లేదు: బొత్స

రాజమండ్రి:ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఎన్డీఏ అభ్యర్థికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్ మద్దతు ప్రకటించారు.. ఈ విషయమై రాజమండ్రిలో మీడియాతో మాట్లాడిన మాజీ మంత్రి, వైసీపీ ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ.. కీలక వ్యాఖ్యలు చేశారు.. ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో వైసీపీ స్టాండ్ పై క్లారిటీ ఇచ్చారు.. రాజ్యాంగ బద్ధమైన పదవులకు నెంబర్ గేమ్ ఉండకూడదనేది వైసీపీ విధానమని స్పష్టం చేశారు బొత్స.. పార్టీ ఆవిర్భావం నుంచి ఇదే విధానాన్ని కొనసాగిస్తున్నాం.. గతంలో కాంగ్రెస్ హయాంలో రాష్ట్రపతిగా ప్రణబ్ ముఖర్జీకి జగన్ మద్దతు ఇచ్చారు.. ఇప్పుడు అదే విధంతో ఎన్డీఏ ఉపరాష్ట్రపతి అభ్యర్థికి మద్దతిస్తాం అని స్పష్టం చేశారు.. అయితే, తెలుగు అభ్యర్థికి మద్దతు ఇవ్వాలని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి చేసిన అభ్యర్థన పరిగణలోకి తీసుకునేది కాదని కొట్టిపారేశారు. ఉపరాష్ట్రపతిగా ఎన్డీఏ అభ్యర్థి ఎన్నిక ఏకగ్రీవం చేయాలని భావించిన బీజేపీ.. ఎన్డీఏ కూటమితో పాటు-.. ఇతర పార్టీల నేతలతోనూ సంప్రదింపులు జరిపింది.. అయితే, ఇండియా కూటమి అభ్యర్థిని ప్రకటించడంతో.. ఎన్నికలు అనివార్యం అయ్యాయి.. ఎన్డీఏ ఉపరాష్ట్రపతి అభ్యర్థి కూడా దక్షిణాదికి చెందినవారు కదా? అని ప్రశ్నించారు వైసీపీ ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ.. రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్.. వైఎస్ జగన్‌కు ఫోన్ చేసి ఈ ఎన్నికను ఏకగ్రీవం చేయాలని కోరారు.
ఇండియా కూటమి తన అభ్యర్థిని బరిలోకి దింపాలని నిర్ణయించడంతో పోటీ- అనివార్యమైందని తెలిపారు. ఎన్డీఏ అభ్యర్థిగా మహారాష్ట్ర గవర్నర్, తమిళనాడుకు చెందిన సీపీ రాధాకృష్ణన్‌ను రంగంలోకి దింపుతున్నామని.. ఆయన్ను బలపరచాలని వైఎస్ జగన్‌ను కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన జగన్.. పార్టీలో మాట్లాడుకుని నిర్ణయం తీసుకుంటామని చెప్పారు.. ఆ తర్వాత ఎన్డీఏ అభ్యర్థికి మద్దతు ప్రకటించారు.. ప్రస్తుతం వైసీపీకి లోక్‌సభలో నలుగురు, రాజ్యసభలో ఏడుగురు.. మొత్తం 11 మంది సభ్యుల బలం ఉన్న విషయం విదితమే..

**మెగా డీఎస్సీ మెరిట్ జాబితాపై కీలక అప్‌డేట్.. అభ్యర్థులకు సూచనలివిగో!**

2వ





**మేట్టూరుకు జలకళ**

2వ

# ఎపి కేబినేట్ కీలక నిర్ణయాలు



**మొత్తం 33 అజెండా అంశాలకు ఆమోదం**

**రాజధాని పరిధి 29 గ్రామాల్లో రూ.904 కోట్లతో అభివృద్ధి**

**పర్యాటక ప్రాజెక్టులకు ప్రభుత్వ భూముల కేటాయింపు**

**డిప్యూటేషన్, ఔట్‌సోర్సింగ్ ప్రాతిపదికన 2,778 పోస్టుల భర్తీ**

**మండలి వెంకట కృష్ణారావు అధికార భాషా సంఘం'గా మార్పు**

**వేస్ట్ రీసైక్లింగ్ పాలసీ...నాలా చట్టానికి ఆమోదం**

**కేబినేట్ వివరాలు వెల్లడించిన యంత్రి పార్థసారథి**

**అమరావతి:** మంత్రివర్గ సమావేశంలో మొత్తం 33 అజెండా అంశాలకు ఆమోదం లభించింది. 51వ సీఆర్‌డీఏ సమావేశం ప్రతిపాదనలకు మంత్రివర్గం ఆమోద ముద్ర వేసింది. రాజధాని పరిధి 29 గ్రామాల్లో రూ. 904 కోట్లతో మౌలిక వసతుల కల్పనకు పచ్చజెండా ఊపింది. ఏపీ సర్క్యులర్ ఎకానమీ, వేస్ట్ రీసైక్లికింగ్ పాలసీ (4.0) 2025-30కి ఆమోదం తెలిపింది. చంద్రబాబు అధ్యక్షతన సచివాలయంలో నిర్వహించిన సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. పర్యాటక ప్రాజెక్టులకు ప్రభుత్వ భూముల కేటాయింపు మార్గదర్శకాలకు ఆమోద ముద్ర వేసింది. సీఆర్‌డీఏ పరిధిలో వివిధ సంస్థలకు భూ కేటాయింపులపై మంత్రివర్గ ఉపసంఘం సిఫార్సులకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. గ్రామ, వార్డు సచివాలయాల్లో డిప్యూటేషన్, ఔట్‌సోర్సింగ్ ప్రాతిపదికన 2,778 పోస్టుల భర్తీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అధికార భాషా సంఘం పేరును 'మండలి వెంకట కృష్ణారావు అధికార భాషా సంఘం'గా మార్పునకు ఆమోదం తెలిపింది. జలవనరుల శాఖ పనులకు సంబంధించి మరో 11 అంశాలకు కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది మంత్రివర్గం.. ఏపీ సర్క్యులర్ ఎకానమీ, వేస్ట్ రీసైక్లింగ్ పాలసీకి ఆమోదం తెలపగా.. సాగుభూమిని వ్యవసాయేతరంగా మార్పునకు నాలా చట్ట సవరణలకు ఆమోదం తెలిపింది కేబినెట్.. 51వ సీఆర్డీఏ సమావేశం ప్రతిపాదనలకు కేబినెట్ ఆమోదం తెలిపింది.. సీఆర్డీఏ పరిధిలో సంస్థలకు భూకేటాయింపునకు ఆమోదం లభించగా.. మంత్రి వర్గ ఉపసంఘం సిఫార్సులకు కేబినెట్ ఆమోదం తెలిపింది..కేబినెట్ నిర్ణయాలను మీడియాకు మంత్రి కొలుసు పార్థసారథి వివరించారు.. ఆంధ్రప్రదేశ్ సర్క్యులర్ ఎకానమీ.. 4.0 ప్రతిపాదనకు కేబినెట ఆమోదం తెలిపింది అన్నారు.. వేస్ట్ మేనేజ్మెంట్ కు సంబంధించి.. చెత్త నుంచి సంపద సృష్టికి సంబంధించిన పాలసీకి కేబినెట్ గ్రీన్ సిగ్నల్ వచ్చిందన్నారు.. పర్యావరణాన్ని కాపాడుకునే ఉద్దేశంతో వ్యర్థాలని రిసైక్లింగ్ కి వాడుకునే విధంగా చెత్త నుంచి సంపదని సృష్టించే విధంగా మంత్రివర్గం అమోదించిడం జరిగిందని.. దీని ద్వారా పరిశ్రమలు నెలకొల్పుకునేందుకు ఉపయోగపడ నుందని వెల్లడించారు.. టూరిజం అభివృద్ధిలో భాగంగా భూ కేటాయింపులకి కేబినేట్ ఆమోదం తెలిపిందని.. వీటి ద్వారా యువతకి ఉద్యోగ ఉపాధి అవకాశాలు రానున్నాయని పేర్కొన్నారు. ఇక, వ్యవసాయ భూమిని వ్యవసాయేతర అవసరాల కోసం మార్పు చేసే నాలా చట్టాన్ని రద్దుకు కేబినెట్ ఆమోదం తెలిపిందన్నారు. భూ మార్పిడి ద్వారా వచ్చిన ఆదాయాన్ని ఆ ప్రాంత అభివృద్ధి కి వినియోగించాలి... గుంటూరులోని మున్సిపల్ భూమిని టిడిపి పార్టీ కార్యాలయానికి 33 సంవత్సరాలు లీజుకు ఇవ్వడానికి, ఎకరానికి 1000 రూపాయల చొప్పున దీన్ని 99 సంవత్సరాలు పాటు-పొడిగించుకునే వెసులుబాటు-కల్పిస్తూ మంత్రి మండలి ఆమోదం తెలిపిందన్నారు.. 44 ప్యాకేజీ ప్రకారం అమరావతిలో పనులనే బిడ్డర్ల కు ఇవ్వటం కోసం ఆమోదం లభించింది.. అమరావతి రాజధాని చుట్టూ ఉన్న 25 గ్రామాల పరిధిలో రాజధాని తో సమానంగా ఇన్ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధి కోసం ఆమోదం తెలిపారు.

# ఫ్రస్టేషన్‌లో కేటీఆర్ పిచ్చి మాటలు

**ఇంట్లో పంచాయితీని బయట చూపిస్తున్నారు**

**కేటీఆర్ వ్యాఖ్యలపై మంత్రులు సీతక్క, పొన్నం ఫైర్**



బెల్లంపల్లి: మాజీ మంత్రి కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్ ఫైర్ అయ్యారు. ఇంట్లో జరిగే పంచా యితీ వల్ల ఆయన ఫ్రస్టేషన్‌ను బయట చూపిస్తున్నారని ఎద్దేవా చేశారు. థర్డ్ గ్రేడ్ ప్రభుత్వం అంటే ఏంటో కేటీఆర్ చెప్పాలన్నారు. థర్డ్ గ్రేడ్ అంటే కేటీఆర్ చేసిన అవినీతినా..? ఆయన అహంకారమా? అనేది చెప్పాల న్నారు. థర్డ్ గ్రేడ్ అంటే తమ ముఖ్యమంత్రినా? ప్రభుత్వమా? అంటూ కేటీఆర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. కేటీఆర్ ది డర్టీ మైండ్ అని.. ఫ్రస్టేషన్‌లో మాట్లాడు తున్నారని విమర్శించారు. కేటీఆర్‌కు ఇంట్లో పంచాయితీ తట్టుకోలేక డైవర్ట్ చేయడం కోసం పిచ్చి పిచ్చి కామెంట్స్ చేస్తున్నారని మండిపడ్డారు. కేటీఆర్‌ను సొంత చెల్లినే వ్యతిరేకిస్తోందని.. దాంతో ఆయన మైండ్ కరాబైందని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్-బీజేపీ రాజకీయం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపించారు. హెలికాప్టర్ వేసుకుని థర్డ్ ఫ్రంట్ అని తిరిగారని ఎద్దేవా చేశారు. కేటీఆర్ దృష్టిలో ఫస్ట్ గ్రేడ్ అంటే ఏంటో? థర్డ్ గ్రేడ్ ఏంటో చెప్పాలన్నారు. కేటీఆర్ ముందు కవిత చేస్తున్న ఫోన్ ట్యాపింగ్ ఆరోపణలకు సమాధానం చెప్పాలని చురకలంటించారు. బీఆర్ఎస్ పార్టీ బండారం సెప్టెంబర్ 9న బయట పడుతుందన్నారు. బీజేపీతో బీఆర్ఎస్ దోస్తానా ఉందో లేదో ఆ రోజు తేలిపోతుందని వ్యాఖ్యానించారు. ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో తెలుగు బిడ్డకు మద్దతుగా నిలబడతావా? లేదా? అని కేటీఆర్‌ను ప్రశ్నించారు. యూరియా కొరతకు కేంద్ర ప్రభుత్వమే కారణం అని మంత్రి ఆరోపించారు.

ఉదయం న్యూస్
ఎడిటర్: సి. శేఖర్ యం

# కాళేశ్వరంపై వాడీవేడిగా వాదనలు




హైదరాబాద్:మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావు కాళేశ్వరం కమిషన్ నివేదికపై వేసిన పిటిషన్లపై తెలంగాణ హై కోర్టులో గురువారం విచారణ జరిగింది. రెండు పిటిషన్లను కలిపి హైకోర్టు చీఫ్ జస్టిస్ బెంచ్ విచారించింది. ఐదు అంశాలను ప్రేయర్‌గా పేర్కొన్నారు పిటిషనర్లు. కేసీఆర్ తరఫున వాదనలను సుప్రీంకోర్టు న్యాయవాది ఆర్యామ సుందరం వినిపించారు. కాళేశ్వరం కమిషన్ నివేదిక రద్దు చేయాలని కేసీఆర్, హరీష్‌రావు కోరారు. కమిషన్ నియమిస్తూ గత ఏడాది జీఓను కొట్టేయాలని కేసీఆర్, హరీష్‌రావు కోరారు. తమకు కమిషన్ నివేదికను ఇవ్వలేదని కేసీఆర్, హరీష్‌రావు పేర్కొన్నారు. కమిషన్ విచారణ సమయంలో యాక్ట్ సెక్షన్ 8బీ, 8సీ నోటీసులు ఇవ్వలేదని పిటిషన్‌లో సుందరం తెలిపారు. కాళేశ్వరం కమిషన్ నివేదికపై ఎలాంటి చర్యలు తీసుకోరాదని పిటిషన్‌లో వెల్లడించారు. ఎలాంటి ఆధారాలు లేకుండా బీఆర్ఎస్‌ని ప్రతిష్టపాలు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని పిటిషనర్ తరుపు న్యాయ వాది తెలిపారు. రాజకీయ వ్యూహంతోనే జస్టిస్ గోష్ కమిషన్ కమిషన్ నియామకం జరిగిందని వెల్లడించారు. నిబంధనలకు విరుద్ధంగా కమిషన్ నివేదిక రూపొందించిందని వివరించారు. దురదృష్టవశాత్తు వివిధ కారణాలతో మేడిగడ్డ బ్యారేజ్ ఒక పిల్లర్ కుంగిందని.. వర్షాకాలంలో అకాల వర్షాలు కారణంగా కూలిందని తెలిపారు. కుంగిపోవడానికి డిజైనింగ్ కానీ ఇంజనీరింగ్‌తో ఎలాంటి సంబంధం లేదని పిటిషనర్ల తరుపు న్యాయ వాది స్పష్టం చేశారు. నివేదిక కాపీలను తమకు అందజేయకుండా మీడియాకు అందజేయడంలో దురుద్దేశం ఉందని చెప్పుకొచ్చారు. సాధారణ ప్రజల్లో తమ పరువును అప్రతిష్టపాలు చేయాలని చూస్తున్నారని తెలిపారు. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నిబంధనలు పాటించలేదని న్యాయవాది సుందరం తెలిపారు. నోటీసులో సరైన విధానంలో ఇవ్వలేదని వాదించారు. నివేదికను కూడా కేసీఆర్, హరీశ్ రావుకు అందించలేదన్న న్యాయవాది సుందరం వెల్లడించారు. పీసీ ఘోష్ కమిషన్ నివేదికను ప్రభుత్వం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చిందని సుందరం తెలిపారు. రాజకీయంగా నష్టం చేకూర్చేలా నివేదిక రూపొందించారని అన్నారు. ఈ నివేదికపై అసెంబ్లీలో చర్చించేలా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రణాళిక రూపొందించిందని తెలిపారు. పిటిషనర్లు కేసీఆర్, హరీష్‌రావు అసెంబ్లీలో సభ్యులుగా ఉన్నారని ఏజీ సుదర్శన్ రెడ్డి తెలిపారు. అలాంటప్పుడు నివేదికను ఎందుకు బయట పెట్టారని ప్రభుత్వాన్ని హైకోర్టు ప్రశ్నించింది. మీడియా సమావేశంలో ప్రతి జర్నలిస్టుకు 60 పేజీల నివేదిక అందజేశారని సుందరం తెలిపారు. కోర్ట్‌కి సమర్పించిన కాపీలు సరిగ్గా కనిపించడం లేదని హైకోర్టు అభిప్రాయ పడింది. నివేదిక కాపీలు సరిగ్గా కనిపించేలా ఇస్తే తర్వాత విచారణ చేస్తామని తెలిపింది. కేసు ప్రాధాన్యత దృష్ట్యా ఈరోజే విచారణ కొనసాగించాలని కేసీఆర్ తరుపు న్యాయవాది సుందరం కోరారు. జస్టిస్ ఘోష్ కమిషన్ నివేదిక అధికారికంగా విడుదల చేశారా అని ఏజీని హైకోర్టు మూడు ప్రశ్నలు వేసింది. నివేదిక కాపీను పబ్లిక్ డొమైన్ లో పెట్టారా..? పిటిషనర్లకు 8కింద నోటీసులు ఇచ్చారా లేదా..? కమిషన్ నివేదిక ప్రస్తుత పరిస్థితి ఏంటి..? అని హై కోర్టు ప్రశ్నించింది. తాము ఇచ్చిన నోటీస్ 8బీ నోటీస్ అని న్యాయస్థానానికి ఏజీ తెలిపారు. సెక్షన్ మెన్షన్ చేయనంత మాత్రానా అది 8 బి నోటీస్ కాదని కాదంటే ఎలా అని ప్రశ్నించారు. ఈ నివేదికపై అసెంబ్లీలో చర్చించాల్సిందేనని పట్టుబట్టారు. కిరణ్‌భేడీ కేస్‌కి ఈ కేస్‌కు తేడాలు ఉన్నాయని ఏజీ తెలిపారు. రిపోర్టును తాము ఎక్కడ పబ్లిక్ డొమెన్లో పెట్టలేదని ఏజీ క్లారిటీ ఇచ్చారు. అసెంబ్లీలో చర్చించాకే పబ్లిక్ డొమైన్‌లో పెడతామని స్పష్టం చేశారు. కౌంటర్‌లో మరిన్ని వివరాలు పొందపరుస్తామని వివరించారు. ఈ స్టేజిలో ఎలాంటి ఉత్తర్వులు జారీ చేయొద్దని హైకోర్టును ఏజీ కోరారు. అసెంబ్లీలో ఈ నివేదికపై చర్చించాక తదుపరి విచారణ చేపట్టాలని ఏజీ కోరారు. సెక్షన్ 8బీ కింద కాకుండా ఏ సెక్షన్ కింద నోటీసులిచ్చారా అని ఏజీని హైకోర్టు ప్రశ్నించింది. కమిషన్ నివేదిక ప్రస్తుతం ఏ దశలో ఉందని ఏజీని హైకోర్టు ప్రశ్నించింది. ప్రజాధనాన్ని దృష్టిలో ఉంచుకొని ఈ కమిషన్‌ను ప్రభుత్వం వేసిందని ఏజీ తెలిపారు. కమిషన్ నివేదికను కేబినేట్ సులభంగా అర్థం చేసుకునేలా 60పేజీల నివేదిక రూపొందించారని ఏజీ తెలిపారు. 60పేజీల నివేదిక ఆధారంగా ఘోష్ కమిషన్ నివేదికను కేబినేట్ ఆమోదించిందని ఏజీ వెల్లడించారు. అసెంబ్లీలో చర్చించి తదుపరి చర్యలు తీసుకునేలా కేబినేట్ నిర్ణయం తీసుకుందని ఏజీ వివరించారు. అసెంబ్లీలో చర్చించే వరకు ఈ పిటీషన్‌పై విచారణ చేపట్టవద్దని ఏజీ సూచించారు. ఈ పిటీషన్లపై కౌంటర్ దాఖలు చేయడానికి సమయం కావాలని ఏజీ కోరారు. సెక్షన్ 8బీ కింద నోటీసులివ్వలేదని పిటీషనర్లు తప్పుపట్టడం చెల్లదని ఏజీ పేర్కొన్నారు. అయితే ఈ విచారణ రేపటికి హై హైకోర్టు వాయిదా వేసింది. ఏజీకి మరోసారి హైకోర్టు ప్రశ్నించింది. కమిషన్ నివేదికను ఎప్పుడు అసెంబ్లీలో పెడతారు??? అని అడిగింది. ఈ నివేదికపై చర్యలు తీసుకున్నాక అసెంబ్లీలో పెడతారా??? అని ప్రశ్నించింది. అసెంబ్లీలో పెట్టాక నివేదికపై చర్యలు తీసుకుంటారా?? అని నిలదీసింది. రేపు లేదా సోమవారం సమాచారం తెలుసుకుంటానని ఏజీ తెలిపారు.

# తనపై మరిన్ని కుట్రలు చేస్తున్నారు



హైదరాబాద్:సింగరేణి కార్మికుల కోసం పోరాడుతుంటే నాపై కుట్ర పన్నుతున్నారని ఎమ్మెల్సీ కవిత మండిపడ్డారు. భారత రాష్ట్ర సమితిలో జరుగుతున్న పరిణామాలు అందరికీ తెలుసు. నా తండ్రికి రాసిన లేఖను నేను అమెరికా వెళ్లినప్పుడు లీక్ చేశారు. నాపై కుట్రలకు పాల్పడుతున్న వారిని బయటపెట్టాలని కోరితే.. నాపైనే కక్షకట్టారు. ఆ కుట్రదారులే నన్ను వివిధ రూపాల్లో వేధింపులకు గురి చేస్తున్నారు. నేను అమెరికాలో ఉన్న సమయంలోనే గౌరవ అధ్యక్ష ఎన్నిక జరిగింది. చట్టవిరుద్ధంగా టీ-వీజీకేఎస్ సమావేశం నిర్వహించి ఎన్నుకున్నారని కవిత తెలిపారు. అమెరికా పర్యటనలో ఉన్న కవిత ఈ మేరకు సింగరేణి బొగ్గు గని కార్మికులకు బహిరంగ లేఖ రాశారు. టీ-వీజీకేఎస్ గౌరవ అధ్యక్షుడిగా ఎన్నికైన కొప్పుల ఈశ్వర్‌కు శుభాకాంక్షలు తెలిపారు. కార్మికుల చట్టాలకు విరుద్ధంగా పార్టీ కార్యాలయంలో ఎన్నిక నిర్వహించారన్నారు. రాజకీయ కారణాలతోనే ఈ ఎన్నిక జరిగింది. తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం గౌరవ అధ్యక్షురాలు కల్వకంట్ల కవితను ఆ పదవి నుంచి సోదరుడు, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తొలగించారు. ఆమె స్థానంలో మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత కొప్పుల ఈశ్వర్‌ను కేటీ-ఆర్ నియమించారు. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీలో అన్నాచెల్లెళ్ల మధ్య పోరు మరింత తీవ్రంగా మారినట్లు- అయింది. అయితే కల్వకుంట్ల కవిత ప్రస్తుతం అమెరికా పర్యటనలో ఉన్నారు. ఈ నేపథ్యంలో సింగరేణి కార్మికులకు గురువారం ఎమ్మెల్సీ కవిత లేఖ రాశారు. టీ-బీజీకేఎస్ గౌరవాధ్యక్షురాలిగా పదేళ్ల పాటు- మీకు సేవ చేసుకునే అవకాశం నాకు దక్కడం అదృష్టంగా భావిస్తున్నాను. ఈ పదేళ్ల కాలంలో టీ-బీజీకేఎస్ గౌరవాధ్యక్షురాలిగా ప్రతి కార్మిక కుటుంబంలో ఒక సోదరిగా మీకు సేవలందించాను. కార్మిక చట్టాలకు విరుద్ధంగా పార్టీ ఆఫీస్‌లో ఈ ఎన్నిక నిర్వహించడం సాంకేతికంగా తప్పా ఒప్పా అనే అంశాలను పక్కన పెడితే రాజకీయ కారణాలతోనే ఈ ఎన్నిక జరిగినట్టుగా తెలుస్తోన్నది. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక సింగరేణి కార్మికుల సంక్షేమం కోసం తాను పోరాడుతుంటే కొందరు తనపై కుట్రలు పన్నుతున్నారు. అలాంటి కుట్రలతో వ్యక్తిగతంగా తనకు వచ్చే నష్టం ఏమీ లేకపోయినా, కార్మికుల శ్రేయస్సుకు కృషి చేస్తున్న తనను తొలగించి వారి ఐక్యతను దెబ్బతీయడమే కొందరి లక్ష్యంగా
కనిపిస్తుంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనే సంస్థలో డిపెండెంట్ ఉద్యోగాలు ఇచ్చే పద్ధతిని పక్కన పెడితే గౌరవ కేసీఆర్ గారిని ఒప్పించి తిరిగి డిపెండెంట్ ఉద్యోగాలను కారుణ్య నియామకాల పేరుతో పునరుద్ధరించేలా చేశాను. పార్టీ రజతోత్సవ సభలో పార్టీ అధినేత కేసీఆర్ ప్రసంగంపై వివిధ వర్గాల ప్రజలు వ్యక్తం చేసిన అభిప్రాయాలను తాను లేఖ రూపంలో తెలియజేశాను. తన తండ్రిగారైన కేసీఆర్ కి తాను గతంలోనూ ఇలాంటివి ఎన్నో లేఖలు రాశాను. తాను గతంలో అమెరికా పర్యటనకు వెళ్లినప్పుడు కేసీఆర్ గారికి రాసిన ఆ లేఖను లీక్ చేశారు. ఆ లేఖను లీక్ చేసి తనపై కుట్రలకు పాల్పడుతున్న వారు ఎవరో బయట పెట్టాలని తాను కోరాను. పార్టీలో జరుగుతోన్న వ్యవహారాలను తాను ప్రశ్నించడమే తప్పు అన్నట్టుగా తనపై కక్షగట్టారు. ప్రతి కార్మిక కుటుంబంలో సభ్యురాలిగా ఎల్లవేళలా నేను మీ వెన్నంటే ఉంటాననని మాట ఇస్తున్నానని కవిత తన లేఖలో పేర్కొన్నారు.

# మేట్టూరుకు జలకళ



చెన్నై: డెల్టా జిల్లాలకు సాగుజలాలను, ప్రజలకు తాగునీటిని అందించే మేట్టూరు జలాశయం ఈ యేడాదిలో ఐదోసారి పూర్తిస్థాయిలో నిండింది. దీంతో ఆ జలాశయం 16 క్రస్ట్‌గేట్లను తెరచి జలాలను దిగువకు విడుదల చేస్తున్నారు. నైరుతి రుతుపవన ప్రభావిత వర్షాల కారణంగా కర్ణాటకలోని కబిని, కృష్ణరాజసాగర్ డ్యాంలలో నీటి మట్టం పూర్తి స్థాయికి చేరుకోవడంతో ఆ డ్యాంల నుంచి విడుదలయ్యే అదనపు జలాలు మేట్టూరు జలాశయంలోకి ప్రవేశిస్తున్నాయి. ఈ డ్యాం నుంచి డెల్టా జిల్లాలకు సాగుజలాలను జూన్ 12న ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ విడుదల చేశారు. ఆ సమయంలో డ్యాంలో ముప్పావుశాతం మేరకు నీటి నిల్వలు ఉన్నాయి. ఆ తర్వాత జూన్ 29న తొలిసారిగా పూర్తి స్థాయిలో (120 అడుగులు) జలాలతో నిండింది. అటు పిమ్మట జూలై 5న రెండోసారి, జూలై 25న నాలుగోసారి పూర్తిస్థాయిలో నీటిమట్టం నమోదైంది. ఆ తర్వాత రెండువారాలపాటు నీటిమట్టం క్రమంగా తగ్గుతూ వచ్చింది. ఈ నేపథ్యంలో కావేరి నదీ పరివాహక ప్రాంతాల్లో ప్రస్తుతం భారీగా వర్షాలు కురవడంతో పాటూ కర్ణాటకలోని జలాశయాలలో నీటిమట్టం విపరీతంగా పెరిగింది. దీంతో ఆ డ్యాంల నుంచి భారీ పరిమాణంలో అదనపు జలాలను విడుదల చేయడంతో మేట్టూరు డ్యాంలో నీటిమట్టం క్రమంగా పెరుగుతూ వచ్చింది. మంగళవారం ఈ డ్యాంలో నీటిమట్టం 117.45 అడుగులకు చేరింది. బుధవారం ఉదయం 8గంటలకు నీటిమట్టం 120 అడుగులకు పెరిగింది. ప్రస్తుతం డ్యాంలోకి 1,08,529 క్యూసెక్కుల జలాలు ప్రవేశిస్తున్నాయి. డ్యాం నుంచి 90 వేల

క్యూసెక్కులను చొప్పున జలాలను దిగువకు వదులుతున్నారు. మేట్టూరు డ్యాం నీటిమట్టం పూర్తిస్థాయికి చేరుకోవడంతో కావేరి నదిలో ఎవరూ స్నానం చేయకూడదని అధికారులు ఆంక్షలు విధించారు.

# బీహార్ ఓట్ల తొలగింపు ఒక్కటే సమస్యా ?

కొత్త పార్లమెంట్ భవనం అందుబాటులోకి వచ్చి రెండేళ్లు పూర్తి కావస్తోంది. కొత్త భవనంలో పాత విధానాలతోనే కార్యక్రమాలు సాగాయి. సరైన చర్చలకు ఆస్కారం కలగడం లేదు. వానాకాలం సమావేశాలు కూడా యథాలాపంగా సాగాయి. బీహార్ ఓట్ల గొడవతో విపక్షాలు సమస్యలపై చర్చకు పూనుకోలేదు. రాజకీయంగా లబ్ది పొందే క్రమంలో దీనిపై రగడ చేస్తూనే ఉన్నారు. ఇకపోతే రాజకీయ నాయకుల నేరచరిత్రకు సంబంధించిన బిల్లు బుధవారం పార్లమెంట్ ముందుకు వచ్చింది. పదవిలో ఉంటూ ఏదైనా నేరాల్లో ఇరుక్కుని జైలు పాలయితే ఎంతటి పదవిలో ఉన్నా, అది ఉద్వాసన జరిగేలా ఓ చట్టం తీసుకుని వచ్చారు. ఇది అందరికీ సంబంధించినదే. కానీ విపక్షాలు దీనిని కూడా తప్పు పట్టాయి. అంటే రాజకీయ నేతలు నేరాలు చేస్తే చూస్తూ ఊరుకోవాలా అన్నది అర్థంకావడం లేదు. చట్టం ఎవరికైనా ఒక్కటే. దీనిపై చర్చించడంలో విపక్షాలు విఫలం అయ్యాయి. బీహార్ ఒక్కటే దేశ సమస్య కాదు. అందుకే గత జూలై 21న సమావేశాలు ప్రారంభం కాగా ఇప్పుడి వరకు పెద్దగా చర్చలు సాగలేదు. దేశం ఎదుర్కొంటున్న అనేకానేక సమస్యలు వారికి కానరావడం లేదు. ప్రధాన సమస్యలపైనా చర్చ చేయలేదు. ఓ రకంగా చెప్పాలంటే కేంద్రంలోని మోడీ ప్రభుత్వం మూడోసారి అధికారం చేపట్టాక చరిత్ర సృష్టించే నిర్ణయాలు తీసుకుంటుందని ఆశించారు. కానీ అలాంటి దేమీ కనిపించలేదు. మూడోదఫాలో మరింత సమర్థంగా, మరింత ఉత్సాహంగా పనిచేస్తానన్న మోడీ వచనాలు ఎక్కడా ప్రతిఫలించడంలేదు. దేశంలో అభివృద్ధి లక్ష్యంగా కార్యక్రమాలు సాగుతున్నాయన్న నమ్మకం కలిగించలేకపోయారు. ప్రజల సమస్యలను విస్తృతంగా చర్చించాలి. ఇందుకు విపక్షాలకు అవకాశం ఇవ్వడం ద్వారా సమస్యలపై చర్చ జరిపి ఉంటే బాగుండేది. దేశంలో ప్రస్తుత రాజకీయ వ్యవస్థ వల్ల దేశ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతోంది. పటిష్టమైన ఎన్నికల విధానం కూడా అవసరం ఉంది. ఇవన్నీ చర్చించడం ద్వారా నవ భారతానికి శ్రీకారం చుట్టాలి. 370 ఆర్టికల్‌ను రద్ద చేయడం లాంటి సాహసోపేత నిర్ణయాలు తీసుకున్న మోడీ ప్రభుత్వానికి ఈ నిర్ణయాలు ఏమంత పెద్దవి కాక పోవచ్చు. గవర్నర్ వ్యవస్థను రద్దు చేయడం ద్వారా ఆదర్శ రాజకీయాల కు శ్రీకారం చుట్టాలి. విపక్షాలు కూడా ఉపన్యాసాలకు, రాజకీయ వ్యాఖ్యలకు అలవాటు పడ్డారు. కేవలం బీహార్‌పై వాయిదా తీర్మానం చర్చించాలన్న ధోరణిలో ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను మరచారు. అందువల్ల సమస్యలను గుర్తించి చర్చించాలన్న ఆలోచన లేకుండా సాగుతున్నారు. దీనిపై గందరగోళం సృష్టించడం ద్వారా తాము విజయం సాధించామని భావిస్తున్నారు. అధికారం యావలో కాంగ్రెస్ ఇలాంటి చెత్త నిర్ణయాలు సాగిస్తోంది. బీహార్ వ్యవహారం బీహార్లో చర్చించాలి. అక్కడే తేల్చుకోవాలి. లేదా ప్రశ్న రూపంలో పార్లమెంటులో చర్చకు రావాలి. ఇకపోతే దేశహితం కోసం మరిన్ని కఠిన చట్టాలను రూపొందించాలి. చర్చల్లో ప్రజలను భాగస్వామ్యం చేయాలి. ఎన్నికల్లో అక్రమాలు నిరోధించేలా నిర్ణయాలు రావాలి. ప్రజల జీవన ప్రమాణాలు పెరిగేలా చూడాలి. వారు అప్పుల్లో కూరుకుపోకుండా బతికేలా నిర్ణయాలు ఉండాలి. కానీ అలాంటి ప్రయత్నాలు కానరావడం లేదు. అలాగే పార్లమెంట్ సీట్ల సంఖ్యను పెంచడం... గవర్నర్ వ్యవస్థను రద్దు చేయడం కూడా అత్యావశ్యకమే. గవర్నర్ వ్యవస్థ ఈ మధ్యకాలంలో రాజకీయాంగా దుమారం రేపుతోంది. అలాగే ఖాజానాపైనా భారీగా భారం పడుతోంది. గవర్నర్ వ్యవస్థలేని రాజ్యాలను నడుపుకోవాల్సి ఉంది. అలాగే ఎప్పుడో 50 ఏళ్ల క్రితం ఉన్న జనాభాకు అనుగుణంగా పార్లమెంట్ సీట్లు ఉన్నాయి. 542 సీట్లతోనే కొనసాగిస్తున్నాం. ఈ క్రమంలో లోకసభ, రాజ్యసభలతో పాటు, అసెంబ్లీల్లో సీట్ల సంఖ్య పెరగాల్సి ఉంది. వాటిని ప్రస్తుత జనాభాకు
అనుగుణంగా పెంచుకోవాల్సిందే. కనీసం వేయి సీట్లు ఉంటేనే ఇప్పుడున్న జనాభాకు తగిన ప్రాతినిధ్యం దక్కదు. 140కోట్లు ఉన్న జనాభాకు అనగుణంగా పార్లమెంట్ సీట్లను పెంచుకోవాలి. అలాగే దేశానికి అనవసర వ్యవస్థగా ఉన్న గవర్నర్ వ్యవస్థను రద్దు చేయాలి. పంచాయితీల్లో ఎంపిటిసిలు,జడ్పీటీసిల వ్యవస్థను ఎత్తేయాలి. పార్లమెంట్, అసెంబ్లీ సీట్లను దేశ, రాష్ట్రాల జనాభాకు అనుగుణంగా పునర్వ్యవస్థీకరణ జరగాలి. ఒకేదేశం, ఒకే చట్టం కోసం కసరత్తు జరుగుతున్న వేళ ఇలాంటి కీలక నిర్ణయాలు కూడా జరగాలి. ఇలాంటి అంశాలపై పార్లమెంటులో చర్చించివుంటే బాగుండేది. ఇకపోతే ఎపిలో కాకినాడను ఆనుకుని ఉన్న యానాంను పాండిచ్చేరిలో కాకుండా ఎపిలో విలీనం చేయడంపై ఇంతవరకు ఏ ఒక్కరూ ఎక్కడా ప్రస్తావించడం లేదు. దీంతో ప్రజలకు కూడా పాలనా కేంద్రం దగ్గర కాగలదు. దీనిపై పాలకులు ఎందుకనో డిమాండ్ చేయడం లేదు. ఇలాంటి వాటిని చర్చిస్తే మంచిది. ఇందుకోసం పార్లమెంటులో చర్చించాలి. వ్యవస్థల ద్వారా మేలు జరగాలి. ఉపయోగం కలగాలి. అంతేకానీ గుదిబండగా మారరాదు. అలాగే ఆర్థిక భారంగా కూడా మారరాదు. ఇప్పుడు ఎన్నికల సంస్కరణలతో పాటు రాజకీయ వ్యవస్థల పైనా విచారణ జరగాలి. గవర్నర్లు బిల్లుల తొక్కి పెట్టడంపై సుప్రీం కీలక వ్యాఖ్యలు చేసింది.ఇలాంటి వాటిని కూడా చర్చించాలి. అమిత్ షా ప్రవేశ పెట్టిన బిల్లులపైనా విపక్షాలు చర్చించాలి. తప్పులుంటే నిలదీయాలి. అంతేగాని గుడ్డిగా వ్యతిరేకించడం తగదు. అప్పుడే పార్లమెంట్ ఔన్నత్యం నిలుస్తుంది.
అంతేగానీ తమకు అనుకూలంగా లని విషయాలపై అల్లరి చేయడం ద్వారా ప్రజలను అవమానపర్చరాదు.

## కాంగ్రెస్ పాలనలో రైతులకు కష్టాలు

నల్లగొండ: తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయిన నాటి నుంచి రైతులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, దానిలో భాగంగానే ఇప్పుడు యూరియా కష్టాలు అని మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి మండిపడ్డారు. రైతులు నిద్రాహారాలు మాని చెప్పులు పెట్టుకుని అవస్థలు పడుతున్నారని అన్నారు. నల్లగొండలోని బీఆరెస్ జిల్లా కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. ఎకరానికి రూ.20 వేల పెట్టుబడి పెడితే ఒక్క బస్తా యూరియా మీద దిగుబడి ఆధార పడి ఉంది. కానీ ఈ ప్రభుత్వానికి చీమ కుట్టినట్లుగా కూడా లేదని మండిపడ్డారు. కెసిఆర్ వేసవిలోనే గోదాముల్లో ఎరువులు నిల్వ చేసి పెట్టేవారు. వ్యవసాయ రంగం పై రెగ్యులర్ రివ్యూ చేస్తూ రైతుల ఇబ్బందులు పడకుండ జాగ్రత్త పడేవాళ్లమని గుర్తు చేశారు. కనీసం సీజన్‌లో నాలుగు సార్లు రివ్యూ జరిగేది రైతులు విత్తనాల కోసం, ఎరువుల కోసం ఇబ్బందులు పడడం దారుణం. గతంలో ధాన్యం కొనుగోళ్లకు రైతులు ఇబ్బంది పడ్డారు. కరెంట్ కోసం ఇబ్బందులు మొదలయ్యాయి. యూరియా కొరత వెనక కొంతమంది మంత్రులు, అధికారులు ఉన్నారని ఆరోపించారు. కమీషన్ల కోసం రైతులను ఇబ్బంది పెడుతున్నారు. ఎరువులను బ్లాక్ మార్కెట్ చేసేందుకు కమీషన్లు తీసుకుంటున్నారని విమర్శించారు. గతంలో నల్లగొండ మంత్రి ధాన్యం కొనుగోళ్లలోను కమీషన్లు తీసుకుని రైతులను గాలికి వదిలేసారు. గతంలో మేము వస్తే అన్ని తెస్తామన్నారు. ఢిల్లీకి 56 సార్లు వెళ్లిన సీఎం కనీసం ఎరువులు తేలేవా? అని ప్రశ్నించారు. పోలీసులతో పహారా, లాఠీఛార్జ్ లతో రైతులను ఇబ్బందులు పెడుతున్నారు. ఢిల్లీకి వెళ్లి కాళ్లు పట్టుకుని పదవులు తెచ్చుకునే కాంగ్రెస్ నేతలకు..రైతులను కాళ్లు పట్టుకునే దుస్థితికి తెచ్చారని ధ్వజమెత్తారు. నల్లగొండ నియోజకవర్గంలో మంత్రి పూర్తిగా విఫలం అయ్యారన్నారు. ఇద్దరూ మంత్రులు ఉండి కూడా జిల్లాపై కనీసం రివ్యూ చేయలేదన్నారు. మంత్రుల తీరుతో నల్లగొండ జిల్లా ప్రతి రంగంలో తిరోగమానంలో ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. నల్లగొండ నియోజకవర్గంలో సాగు నీళ్ల కోసం రైతులు రోడ్డు ఎక్కుతుంటే మంత్రులు సిగ్గు పడాలన్నారు. మంత్రికి చేత కాక అధికారులతో తప్పడు పద్ధతుల్లో ప్రకటనలు చేయిస్తున్నారు. కొరత లేదని తప్పుడు ప్రకటనలు చేసే అధికారులు తస్మాత్ జాగ్రత్త అని హెచ్చరించారు. మంత్రుల బాధ్యతను మీరు నెత్తిన వేసుకుని ఇబ్బందులు పడొద్దని సూచించారు. అధికారుల ప్రకటన నిజం అయితే రైతులు ఇవ్వాళ కూడా ఎందుకు క్యూ లైన్ల లో ఉన్నారో చెప్పాలని డిమాండ్ చేశారు. జిల్లా రైతులు ప్రభుత్వం మెడలు వంచేందుకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. మాజీ ఎమ్మెల్యే లు గదారి కిశోర్ కుమార్, కంచర్ల భూపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

హైదరాబాద్: కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నదని, యూరియా విషయంలో కావాలనే బీఆర్ఎస్, బీజేపీ విష ప్రచారం చేస్తున్నదని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. యూరియా సరఫరాపై బీజేపీ అసత్య ప్రచారం మానుకోవాలన్నారు. ఆ పార్టీ అధ్యక్షుడు రాంచందర్‌రావుకు పలుకుబడి ఉంటే కేంద్రం నుంచి యూరియా తెప్పించాలని డిమాండ్ చేశారు. అయితే ఆయనకు అంత పలుకుబడి ఉందని తాను అనుకోవడం లేదని చెప్పారు. దేశవ్యాప్తంగా యూరియా సమస్య ఉన్నదని తెలిపారు. అంతర్జాతీయంగా నెలకొన్న పరిస్థితుల నేపథ్యంలో భారతదేశం యూరియాను దిగుమతి చేసుకోలేకపోతున్నదని వెల్లడించారు. యూరియాను దాచుకుని తాము ఏం చేసుకుంటామని ప్రశ్నించారు. పదేపదే రాంచందర్ రావు విమర్శలు సరికాదన్నారు. బాధ్యత గల పదవిలో ఉన్నప్పుడు జాగ్రత్తగా మాట్లాడాలని సూచించారు. యూరియాపై కేంద్ర మంత్రులు బండి సంజయ్, కిషన్ రెడ్డితో వ్యక్తిగతంగా మాట్లాడాలన్నారు. కేంద్రాన్ని ఒప్పించి రాంచందర్‌రావు యూరియా తెప్పించాలని కోరారు. యూరియా విషయంలో రాష్ట్ర ప్రభుత్వం తరపున చేయాల్సిందంతా చేస్తున్నామన్నారు. కేంద్రం కూడా సహకరించాలని కోరారు. రాష్ట్రానికి ఆగస్టు వాటా యూరియా ఇవ్వాలని చెప్పారు. అత్యవసరాన్ని గుర్తించి యూరియాను త్వరగా ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. యూరియాను కనీసం చూడని నేతలు కూడా విమర్శలు చేస్తున్నారని విమర్శించారు. పెద్దపెద్ద మాటలు మాట్లాడి అభాసుపాలుకావొద్దని సూచించారు. తనను విమర్శించే వారు కేంద్రమంత్రి నడ్డాను అడగవచ్చని చెప్పారు. యూరియా సరఫరాపై అన్ని లెక్కలు ఇస్తున్నానని వెల్లడించారు. రాంచందర్‌రావు అంటే తనకు గౌరవం ఉందని, అబద్ధాలు చెప్పి బీజేపీని బాగుచేయాలంటే సాధ్యం కాదన్నారు. రైతులపై రాజకీయాలు చేసి పార్టీని పెంచుకోలేరని వెల్లడించారు. రాంచందర్‌రావు వాస్తవాలు ఒప్పుకోవాలని హితవుపలికారు.

## ఇంజనీరింగ్ ఫీజుల పెంపుపై కీలక నిర్ణయం

### అకౌంట్స్, ప్రమాణాల పరిశీలనకు ఆదేశం

హైదరాబాద్: ఇంజినీరింగ్, వృత్తి విద్యా కాలేజీల్లో ఫీజుల పెంపుపై తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. కళాశాలలు అందించే అకౌంట్స్‌తో పాటు- ఆయా కళాశాల్లో విద్యా ప్రమాణాలను పరిగణనలోకి తీసుకుని మాత్రమే ఫీజులు నిర్ధరించాలని నిర్ణయించింది. ఈమేరకు ఫీజుల పెంపునకు సంబంధించిన నిబంధనల్లో మార్పులు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఇంజినీరింగ్, వృత్తి విద్యా కళాశాలల్లో విద్యార్థుల హాజరు, ఫేషియల్ రికగ్నేషన్ అమలు, ఆధార్ ఆధారిత ఫీజుల చెల్లింపులు సహా విద్యార్థులను పరిశోధనల వైపు ప్రోత్సహిస్తున్నారా అనే అంశాలను సైతం పరిగణనలోకి
తీసుకోనున్నట్టు- ఉత్తర్వుల్లో పేర్కొంది. కాలేజీలు నాణ్యమైన విద్య అందిస్తున్నాయా? ఆ కాలేజీల్లో విద్యార్థులకు ప్లేస్ మెంట్స్ ఎలా ఉన్నాయి అనే అంశాలపైనా దృష్టి సారించనుంది. జాతీయ, అంతర్జాతీయ ర్యాంకింగ్‌లు, ప్రభుత్వ నిబంధనలను ఏ మేరకు అమలు చేస్తున్నారనే అంశాలను సైతం పరిశీలించిన తర్వాతే కళాశాలల్లో ఫీజులను నిర్ధరించనున్నట్టు- ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది.


## మేడారంలో 40కోట్లతో స్మృతివనం

### మంత్రులు సీతక్క, లక్ష్మణ్ వెల్లడి

హైదరాబాద్: మేడారం గ్రామంలో దాదాపు రూ. 40 కోట్ల వ్యయంతో 29 ఎకరాల విస్తీర్ణంలో సమ్మక్క, సారలమ్మ స్మృతి వనాన్ని నిర్మిస్తున్నట్టు- రాష్ట్ర మంత్రులు ధనసరి అనసూయ, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ లు తెలియ చేశారు. గురువారం సచివాలయంలో వారు మాట్లాడుతూ, వచ్చే జనవరి 28 వ తేదీ నుండి 31 వ తేదీ వరకు జరిగే మేడారం సమ్మక్క, సారలమ్మ జాతరకు గతంలో మరెప్పుడూ లేనివిధంగా రూ.150 కోట్లను కేటాయించడం జరిగిందని తెలిపారు. ఈసారి జాతరకు ముందస్తుగా నిధులు మంజూరు చేయడం వల్ల సకాలంలో జాతర పనులు పూర్తవుతాయని అన్నారు. సమ్మక్క, సారలమ్మ ల వివిధ చరిత్ర వారి పోరాటాలు, గిరిజన సంస్కృతీ సంప్రదాయాలను ప్రతిబింబించే విధంగా మేడారం గ్రామంలో 29 ఎకరాల విస్తీర్ణంలో ప్రత్యేకంగా స్మృతి వనాన్ని నిర్మిస్తున్నట్టు- మంత్రి ధనసరి అనసూయ వెల్లడించారు. 13 వ శతాబ్దం నాటికి చెందిన మేడారం తల్లుల చరిత్ర, గిరిజన సంస్కృతిని తెలియ చేసే విధంగా ఈ స్మృతి వనం ఉంటు-oదని వివరించారు. మేడారంలో జంపన్న వాగు నుండి మేడారం గద్దెల వరకు ప్రస్తుతం ఉన్న రోడ్డు ను విస్తరించి డివైడర్లు ఏర్పాటు- చేస్తున్నట్టు- చెప్పారు. దీనితో పాటు- అమ్మవార్ల గద్దెల చుట్టూ విస్తరణ, అభివృద్ధి పనులను ఆదివాసీ పూజారులతో చర్చించి చేపట్టనున్నట్టు- తెలిపారు. గత జాతర ఏర్పాట్లకు రూ.110 కోట్లు- కేటాయించగా ఈసారి జరిగే జాతరకు రూ.150 కోట్లు- కేటాయించడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మంత్రులు సీతక్క, లక్ష్మణ్ కుమార్ లు ధన్యవాదాలు తెలియ చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలతో మేడారం జాతరకు వసతులు కల్పిస్తున్నామని మంత్రి సీతక్క పేర్కొన్నారు. పర్యాటకశాఖతో కలిసి జంపన్న వాగును అభివృద్ధి చేస్తామన్నారు. స్మృతి వనాన్ని 29 ఎకరాల్లో ప్రత్యేకంగా అభివృద్ధి చేస్తామని చెప్పారు. ఆదివాసీ పూజారులతో కలిసి స్మృతివనాన్ని అభివృద్ధి చేయాలని సీఎం ఆదేశించారు. నిధులు మంజూరు చేసినందుకు సీఎం, డిప్యూటీ- సీఎంకు ప్రత్యేకంగా ధన్యవాదాలు. తెలుగు ప్రజల గొప్ప జాతర సమ్మక్క సారలమ్మ జాతర. ప్రజలు ఎలాంటి అసౌకర్యానికి గురికాకుండా ప్రభుత్వం రూ.150 కోట్లు- మంజూరు చేసిందని సీతక్క తెలిపారు. రాష్ట్రంలో గ్రామీణ ప్రాంతాల్లో రూ.2,200 కోట్ల వ్యయంతో లక్షా 15 వేల 089 పనులను చేపడుతున్నామని మంత్రి సీతక్క వెల్లడించారు. దీనిలో 1630 అంగన్వాడీ భవనాలు, 3157 గ్రామపంచాయితీ భవనాలు, ఇంకుడు గుంతలు, టాయిలెట్లు- తదితర నిర్మాణాలను చేపడుతున్నట్టు- వివరించారు. ఈ పనులను ఆయా నియోజక వర్గాల్లో ప్రజా ప్రతినిధులు ప్రారంభిస్తారని మంత్రి వివరించారు.

## ప్రపంచ ఇంధన మార్కెట్‌ను స్థిరీకరించే యత్నం

### రష్యా నుంచి చమురు కొనుగోళ్లపై జైశంకర్



న్యూఢిల్లీ:ప్రపంచ ఇంధన మార్కెట్‌ను స్థిరీకరించేందుకు రష్యా నుంచి చమురు కొనుగోలు సహా ఆయా చర్యలు తీసుకోవాలని కొన్నేళ్లుగా అమెరికా చెబుతోంది. మేం అగ్రరాజ్యం నుంచి కూడా చమురు కొనుగోలు చేస్తున్నాం. ఆ పరిమాణం కూడా పెరిగిందని జైశంకర్ తెలిపారు.ప్రస్తుతం రష్యా పర్యటనలో ఉన్న జైశంకర్.. ఆ దేశ విదేశాంగశాఖ మంత్రి సెర్గీ లావ్రోవ్, ఫస్ట్ డిప్యూటీ- ప్రైమ్ మినిస్టర్ డెనిస్ మంటురోవ్ తదితరులతో భేటీ- అయ్యారు. భౌగోళిక రాజకీయ సవాళ్లను ఎదుర్కొనేందుకు ఇరుదేశాలు నూతన మార్గాలు అన్వేషించి ముందుకుసాగాలని పేర్కొన్నారు. ఇందులో భాగంగా భారత్‌లోని కంపెనీల్లో పెట్టుబడులు పెట్టాలని ఆహ్వానించిన ఆయన.. తద్వారా వ్యాపారాన్ని మరింత విస్తృత పరచుకోవాలని పిలుపునిచ్చారు. రష్యా నుంచి చమురు కొనుగోలు ఆపాలని అమెరికా ఒత్తిడి తెస్తున్న వేళ ఈ కీలక పర్యటన చేపట్టిన జైశంకర్.. ఇరుదేశాలు సృజనాత్మకంగా ముందుకు సాగాలన్నారు.రష్యా నుంచి పెద్దఎత్తున చమురు కొనుగోలు చేస్తోందనే కారణంతో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల భారత్‌పై సుంకాలు విధించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే రష్యా నుంచి చమురు కొనుగోళ్ల వ్యవహారంలో అగ్రరాజ్యం చేస్తున్న వాదనలపై విదేశాంగశాఖ మంత్రి జైశంకర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రపంచ ఇంధన మార్కెట్‌ను స్థిరీకరించేందుకు రష్యా నుంచి చమురు కొనుగోలు సహా అన్ని చర్యలు తీసుకోవాలని అమెరికా కొన్నేళ్లుగా చెబుతున్నట్లు- గుర్తుచేశారు. ఈ వ్యవహారంలో అగ్రరాజ్యం వాదనల వెనుక ఉన్న లాజిక్ విషయంలో గందరగోళంగా ఉన్నట్లు- చెప్పారు.రష్యా చమురును భారీగా కొనుగోలు చేస్తున్న దేశం భారత్ కాదు. చైనా ఆ పని చేస్తోంది. అదేవిధంగా ఎల్ఎన్‌జీని కూడా మేం ఎక్కువగా కొనుగోలు చేయడం లేదు. ఐరోపా సమాఖ్య పెద్దమొత్తంలో దిగుమతి చేసుకుంటోంది. 2022 తర్వాత రష్యాతో అత్యధిక వాణిజ్య వృద్ధి నమోదైన దేశం కూడా భారత్ కాదు. కొన్ని దక్షిణ దేశాలు ఈ జాబితాలో ఉన్నాయని పేర్కొన్నారు.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం


# రౌడీ షీటర్లు మారండి... మంచిగా బతకండి..జిల్లా ఎస్పీ





**ఉదయం న్యూస్ వనపర్తి**

రావుల గిరిధర్ ఐపీఎస్., మంచి నడవడికతో సమాజంలో గౌరవం పొందాలి జీవితంలో తప్పులను సరిదిద్దుకొని సమాజానికి మేలు చేయాలి రానున్న స్థానిక సంస్థలు ఎన్నికలు,పండగల సందర్భంగా , రౌడీషీటర్ల పై స్పెషల్ ఫోకస్. జిల్లాలో ఉన్న 106 మంది రౌడీ షీటర్లకు, అవగాహన కార్యక్రమం నిర్వహించిన ఎస్పీరౌడీయిజం చేస్తూ డబ్బులు వసూలు చేయడం, పదే పదే ప్రజలను భయభ్రాంతులను గురి చేస్తున్న రౌడీలు సమాజంలో మంచి నడవడికతో జీవిస్తూ అందరి ఆదరణ గౌరవాన్ని పొందాలని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ అన్నారు.గురువారం రోజు జిల్లా పోలీసు కార్యాలయంలోని సమావేశ భవనంలో జిల్లాలోని అన్ని పోలీస్టేషన్లలోని నేర చరిత్ర కలిగిన 106 మంది రౌడీషీటర్లతో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపిఎస్ అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసి తమ ప్రవర్తనలో మార్పు తెచ్చుకొని మంచి నడవడికతో బ్రతకాలని పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ,..... నేరస్థులు చట్టం నుండి తప్పించుకోవడం అసాధ్యం అని నేరస్థులు తమ అకృత్యాలు పునరావృతం కాకుండా సరైన మార్గదర్శకత్వంతో వారి ఆలోచనా విధానంలో మార్పు తీసుకురావడానికి పోలీసు శాఖ ఎల్లప్పుడూ కృషి చేస్తుంది అని మొండిగా ఉండి, తమ పాత పద్ధతులను వదులుకోని వారి మీద అదేవిధంగా మళ్ళీ నేరాలు చేసే వారిపై ప్రివెంటివ్ డిటెన్షన్ యాక్ట్ (%ుాణ% యాక్ట్) నమోదు చేస్తామని హెచ్చరించారు. నేరం చేసే ముందు, మీరు మీ కుటుంబాలు, పిల్లల భవిష్యత్తు గురించి ఆలోచించాలి, షీటర్లు మంచిగా మారి ఎలాంటి నేరాలు చేయకుండా సమాజాభివృద్ధికి దోహదా పడినట్లయితే, వారి సీట్లు తొలగించడానికి తమ వంతు ప్రయత్నం చేస్తామన్నారు. భవిష్యత్తులో నేర చరిత్ర ఉన్నా వ్యక్తులు ఎలాంటి నేరాలకు పాల్పడకుండాతమ కుటుంబ సభ్యులతో ప్రశాంతవంతమైన జీవితాన్ని గడపాలని సూచించారు . అలాగే ఏదైనా ,ఎక్కడైనా నేరం జరిగితే పోలీసులకు సమాచారాన్ని అందించే భాధ్యాతయుతమైన పౌరులుగా వుంటూ పోలీసులకు సమాచారం అందించి సహకరించాలని అన్నారు ముఖ్యంగా హింసతో ఏది సాధించలేమని, ప్రతికార చర్యలతో కాకుండా పరస్పరం చర్చించుకోని సమస్యను పరిష్కరించుకోవాలని తెలిపారు. అదేవిధంగా రానున్న పండుగల సందర్భంగా జిల్లా పరిధిలో ఎలాంటి మతపరమైన గొడవలు, అమాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి డిఎస్పీ, వెంకటేశ్వరరావు, డిసిఆర్బి డిఎస్పీ, ఉమామహేశ్వరరావు, డిసిఆర్బి ఎస్సై, తిరుపతి రెడ్డి, జిల్లాలో అన్ని పోలీస్టేషన్ల ఎస్సైలు పోలీసు సిబ్బంది రౌడీషీటర్స్, తదితరులు పాల్గొన్నారు.

# కన్నం బాలరాజు హెడ్ కానిస్టేబుల్

**టూ టౌన్ పోలీస్ స్టేషన్ అనారోగ్యంతో చికిత్స పొందుతూ మృతి**

**సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్**



బాలరాజు హెడ్ కానిస్టేబుల్ అకస్మాత్తుగా మృతిచెందినందుకు సంతాపం వ్యక్తం చేసిన పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ.
కన్నం బాలరాజు, హెడ్ కానిస్టేబుల్ 1990 బ్యాచ్, సిద్దిపేట టూ టౌన్ విధులు నిర్వహిస్తుండగా అనారోగ్యంగా ఉందని కరీంనగర్ 1 టౌన్ పోలీస్ స్టేషన్ కు అటాచ్ డ్యూటీ పై ఉన్నతాధికారులు పంపినారు తన స్వస్థలం కరీంనగర్ అయినందున గత కొన్ని రోజుల అనారోగ్యంతో బాధపడుతూ సికింద్రాబాద్ కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స గురువారం పరమపదించారు.మృతుడు బాలరాజుకు భార్య సరోజ, కొడుకు సాయిదత్త సంతానం కలరు. పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ. కుటుంబ సభ్యులతో ఫోన్లో మాట్లాడి చనిపోయినందుకు సంతాపం వ్యక్తం చేసి పరామర్శించారు. డిపార్ట్మెంట్ తరఫున రావలసిన అన్ని బెనిఫిట్స్ త్వరలోనే కుటుంబ సభ్యులకు అందజేస్తామని తెలిపారు.
టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఉపేందర్, రాష్ట్ర పోలీస్ సంఘం ఉపాధ్యక్షులు రవీందర్ రెడ్డి, కరీంనగర్ వన్ టౌన్ ఇన్స్పెక్టర్ రాంచంద్రావు, ఎస్ఐలు భాస్కర్ రెడ్డి, రమేష్, కరీంనగర్ పోలీస్ సంఘం ప్రెసిడెంట్ సురేందర్, సిద్దిపేట టూ టౌన్ సిబ్బంది, మరియు పోలీస్ అధికారులు సిబ్బంది మృతుడు బాలరాజు స్వస్థలం కరీంనగర్ పట్టణం లో ఇంటికి వెళ్లి మృతదేహంపై పుష్పగుచ్చాలు ఉంచి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు, అంత్యక్రియల గురించి ప్రభుత్వం తరఫున 30 వేల రూపాయలు వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. అంత్యక్రియలలో పోలీస్ అధికారులు సిబ్బంది బ్యాచ్ ఫ్రెండ్స్ మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ బుగ్గమల్లేశ్వర స్వామి దేవస్థానంలో వైభవంగా మాస శివరాత్రి పూజలు.




**ఉదయం న్యూస్ చాగలమర్రి**

చాగలమర్రి గ్రామంలో శ్రీ బుగ్గమల్లేశ్వర స్వామి దేవస్థానంలో ప్రతి నెల మాస శివరాత్రి పూజలు వైభవంగా నిర్వహిస్తున్నారు.మాసశివరాత్రి సందర్భంగా శ్రీ బుగ్గమల్లేశ్వర స్వామి దేవస్థాన అన్నసత్ర కమిటీ సభ్యుల నేతృత్వంలో ఉభయాదారుల చేత జూటురు సుబ్రమణ్యం సతీమణి సుబ్బలక్షుమ్మ కుమార్తె లక్ష్మీ దేవి ఆధ్వర్యములో శివునికి జలాభిషేకం , దూప దీప నైవేద్యము జరిపించారు.పూజ అనంతరం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు కృష్ణం శివ ప్రసాద్ , కోశాధికారి కూరపాటి వర ప్రసాద్ , కార్యదర్శి కామిశెట్టి మధుసూధన్ రావు ,కమిటీ సభ్యులు , ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు మదళ్ళపల్లె లక్ష్మీనారాయణ , ధర్మకర్త వంకధార లక్ష్మణ బాబు , కమిటీ సభ్యులు , గుండా సురేష్ బాబు సతీమణి ప్రసన్న లక్ష్మి కుమారుడు శశాంక్ , కుమార్తె లక్ష్మీ మోక్షశ్రీ , రవ్వ ఉపేంద్ర సతీమణి మాధవి , కుమార్తె తన్మయి , కుమారుడు మోక్షిత్ , తదితరులు పాల్గొన్నారు.

# ఆళ్లగడ్డలో బ్రాహ్మణ సమ్మేళనం కరపత్రం విడుదల

**.ఆళ్లగడ్డ,ఆగస్టు22, ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ**

ఈనెల 24వ తేదీనకడపలో జరిగే బ్రాహ్మణసమ్మేళనం ఆహ్వాన పత్రికను గురువారం నాడు
ఉదయంఆళ్లగడ్డలో బ్రాహ్మణ చైతన్య వేదిక నంద్యాలజిల్లాఅధ్యక్షులుకె.పి.వి.సుబ్బారావు, ఆళ్లగడ్డ బ్రాహ్మణ సంక్షేమ సంఘం కార్యదర్శి ఎన్ .కృష్ణమూర్తి, సంఘము నాయకులు పద్మనాభ శర్మల చేతుల మీదుగా ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా బ్రాహ్మణ చైతన్య వేదిక నంద్యాల జిల్లా అధ్యక్షులుకె.పి.వి. సుబ్బారావు మీడియాతో మాట్లాడుతూ,. బ్రాహ్మణ చైత్యన్య వేదికఆధ్వర్యములోఈ నెల 24 వ తేదీన కడప పట్టణము లోనిశ్రీ రాజ రాజేశ్వరీ దేవస్థానంలోబ్రాహ్మణ సమ్మేళనం జరుగుతుందని కడప ప్రజా ప్రతి నిధులు ముఖ్య అతిథులుగా హాజరవుతున్నారని తెలిపారు. బ్రాహ్మణులు ఎదుర్కొనేస మస్యలపైవిస్తృత చర్చ జరుపనున్నామని,అన్నీ విషయాలనుప్రభుత్వ దృష్టికితీసుకొని నాయకుల ద్వారాతీసుకోను న్నట్లుతెలియ జేశారు .ఇప్పటికే ప్రభుత్వంధూపదీపారాధనకుహామీ మేరకు పెంచారని,వేదపండితులకుఆర్థికసహకారంఇ చ్చారనిపూజారుల వేతనాలు పెంచారని, మిగిలిన వర్గాలకు చెందిన బ్రాహ్మణుల



సమస్యలు పరిష్కారం కోసం ప్రజా ప్రతినిధుల ద్వారా ప్రయత్నం చేయనున్నట్లు చెప్పారు.సూపర్ సిక్స్ లోనీహామీలను ప్రభుత్వం అమలు చేయడములో ప్రభుత్వచిత్తశుద్ధి ప్రశంస నియమన్నారు.అదే స్ఫూర్తితో ఇతర విషయాలు పరిష్కారం చేయమని అడుగ నున్నట్లుబ్రాహ్మణ చైతన్య వేదిక నంద్యాల జిల్లా అధ్యక్షులు కె.పి.వి.సుబ్బారావు పేర్కొన్నారు.అధిక సంఖ్యలో కడపలో జరిగే బ్రాహ్మణల సమ్మేళనంలోనంద్యాల జిల్లాలోని అన్నీ ప్రాంతాలనుంచి బ్రాహ్మణులు పెద్ద సంఖ్యలో పాల్గొనివిజయ వంతం చేయాలని కూడా నంద్యాల జిల్లా లోని బ్రాహ్మణ బంధువులకు అందరికీ ఆయన పిలుపు నిచ్చారు..

## బి సి ఎఫ్ వనపర్తి మండల అధ్యక్షులుగా వంగూరు శ్రీనివాస్ యాదవ్.



**ఉదయం న్యూస్ వనపర్తి.**

ఆగస్టు 21: వనపర్తి పట్టణంలోని కేడిఆర్ పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో వనపర్తి మండలం అప్పాయపల్లి గ్రామానికి చెందిన సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకుడు వంగూరు శ్రీనివాస్ యాదవ్ బి సి ఎఫ్ కార్యక్రమాలు నచ్చి బీసీల హక్కుల కోసం బిసిఎఫ్ చేస్తున్న కృషిని పోరాటాలను గమనించి బిసిఎఫ్ లో చేరాలని నిర్ణయించుకొని బి సి ఎఫ్ లో బి సి ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు నాగనమోని చెన్న రాములు ముదిరాజ్ సమక్షంలో సభ్యత్వం తీసుకున్నారు. శ్రీనివాస్ యాదవ్ ను వనపర్తి మండలం బి సి ఎఫ్ అధ్యక్షులుగా నియమిస్తూ నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ వనపర్తి మండలంలోని అన్ని గ్రామాలలో బీసీఎఫ్ గ్రామ శాఖ ఏర్పాటు చేసి అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. బీసీలను ఏకం చేసి బిసి ఉద్యమానికి సహకరిస్తానని చెప్పారు. చెన్న రాములు ముదిరాజ్ మాట్లాడుతూ పార్లమెంటులో రాజ్యాంగ సవరణ చేసి తొమ్మిదవ షెడ్యూల్లో తమిళనాడు తరహాలో రిజర్వేషన్లు చట్టబద్ధంగా ఏర్పాటు చేసే వరకు నిరంతర పోరాటం జరగాలని ఈ ఉద్యమానికి బీసీలు ప్రతి ఒక్కరు అండదండగా నిలవాలని హక్కుల సాధన కోసం పోరాటం తప్ప వేరే మార్గం లేదని రాజకీయ పార్టీలు ఎన్ని కుట్రలు కుతంత్రాలు చేసిన బీసీలు వాటిని తిప్పి కొట్టి ఉద్యమం ద్వారా ఈ రిజర్వేషన్లు సాధించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిసిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అల్లాడి భగవంతుడు కే వెంకటేశ్వర్లు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం రామన్ గౌడ్ మాజీ ఎంపీటీసీ రాష్ట్ర కార్యదర్శి ఏర్పుల తిరుపతి యాదవ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మీనింగ్ ఏంటి ఆంజనేయులు గౌడ్ జిల్లా ఉపాధ్యక్షులు వి సురేష్ బాబు ఎం ఎఫ్ టి యు కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పుట్టపాకల బాలస్వామి , శివాజీ మనోజ్ చారి వంశీ సాగర్, ఉందేకోటి రాములు తదితరులు పాల్గొన్నారు.

# త్వరలో అన్ని మండలాల్లో సెంట్రలైజ్డ్ స్మార్ట్ కిచెన్లు..!

**జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి 60 రోజుల్లో నిర్మాణాలు పూర్తి, 90 రోజుల్లో నిర్వహణలోకి రావాలి**

**కడప, (బ్రహ్మంగారిమఠం) ఉదయం ప్రతినిధి**

జిల్లాలో పైలెట్ ప్రాజెక్టుగా అమలైన సెంట్రలైజ్డ్ స్మార్ట్ కిచెన్స్.. 90 రోజుల్లోనే జిల్లాలోని అన్ని మండలాల్లో అమలులోకి రానున్నామని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు.బుధవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో.. జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో యూనిక్ గా ఏర్పాటు కానున్న సెంట్రలైజ్డ్ స్మార్ట్ కిచెన్ భవన నిర్మాణాల ప్రణాళిక, డిజైన్ల గురించి జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి.. జేసీ అదితిసింగ్ తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విజయ్ ఆర్కిటెక్చర్ ఇంజనీరింగ్ వారు రూపొందించిన సెంట్రలైజ్డ్ స్మార్ట్ కిచెన్ భవనాల నిర్మాణాల డిజైన్లను పవర్ పాయింట్ ద్వారా జిల్లా కలెక్టర్ పరిశీలించారు. నూతనంగా రూపుదిద్దుకోనున్న స్మార్ట్ కిచెన్ షెడ్ నిర్మాణాలు అన్ని మండలాల్లో ఒకే డిజైన్ తో ఉండాలని సంబంధిత ఇంజినీరింగ్ అధికారులకు సూచించారు. ఇప్పటికే.. కడప నగరంలో నిర్వహణలో ఉన్న స్మార్ట్ కిచెన్ రాష్ట్రానికే ఆదర్శంగా నిలిచిందని, అదే స్ఫూర్తితో జిల్లాలోని అన్ని మండలాల్లో స్మార్ట్ కిచెన్ షెడ్లను ఏర్పాటు చేసేందుకు ప్రణాళికను రూపొందించాలన్నారు.ప్రభుత్వం అమలు చేస్తున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని.. మరింత శుచిగా, రుచికరంగా, తాజాగా విద్యార్థులకు అందించే లక్ష్యంగా ప్రతి మండలంలో ఒక ప్రధాన పాఠశాలలో సెంట్రలైజ్డ్ స్మార్ట్ కిచెన్ షెడ్ భవనాలను నిర్మిస్తున్నామన్నారు. ఈ షెడ్ల నిర్మాణాన్ని వెంటనే ప్రారంభించి 60 రోజుల్లో సివిల్ వర్క్ పూర్తి చేసి, మరో 15 రోజుల్లో అన్ని రకాల పరికారాలను ఏర్పాటు చేసి ట్రయిల్ రన్ నిర్వహించాలన్నారు. ఈ నిర్మాణ ప్రక్రియ మొత్తం 90 రోజుల్లోపే పూర్తి చేసి.. కిచెన్ షెడ్లను నిర్వహణలోకి తీసుకురావాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సీపీవో హాజరతయ్య, డీఈవో శంశుద్దిన్, డ్వామా పీడి ఆదిశేషారెడ్డి, హౌసింగ్ పీడి రాజా రత్నం, ఎడిపి యంగ్ ప్రొఫెషనల్స్, ఎస్ఎస్ఏ, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి మాజీ ఎంపి.



**ఉదయం న్యూస్ వనపర్తి.**

కొత్తకోట పట్టణం బి.పి.ర్ గార్డెన్లో జరిగిన వనపర్తి మండలం, కడుకుంట్ల గ్రామానికి చెందిన వనపర్తి మండల మాజీ కోఆప్షన్ సభ్యులు రవుఫ్ కుమార్తె వివాహా%శీ% ఘనంగా జరిగింది ఇట్టి వివాహానికి మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి
%ఉ% మాజీ పార్లమెంట్ సభ్యులు రావుల చంద్రశేఖర్ రెడ్డి , హాజరై నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియ జేశారు
మాజీ మంత్రి వెంట వనపర్తి జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ జి.వామన్ గౌడ్ , కొత్తకోట మాజీ జెడ్పిటిసి సభ్యులు పీ. విశ్వేశ్వర్ , మండల పార్టీ అధ్యక్షులు కే మాణిక్యం, సుధాకర్ చారి అడ్వకేట్ శివన్న, మాజీ సర్పంచ్ చెన్నకేశవరెడ్డి, ధర్మ నాయక్, మాజీ సర్పంచ్ బాలకృష్ణ, కొండన్న,శీను,వెంకటేష్ సాగర్ కృష్ణ నాయక్ , మనీష్ ,ఖాజా ఉస్మాన్ రసూల్, హబీబ్,గోవిందా రాజు,మెంటేపల్లి రామకృష్ణ గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

## సమరసత సేవా ఫౌండేషన్ ఆంధ్ర ప్రాంత సమావేశాలు

**ఆళ్లగడ్డ ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ**



మండలం అహోబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో ఈ నెల 20, 21 మరియు 22 తేది లలో మూడు రోజులపాటు సమావేశాలు జరుగుతున్నాయి. సమరసత సేవా ఫౌండేషన్ ఆంధ్ర ప్రదేశ్ నందు హిందూ ధర్మ ప్రచారము మారుమూల గ్రామాలు ప్రతి ఇంటికి పూరి గుడిసె వరకు ప్రచారం చేయుచున్నది. హిందూ ధర్మం ప్రతి వ్యక్తి ఆచరించేలా గ్రామంలో దేవాలయ కేంద్రంగా భజనలు సత్సంగం పురాణ పట్టణం కీర్తనలు ప్రజలు ఆచరించేలా ప్రచారం చేస్తున్నది. రాష్ట్రవ్యాప్తంగా ధర్మ ప్రచారకులు దాదాపు 250 మంది మూడు రోజులపాటు శిక్షణ పొందడం జరుగుతుంది.అఖిలభారత ధర్మజాగరణ సహప్రముఖ్ శ్రీ ఆలే శ్యామ్ కుమార్,సమరసత సేవా ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ విష్ణు మరియు అహోబిలం శ్రీ శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం అర్చకులు శ్రీవత్సన్ మార్గదర్శనం చేసినారు. ఈ కార్యక్రమంలో శ్రీ మాధవ రెడ్డి, జిల్లా కన్వీనర్ మాధవ రెడ్డి, జిల్లా సహాయ కన్వీనర్లు శ్రీ సల్లా నాగరాజు,సత్యంరెడ్డి జిల్లా ధర్మ ప్రచారక్ శ్రీ శివప్రసాద్, నరసింహ రావు ఈ శిక్షణకు కావలసిన అన్ని వసతులు ఏర్పాటు చేయడం జరిగింది.

## బి సి ఎఫ్ వనపర్తి మండల అధ్యక్షులుగా వంగూరు శ్రీనివాస్ యాదవ్.



**ఉదయం న్యూస్ వనపర్తి.**

ఆగస్టు 21: వనపర్తి పట్టణంలోని కేడిఆర్ పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో వనపర్తి మండలం అప్పాయపల్లి గ్రామానికి చెందిన సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకుడు వంగూరు శ్రీనివాస్ యాదవ్ బి సి ఎఫ్ కార్యక్రమాలు నచ్చి బీసీల హక్కుల కోసం బిసిఎఫ్ చేస్తున్న కృషిని పోరాటాలను గమనించి బిసిఎఫ్ లో చేరాలని నిర్ణయించుకొని బి సి ఎఫ్ లో బి సి ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు నాగనమోని చెన్న రాములు ముదిరాజ్ సమక్షంలో సభ్యత్వం తీసుకున్నారు. శ్రీనివాస్ యాదవ్ ను వనపర్తి మండలం బి సి ఎఫ్ అధ్యక్షులుగా నియమిస్తూ నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ వనపర్తి మండలంలోని అన్ని గ్రామాలలో బీసీఎఫ్ గ్రామ శాఖ ఏర్పాటు చేసి అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. బీసీలను ఏకం చేసి బిసి ఉద్యమానికి సహకరిస్తానని చెప్పారు. చెన్న రాములు ముదిరాజ్ మాట్లాడుతూ పార్లమెంటులో రాజ్యాంగ సవరణ చేసి తొమ్మిదవ షెడ్యూల్లో తమిళనాడు తరహాలో రిజర్వేషన్లు చట్టబద్ధంగా ఏర్పాటు చేసే వరకు నిరంతర పోరాటం జరగాలని ఈ ఉద్యమానికి బీసీలు ప్రతి ఒక్కరు అండదండగా నిలవాలని హక్కుల సాధన కోసం పోరాటం తప్ప వేరే మార్గం లేదని రాజకీయ పార్టీలు ఎన్ని కుట్రలు కుతంత్రాలు చేసిన బీసీలు వాటిని తిప్పి కొట్టి ఉద్యమం ద్వారా ఈ రిజర్వేషన్లు సాధించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిసిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అల్లాడి భగవంతుడు కే వెంకటేశ్వర్లు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం రామన్ గౌడ్ మాజీ ఎంపీటీసీ రాష్ట్ర కార్యదర్శి ఏర్పుల తిరుపతి యాదవ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మీనింగ్ ఏంటి ఆంజనేయులు గౌడ్ జిల్లా ఉపాధ్యక్షులు వి సురేష్ బాబు ఎం ఎఫ్ టి యు కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పుట్టపాకల బాలస్వామి , శివాజీ మనోజ్ చారి వంశీ సాగర్, ఉందేకోటి రాములు తదితరులు పాల్గొన్నారు.

## బి సి ఎఫ్ వనపర్తి మండల అధ్యక్షులుగా వంగూరు శ్రీనివాస్ యాదవ్.

**ఉదయం న్యూస్ వనపర్తి.**

ఆగస్టు 21: వనపర్తి పట్టణంలోని కేడిఆర్ పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో వనపర్తి మండలం అప్పాయపల్లి గ్రామానికి చెందిన సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకుడు వంగూరు శ్రీనివాస్ యాదవ్ బి సి ఎఫ్ కార్యక్రమాలు నచ్చి బీసీల హక్కుల కోసం బిసిఎఫ్ చేస్తున్న కృషిని పోరాటాలను గమనించి బిసిఎఫ్ లో చేరాలని నిర్ణయించుకొని బి సి ఎఫ్ లో బి సి ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు నాగనమోని చెన్న రాములు ముదిరాజ్ సమక్షంలో సభ్యత్వం తీసుకున్నారు. శ్రీనివాస్ యాదవ్ ను వనపర్తి మండలం బి సి ఎఫ్ అధ్యక్షులుగా నియమిస్తూ నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ వనపర్తి మండలంలోని అన్ని గ్రామాలలో బీసీఎఫ్ గ్రామ శాఖ ఏర్పాటు చేసి అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. బీసీలను ఏకం చేసి బిసి ఉద్యమానికి సహకరిస్తానని చెప్పారు. చెన్న రాములు ముదిరాజ్ మాట్లాడుతూ పార్లమెంటులో రాజ్యాంగ సవరణ చేసి తొమ్మిదవ షెడ్యూల్లో తమిళనాడు తరహాలో రిజర్వేషన్లు చట్టబద్ధంగా ఏర్పాటు చేసే వరకు నిరంతర పోరాటం జరగాలని ఈ ఉద్యమానికి బీసీలు ప్రతి ఒక్కరు అండదండగా నిలవాలని హక్కుల సాధన కోసం పోరాటం తప్ప వేరే మార్గం లేదని రాజకీయ పార్టీలు ఎన్ని కుట్రలు కుతంత్రాలు చేసిన బీసీలు వాటిని తిప్పి కొట్టి ఉద్యమం ద్వారా ఈ రిజర్వేషన్లు సాధించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిసిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అల్లాడి భగవంతుడు కే వెంకటేశ్వర్లు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం రామన్ గౌడ్ మాజీ ఎంపీటీసీ రాష్ట్ర కార్యదర్శి ఏర్పుల తిరుపతి యాదవ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మీనింగ్ ఏంటి ఆంజనేయులు గౌడ్ జిల్లా ఉపాధ్యక్షులు వి సురేష్ బాబు ఎం ఎఫ్ టి యు కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పుట్టపాకల బాలస్వామి , శివాజీ మనోజ్ చారి వంశీ సాగర్, ఉందేకోటి రాములు తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి కడప జిల్లా, నేతలు, కార్యకర్తలతో.... టీడీపీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

**కడప (బ్రహ్మంగారిమఠం) ఉదయం ప్రతినిధి**




పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉపఎన్నికల్లో ఘన విజయం సాధించిన లతారెడ్డి, ముద్దు కృష్ణారెడ్డికి తెలుగుదేశం పార్టీ అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శుభాకాంక్షలు తెలిపి అభినందించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉమ్మడి కడప జిల్లా నాయకులతో పాటు, పులివెందుల నియోజకవర్గ నేతలు, కార్యకర్తలతో తెలుగుదేశం పార్టీ అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సమావేశం అయ్యారు.

సమావేశంలో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ...

పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉపఎన్నికల్లో విజయం సాధించిన లతారెడ్డి, కృష్ణారెడ్డిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నా. నేటి ఈ ఉపఎన్నికల విజయం రాబోయే ఎన్నో గెలుపులకు తొలిఅడగు...మొదటి గెలుపు అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కొనియాడారు.

నేతలు, కార్యకర్తలు కలిసి పనిచేసి ఉపఎన్నికల్లో పార్టీని విజయతీరానికి చేర్చారు...ఇందుకు మనస్ఫూర్తిగా మిమ్మల్ని అభినందిస్తున్నానన్నారు.

పులివెందులలో అద్భుతంగా పని చేసి విజయం సాధించారన్నారు...ఇది ప్రజాస్వామ్య విజయంమన్నారు.

ప్రజలకు ఒక నమ్మకాన్ని, సమర్థవంతమైన నాయకత్వాన్ని ఇస్తే ఇటువంటి ఫలితాలే వస్తాయన్నారు. కష్టపడాలి, సమిష్టిగా పని చేయాలని, అప్పుడేమార్పు చూపించాలన్నారు.

పులివెందుల కార్యకర్తలకు నేను ఎప్పుడూ అండగా ఉంటా...కాపాడుకుంటా నని నేతలకు, కార్యకర్తలకు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారు.

పులివెందులలో వైసీపీపై స్థానిక ప్రజలు విసిగిపోయారన్నారు. మీరు కష్టపడి పనిచేయాలి, రానున్న రోజుల్లో వచ్చే ప్రతి ఎన్నికలోనూ మనం గెలవాలన్నారు. మనం ఢీ అంటే ఢీ అందాం...ప్రజాస్వామ్యయుతంగా ఉందాం...ఎక్కడా అహంకారం వద్దు. నేతలంతా ఐక్యంగా ఉండాలన్నారు. గతంలో కడప ఎమ్మెల్సీ గెలిచాం, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ గెలిచాం, ఇప్పుడు జడ్పీటీసీ ఉపఎన్నికల్లో గెలిచామన్నారు. మొన్నటి ఉపఎన్నికల్లో మీ కష్టం, సమర్థవంతమైన నాయకత్వం, చక్కటి రాజకీయ వ్యూహం ముందు వైసీపీ అరాచకం, రౌడీయిజం ఓడిపోయిందన్నారు.

జగన్ పాపాలే ఆ పార్టీకి శాపాలుగా మారి 11 సీట్లకు పరిమితమయ్యారని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్నారు. ఇక ఏ వర్గం ప్రజలు, ప్రాంత ప్రజలు ఆ పార్టీని, నాయకత్వాన్ని విశ్వసించరన్నారు.

మనకు 164 సీట్లు వచ్చాయి, ఇక తిరుగులేదు అని అహంకారం మనలో వస్తే మాత్రం ప్రజలు సహించరన్నారు. ఈ విషయాన్ని నాయకులు, కార్యకర్తలు గుర్తుపెట్టుకోవాలి. ప్రజలిచ్చిన గెలుపు బాధ్యతను పెంచాలన్నారు..నాయకత్వం అనేది నమ్మకాన్ని పెంచాలన్నారు.

నాయకులు కూడా కార్యకర్తకు అర్ధరాత్రి సమస్య వచ్చినా స్పందించేలా పని చేయాలన్నారు.

పులివెందులలో ఇక అరాచకానికి తావులేదు. కార్యకర్తల భద్రత విషయంలో రాజీలేదన్నారు.

సమావేశంలో మంత్రులు మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి, సవిత, బీసీ జనార్ధన్ రెడ్డి, ఎమ్మెల్యేలు ఆదినారాయణరెడ్డి, పుత్తా చైతన్య రెడ్డి, పుట్టా సుధాకర్ యాదవ్, ఎమ్మెల్సీ బీదా రవిచంద్ర, పులివెందుల టీడీపీ ఇంఛార్జ్ బీటెక్ రవి, జమ్మలమడుగు ఎమ్మెల్యే భూపేష్ రెడ్డి, బద్వేల్ నేత రితేష్ రెడ్డి, రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు చామర్తి జగన్మోహన్ రాజు, కడప పార్లమెంట్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరి, డీసీఎమ్ఎస్ ఛైర్మన్ జయప్రకాశ్, నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 8,9,10తేదీలలో జరిగే వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ సమావేశాలు జయప్రదం చేయండి

**వ్య కా స జిల్లా అధ్యక్షులు జి.శివకుమార్**

**బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి**



కడప జిల్లా చరిత్రలో మొట్టమొదటిసారి అఖిలభారత వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ సమావేశాలు సెప్టెంబర్ నెల 8 9 10 తేదీలలో జరగనున్నాయని ఈ సమావేశాల జయప్రదం కోసం జిల్లా ప్రజలు సహకరించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు జి.శివకుమార్ కోరారు,

బ్రహ్మంగారిమఠం నందు సుందరయ్య భవన్ లో గురువారం నాడు వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ సమావేశాల కరపత్రాలను విడుదల చేశారు.

ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షులు జి,శివకుమార్ మండల కార్యదర్శి గోవిందస్వామి తో కలిసి మాట్లాడుతూ

వ్యవసాయ కార్మిక సంఘం1934 సంవత్సరంలో దక్షిణ భారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత పుచ్చలపల్లి సుందరయ్య గారు నెల్లూరు జిల్లా అలగానిపాడు లో ఏర్పాటు చేశారని, ఈ సంఘం నేడు దేశవ్యాప్తంగా షాకోప శాఖలుగా విస్తరించి 80 లక్షల సభ్యత్వం కలిగి దేశం లోనే అతిపెద్ద వ్యవసాయ కార్మికుల సంఘంగా ఉందని వారు తెలిపారు, దున్నే వానికి భూమి కావాలని వెట్టి చాకిరి విముక్తి పోవాలని కనీస వేతనాలు అమలు జరగాలని ప్రజల హక్కులను కాపాడాలని కుల వివక్షతకు మతోన్మాదానికి వ్యతిరేకంగా ఆనాడు సాగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో ప్రాణత్యాగాలతో కీలక పాత్ర పోషించిందని 10 లక్షల ఎకరాలు పేదలకుపంపిణి చేసిందని నాటి నుండి నేటి వరకు నిరంతరం ప్రజలకు భూహక్కుల కోసం పోరాడుతూనే ఉందని వారు గుర్తు చేశారు. కడప జిల్లాలో భూమిలేని పేదల కోసం 25 మండలాలలో పెద్ద ఎత్తున భూ పోరాటాలునిర్వహించామని వేలాది ఎకరాలు వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పేదలు భూములను సాధించుకున్నారని వారు తెలిపారు, ఇటువంటి సంగం కడపలో జాతీయ సమావేశాలు నిర్వహించుకుంటుందని ఈ సమావేశాలకు

దేశం నలుమూలల నుండి ప్రజా పోరాటాలు చేస్తున్న వందలాదిమంది జాతీయ నాయకులు,ఉద్యమాలలో పాల్గొంటున్నటువంటి పార్లమెంటు సభ్యులు, శాసనసభ్యులు, మాజీ మంత్రులతో పాటు అనేకమంది ప్రజానుకూల మేధావులు ఆర్థిక విశ్లేషకులు హాజరుకానున్నారని వారుతెలిపారు,భవిష్యత్తులో వ్యవసాయ కార్మికులు గ్రామీణ పేదలు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి దేశవ్యాప్తంగా ఆందోళన పోరాటాలను ఉదృతం చేయటానికి దేశ సమైక్యత సమగ్రత రాజ్యాంగ పరిరక్షణకై చేయవలసిన భవిష్యత్తు కర్తవ్యాలను ప్రణాళికలను రూపొందించుకోవడం కోసం ఈ సమావేశాలు నిర్వహిస్తున్నామని వారు తెలిపారు,

ఈ కార్యక్రమంలో నాయకులు హరి పొట్టి గారి శ్రీనివాసులు, నాయుడు,చిన్నబ్బి, నాగసుబ్బారాయుడు తదితరులు పాల్గొన్నారు

## ఆగస్టు 28 విద్యుత్ పోరాట ప్రతిజ్ఞ దినం గా జరపాలి

**గుంటూరు జిల్లా ప్రజలకు వామపక్ష పార్టీలు పిలుపు**

**గుంటూరు, ఉదయం న్యూస్, ఆగస్టు 21:**




ఆగస్టు 28వ తేదీ విద్యుత్ పోరాట అమరవీరుల సంస్మరణ దినాన్ని విద్యుత్ పోరాట ప్రతిజ్ఞ దినంగా జరపాలని రాష్ట్రంలోని 10 వామపక్ష పార్టీలు పిలుపునిచ్చాయి. దానిలో భాగంగా ఆరోజు గుంటూరు జిల్లాలోని అన్ని పట్టణ,మండల కేంద్రాలు, గ్రామ, వార్డు స్థాయిల్లో ప్రజానీకం విద్యుత్ అమరవీరులకు నివాళు లర్పిస్తూ ప్రస్తుత విద్యుత్ భారాలకు వ్యతిరేకంగా పోరాడతామని ప్రతిజ్ఞ చేయాలని సిపియం, సిపిఐ, సిపిఐ(ఎమ్.ఎల్), సిపిఐ (ఎమ్.ఎల్) న్యూడెమోక్రసీ, సిపిఐ(ఎమ్.ఎల్)ప్రజాపోరు, సిపిఐ(ఎమ్.ఎల్) రెడ్‌స్టార్, ఎమ్.సిపిఐ(యు), సిపిఐ(ఎమ్.ఎల్) లిబరేషన్ పార్టీలు పిలుపునిస్తున్నాయి. గురువారం గుంటూరు పట్టణంలోని 2/7 బ్రాడీపేటలోని సిపియం జిల్లా కార్యాలయంలో వామపక్షపార్టీలతో జరిగిన పత్రికా సమావేశంలో వారు మాట్లాడారు. 2000 సంవత్సరంలో ఉమ్మడి రాష్ట్రంలో అధికారంలో ఉన్న టిడిపి ప్రభుత్వం విద్యుత్ సంస్కరణల పేరుతో ప్రజానీకంపై భారీ ఎత్తున విద్యుత్ భారాలు మోపింది దీన్ని ప్రతిఘటిస్తూ రాష్ట్రవ్యాప్తంగా వామపక్ష పార్టీల నాయకత్వంలో రాష్ట్రవ్యాప్త ప్రజా ఉద్యమం జరిగింది. దానిలో భాగంగా 2000 ఆగస్టు 28వ తేదీన ఛలో హైదరాబాద్ కార్యక్రమం పిలుపు ఇవ్వబడింది. ఆ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రదర్శనకారులపై తీవ్ర నిర్బంధం ప్రయోగించి పోలీసు కాల్పులకు పాల్పడింది. పోలీసు కాల్పుల్లో రామకృష్ణ, విష్ణువర్ధన్ రెడ్డి, బాలస్వామి అనే కార్యకర్తలు మరణించారు. వందలాదిమందికి బుల్లెట్ గాయాలయ్యాయి. వేలాదిమంది లాఠీ చార్జీ తో క్షతగాత్రులయ్యారు. ఆ ప్రభావంతో తదుపరి 20 ఏళ్ల పాటు ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా ప్రజలపై విద్యుత్ చార్జీల భారం మోపేందుకు సాహసించలేదు.

గత వైసిపి ప్రభుత్వం ట్రూఅప్ చార్జీలు, విద్యుత్ ఇంధన కొనుగోలు సర్దుబాటు చార్జీలు తదితర పేర్లతో భారీగా విద్యుత్తు చార్జీల భారం మోపటం ప్రారంభించింది. స్మార్ట్ మీటర్లు బిగించి విద్యుత్తు ప్రైవేటీకరణకు శ్రీకారం చుట్టింది. నాడు ప్రతిపక్షంలో ఉన్న సందర్భంలో ప్రస్తుత కూటమి నేతలు వైసిపి ప్రభుత్వం మోపిన విద్యుత్ భారాలను, స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించారు. స్మార్ట్ మీటర్లు పగలగొట్టాలని పిలుపునిచ్చారు. తాము అధికారంలోకి వస్తే విద్యుత్తు చార్జీలు పెంచబోమని, విద్యుత్తు భారాలు తగ్గిస్తామని హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన గత 15 నెలల కాలంలో మరింతగా అదనపు భారాలను ఇంధన సర్దుబాటు చార్జీల పేరుతోను, ట్రూఅప్ చార్జీల పేరుతోనూ మోపుతున్నది. స్మార్ట్ మీటర్లను కూడా మొదట ప్రభుత్వ కార్యాలయాలకు తదుపరి వ్యాపార సంస్థలకు, ప్రస్తుతం పట్టణ ప్రాంతాల్లోని గృహ వినియోగదారులకు ఇంటింటికి బిగించే పని చేస్తున్నారు. తదుపరి ఇతర పట్టణాలు గ్రామీణ ప్రాంతాలలో కూడా ప్రతి ఇంటికి స్మార్ట్ మీటర్లు బిగించాలని ఇందుకు అయ్యేటువంటి ఖర్చు కోసం విద్యుత్ సంస్థలు అదనంగా అప్పులు చేసేందుకు కూడా ప్రభుత్వం అనుమతించింది. అంతిమంగా ఈ భారాలన్నీ వినియోగదారుల మీద తడిసి మోపెడవుతాయి. ఈ విద్యుత్ భారాలు మరియు స్మార్ట్ మీటర్ల బిగింపు వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రజా వేదిక ఆధ్వర్యంలో ప్రతిఘటన ఉద్యమం సాగు తున్నది. ఈ ఉద్యమాన్ని వామపక్ష పార్టీలు బలపరుస్తున్నాయి. రాష్ట్రంలోని ప్రజానీకం అంతా ఈ ఉద్యమంలో భాగస్వాములు కావాలని, ఉద్యమాన్ని మరింత ఉధృతం చేసేందుకు ఆగస్టు 28వ తేదీన జరిగే ప్రతిజ్ఞ కార్యక్రమంలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిస్తు న్నాయి.ఈ సమావేశంలో సిపియం జిల్లా కార్యదర్శి వై.నేతాజీ, సిపిఐ జిల్లా కార్యదర్శి కొటా. మాల్యాద్రి, సిపిఐ(ఎమ్.ఎల్) న్యూడె మోక్రసీ జిల్లా అధికార ప్రతినిధి వి.నరసిం హరావు, సిపిఐ(ఎమ్.ఎల్) రెడ్‌స్టార్ పొలిట్‌బ్యూరో సభ్యులు మన్నవ హరిప్రసాద్, సిపిఐ(ఎమ్.ఎల్) ప్రజాపోరు నాయకులు పి.కొటేశ్వరరావు, ఎమ్.సిపిఐ(యు) జిల్లా కార్యదర్శి అమర్తలూరు వెంకటేశ్వరరావు, సిపియం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఈమని అప్పారావు, కె.నళినీకాంత్, సిపిఐ రాష్ట్ర నాయకులు వి.రాధాకృష్ణ, సిపిఐ నగర కార్యదర్శి ఎ.అరుణ్‌కుమార్, జిల్లా నాయకులు చిన్న తిరుపతయ్య, మేడా హనుమంతరావు, పి.సత్యనారాయణ, ఆర్.అంజిబాబు, చిన్న సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ న్యాయవాదిగా బత్తుల ఆదినారాయణ

**సత్తెనపల్లి, ఉదయం న్యూస్ , ఆగస్టు 21:**



ప్రభుత్వ న్యాయవాదిగా సత్తెనపల్లి పట్టణానికి చెందిన సీనియర్ న్యాయవాది బత్తుల ఆదినారాయణ ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. గత 36 సంవత్సరాలుగా సత్తెనపల్లి ఆయా కోర్టులలో సివిల్, మరియు క్రిమినల్ కేసులు వాదించడంలో తద్వారా విజయం సాధించడంలో లో దిట్టగా మంచి పేరు తెచ్చుకున్న లాయర్ బత్తుల. అందరికీ సుపరిచితుడని సమాజసేవ చేయడం, తనని నమ్ముకుని వచ్చిన కక్షిదారులకు తన వాదనల ద్వారా తన అనుభవం ద్వారా తన కక్షిదారులకు న్యాయం చేసేవాడని తన ఆఫీసులో జూనియర్స్, గుమస్తా గా పనిచేసే వ్యక్తులకు కూడా ప్రతి విషయంలో సహకారిగా ఉండి వారిని సబ్జెక్టు విషయంలో చైతన్యపరిచేవాడని, ఆర్థికంగా కూడా ఎవరైనా సహాయం కోరి తన దగ్గరకు వచ్చినప్పుడు సహాయం చేసే గుణం కలిగినవాడని, ఈ భాగంలోనే తన కుటుంబంలో ఉన్నటువంటి పిల్లలకి కూడా న్యాయ శాస్త్రానికి సంబంధించిన గొప్ప విద్యను చదివించి తనవంతుగా ఎంతో గొప్ప ప్రయోజకులుగా చేసిన తండ్రి ఘనత కలిగినవాడని సత్తెనపల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా చేసిన అనుభవం కూడా కలిగినవాడని, బార్ కు – బెంచ్ కి మధ్య మంచి సన్నిహిత సంబంధాలు కలిగిన వాడిగా గుర్తింపు ఉన్నదని ప్రభుత్వ ఆస్తులు అందులో భాగమైన కేసులలో కూడా మంచిగా రాణింపుగా ముందుకు తీసుకు వెళతాడనే నమ్మకముతో తన సేవలను గుర్తించి ప్రభుత్వం అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ గా బత్తుల ఆదినారాయణ ను ఎన్నిక చేసినదని పలువురు వక్తలు కొనియాడారు. ఈ సందర్భంగా బత్తుల ఆదినారాయణ మాట్లాడుతూ, తనకు గవర్నమెంటు తరపున కేసులు వాదించటానికి అవకాశం వచ్చినందుకు దానికి సహకరించినటువంటి ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియపరిచారు.

## సంఘటనా స్థలానికి చేరుకున్న జిల్లా ఎస్పీ

**వినుకొండ, ఉదయం న్యూస్, ఆగస్టు 21:**



పల్నాడు జిల్లా వినుకొండ పట్టణంలోని కళ్యాణ పురి కాలనీలో ఇంట్లో ఉన్న మహిళ ను హత్య చేసిన సంఘటన విధితమే. సమాచారం తెలుసుకున్న పల్నాడు జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు సంఘటన స్థలానికి చేరుకొని స్థానిక సిఐ శోభన్ బాబు ను అడిగి వివరాలు తెలుసుకొని విచారణ చేపట్టారు.

## రాజోలికిచ్చే వెయ్యి కోట్లు లేదు..... 80 వేల కోట్లతో బనకచర్ల ఎలా పూర్తి చేస్తారు....

**కడప జిల్లా...**

**ఎవరినీ కించపరిచేందుకు విలేకరుల సమావేశం ఏర్పాటు చేయలేదంటూనే...కుండ బద్దలు కొట్టిన మాజీ మంత్రి డాక్టర్ డిఎల్ రవీంద్రారెడ్డి .**

**మైదుకూరు (బ్రహ్మంగారిమఠం) ఉదయం ప్రతినిధి**



రాజోలి ఆనకట్ట నిర్మాణం పూర్తి చేసేందుకు కావలసిన వెయ్యికోట్ల నిధులు మాత్రమే లేవు కానీ 80 వేల కోట్ల రూపాయలతో బనకచర్ల ప్రాజెక్టును ఎలా పూర్తి చేస్తారని సీనియర్ రాజకీయవేత్త మాజీ మంత్రి మైదుకూరు మాజీ శాసనసభ్యులు డాక్టర్ డి ఎల్ రవీంద్రారెడ్డి పేర్కొన్నారు . గురువారం కాజీపేట తన నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాజీ మంత్రి డిఎల్ రవీంద్రారెడ్డి మాట్లాడారు. తాను ఎవరిని కించపరచాలన్న ఉద్దేశంతో కాదు సమాజంలో జరుగుతున్న పరిణామాలను నోరు విప్పకపోతే తప్పు చేసిన వారమైతామని చెబుతున్నానన్నారు.పి 4 పిచ్చిలో చంద్రబాబు ఉన్నట్టు అనిపించింది.. నేల విడిచి సాము చేస్తున్నట్లు ఉందన్నారు.జగన్ పాలనలో అభివృద్ధి లేదు అన్నారు మా ప్రభుత్వంలో అభివృద్ధికి 1000 కోట్లు నిధులు ఇచ్చామన్నారు.. ఆ నిధులు ఎక్కడ ఖర్చు చేశారన్నారు.అభివృద్ధి ఏం జరిగిందనేది నా ఇంటి ముందు ఉండే రోడ్డును .. మైదుకూరు సర్వయపల్లి రోడ్డు చూస్తే అర్థమవుతుందన్నారు..అభివృద్ధి ఎక్కడ జరుగుతుంది నిధులు ఎక్కడికి పోతున్నాయి పేరుకే చెబుతున్నరా అన్నది తెలియాలన్నారు.ప్రభుత్వం వచ్చి దాదాపు సంవత్సరము నాలుగు నెలలు అవుతున్న ఒక్క ఇంటి నిర్మాణం చేపట్టిన దాఖలాలు లేవన్నారు..అధికారులను అడిగితే వచ్చే మార్చినాటికీ మంజూరవుతాయని చెబుతున్నారని ప్రజలు అంటున్నారన్నారు ..చేనేత కార్మికులు మగ్గాల ద్వారా వస్త్రాలు నేసి ఆప్కో కు ఇచ్చే పనిచేయడం లేదన్నారు. .వాటంటమ్ వ్యాలీ ,ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్,స్ వాట్సప్ గవర్నెన్స్ లను ప్రభుత్వం తీసుకొచ్చిందన్నారు.వాట్సాప్ గవర్నెన్స్ అంటే ఒక్క రూపాయి లంచం లేకుండా పనిచేయడం..అమలుకు నోచుకోనప్పుడు దానివల్ల ప్రయోజనం ఉండదన్నారు.నాకు తెలిసిన ఒక వ్యక్తి తాసిల్దార్ ఆఫీస్ కి వెళ్తే లక్ష యాభై వేల రూపాయలు లంచం అడిగితే అడ్వాన్సా కొంత ఇచ్చాడన్నారు. రియల్ టైం గవర్నెన్స్ అంటే ఇంటిదగ్గర బల్బు పోతే అది పోయిందని చెప్పడం అని ఒక ఐఏఎస్ అధికారి అంటున్నాడు..గిరిజన ప్రాంతాల్లో పారాసిటమల్ మాత్ర లేక చనిపోయిన పరిస్థితి ఉందన్నారు.పారాసిటమాల్ మాత్ర ఇవ్వలేని స్థితిలో ప్రభుత్వం ఉందని నీ హిందూ పేపర్ చెప్పకనే చెప్పిందన్నారు.ఈ విషయం పై ప్రభుత్వానికి లేఖ రాశా మెయిల్ చేశా ప్రభుత్వ అధికారుల నుంచి గాని ముఖ్యమంత్రి నుంచి కూడా ఏమాత్రం స్పందన లేదన్నారు ..ఆరోగ్యశాఖ మంత్రి గిరిజన ప్రాంతాల్లో తొంగి చూసిన పరిస్థితి కూడా లేదన్నారు.కడప జిల్లా కస్తూరిబా స్కూల్లో 44 ఉద్యోగాలు పడ్డాయి.. ఎమ్మెల్యేలు అడగండి ఎమ్మెల్యేలు అడిగి మీరు రండి అని నోటిఫికేషన్ లో లేదన్నారు..కలెక్టర్ ఆధ్వర్యంలో ఎంపిక జరిగింది.. నవంబర్ 1 నుండి ఇప్పటివరకు వారికి జీతాలు రాలేదన్నారు.మంత్రిగారి సంతకం పెడితేనే జీతాలు వస్తాయని అధికారులు చెబుతున్నారట.. ఇది ఎంతవరకు సమంజసం ఎక్కడికి పోతున్నాం మనం ఈ ప్రభుత్వం ఏమి చేస్తోందని ఆయన ప్రశ్నించారు.టిడిపి జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులు రెడ్డి 10 మార్లు అధికారులకు చెప్పిన చేయలేదు ఎమ్మెల్యేలు సంతకాలు పెట్టాలన్న కారణంతో నిలుపుదల చేశారన్నారు.నోటిఫికేషన్ లోనే ఎమ్మెల్యేల కాళ్లు పట్టుకోవాలి సంతకాలు పెట్టాలని ఇవ్వండి.. అని మాజీ మంత్రి డాక్టర్ డి ఎల్ రవీంద్రారెడ్డి అసహనం వ్యక్తం చేశారు.44 మంది అవుట్సోర్స్ ఉద్యోగుల సమస్యపై సీఎంకు లేక రాశాను స్పందన లేదు.. వారిని కోర్టుకు వెళ్ళమని చెప్పానన్నారు..శెట్టి వారి పల్లి, ఎల్లంపల్లి ,చిన్నయ్య గారి పల్లి లో బోగస్ పెన్షన్లు కొనసాగించి నిజమైన వారి పెన్షన్లు రద్దు చేశారంటున్నారన్నారు. ఇది ఎంతవరకు సమంజసం అని ఆయన ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు.ప్రభుత్వం వచ్చినప్పుడు ఒకటి కూడా కొత్త పెన్షన్ మంజూరు కాలేదని మాజీ మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రభుత్వం కనీస పథకాలను అమలు చేయాలి.. అని మాజీ మంత్రి డిమాండ్ చేశారుపెన్షన్లు 44 మంది ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమస్యపై ధర్నా చేద్దామనుకున్నాను.. కానీ మరి కొంతకాలం వేచి చూద్దామని ధోరణితో ఆగిపోయాను అన్నారు.ఒక ఊరిలో పెన్షన్ ఇవ్వడానికి వచ్చి కోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్నారు.. నాడు జగన్ కూడా అదే చేశారు.. ఇప్పుడు చంద్రబాబు కూడా టెన్షన్ ఇవ్వడానికి వచ్చినందుకు ఎన్ని కోట్ల రూపాయలు ఖర్చవుతుందో ఆలోచన చేయాలని ఆయన పేర్కొన్నారు.గ్రీవెన్స్ సెల్ లో ఒక సమస్య కూడా పరిష్కారం కావడం లేదని ఆయన అసహనం వ్యక్తం చేశారు.అసలైన వికలాంగుల పెన్షన్లు తీసేసి అనర్హుల పెన్షన్లు కొనసాగిస్తున్నారు అన్న విషయం చెబుతున్నారన్నారు. పెన్షన్లు కొనసాగించేందుకు బ్రోకర్లు కూడా ఉన్నారన్నారు.ఎమ్మెల్యే లది తప్పా! ప్రభుత్వానిది తప్పా! ఓట్లు వేసిన ప్రజలది తప్పా !ఆలోచించుకోవాలని మాజీ మంత్రి పేర్కొన్నారు.ఓట్లు వేసిన పాపానికి ప్రజలు రోజు ఎందుకు ఏడవాలని మాజీ మంత్రి పేర్కొన్నారు .నా ఇంటి వద్ద ఇలా ఉంటే నియోజకవర్గంలో అభివృద్ధి ఎలా ఉంటుందని నేను అనుకుంటాను..గత పాలకుల పాలనకు నేటి పాలకుల పాలనకు తేడా లేదు నా దృష్టిలో.. దొందు దొందేనని ఆయన వ్యంగ్యంగా అన్నారు.డాబాలు రోడ్డు వెంబడి ఉంటాయి వాటిని కూల్చారని చూశాను కక్ష సాధింపు మంచి పద్ధతి కాదన్నారు..చంద్రబాబు పేరు రావాలని పోలవరం నుంచి బనకచర్ల ప్రాజెక్ట్ చేపట్టారు. .చంద్రబాబు రాజోలు నుండి నీరు ఇస్తానని 3000 కోట్ల విలువ చేసే హామీలు ఇచ్చారు..రాజోలుకి ఇచ్చే 1000 కోట్లు లేనప్పుడు 80 వేల కోట్ల బనకచర్ల ఎలా పూర్తి చేస్తారన్నారు.ప్రజలకు అవసరమైన పనులు ఏమీ జరగడం లేదన్నారు.అలగనూరు ప్రాజెక్టు గురించి ఒప్పుకుంటాము కానీ ముందు రాజోలి గురించి ఎందుకు ఆలోచించలేదన్నారు..పోలవరం బనకచర్ల మరో కాళేశ్వరం అవుతుందన్నారు.రిజర్వాయర్లలో నీళ్లు పెడితే సరిపోదు ఆయకట్టు అభివృద్ధి చెందాలన్నారు.రిజర్వాయర్లు నిండితే మీ ప్రాంతంలో చెరువులకు నీటిని నింపుతామని జీవో ఇవ్వండన్నారు.వైసిపి లో చలామణి అయిన నేతలు నేడు అధికార పార్టీలో చేర్చుకోవడం మంచి పద్ధతి కాదన్నారు..ఎమ్మెల్యే అందుబాటులో లేనప్పుడు ఫ్యాక్స్ మిషన్ పెట్టి ఫిర్యాదులను పరిష్కారం అయ్యేలా చూడాలన్నారు..నేను ఏ పార్టీకి చెందిన వ్యక్తిని కాదు.. మంచి పనులు చేస్తేనే ఆరుసార్లు ఎమ్మెల్యే అయ్యానన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి పైన పేర్కొన్న అన్ని రకాల సమస్యలపై స్పందించి అభివృద్ధి వైపు పయనించి ఎన్నికలలో ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాల్సిన అవసరం ఆవశ్యకత తెలుగుదేశం పార్టీ మిగిలిన కూటమి ప్రభుత్వంపై ఎంతైనా ఉందని మాజీ మంత్రి డాక్టర్ డి ఎల్ రవీంద్రారెడ్డి పేర్కొన్నారు.

## క్విజ్ పోటీల నందు ప్రతిభ చాటిన ఎద్దుల పాపమ్మ జూనియర్ కళాశాల విద్యార్థినిలు

**ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ మండలి ఆదేశాల మేరకు , నంద్యాల జిల్లా ఎయిడ్స్ నియంత్రణ మరియు నివారణ విభాగం ఆధ్వర్యం లో , హెచ్ ఐ వి ఎయిడ్స్ పై నంద్యాల జిల్లా స్థాయి లో నిర్వహించిన క్విజ్ పోటీల యందు ఆళ్లగడ్డ పట్టణానికి చెందిన ప్రభుత్వ ఎద్దుల పాపమ్మ మద్దిలేటి రెడ్డి స్మారక జూనియర్ కళాశాల విద్యార్థులు ఎస్ మౌనిక మరియు డి.అఖిలాండేశ్వరి లు మూడవ బహుమతి పొందారు, అలాగే వారికి ఈ బహుమతి ద్వారా 3000/%-%రూ.. నగదు బహుమతి ని జిల్లా లేప్రసి ఎయిడ్స్ మరియు టి బి అధికారి డాక్టర్ శారదాభాయి మరియు క్లస్టర్ ప్రోగ్రామ్ మేనేజర్ అలీ హైదర్ గారు అందచేసి గెలుపొందిన విద్యార్థులను అభినందించారు. అలాగే హెచ్ ఐ వి, ఎయిడ్స్ పై విషయ అవగాహన కల్పించిన కళాశాల అధ్యాపకులను అభినందించారు. ఈ కార్యక్రమం లో కళాశాల ప్రధానాచార్యులు మరియు కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

ఉదయం న్యూస్



# చమర్తి కి పట్టం,,,ఊరూవాడా ఆనందం,,,

**రాజంపేట నియోజకవర్గ వ్యాప్తంగా పసుపు శ్రేణుల సంబరాలు,,**

**కేక్ లు కట్ చేసి హర్షం వ్యక్తం చేస్తున్న శ్రేణులు,,,అందరి వాడిని నియోజకవర్గముకు అందించారని చంద్రబాబు కు కృత్ణతలు,,,**

**కడప బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి**




2029 లో రాజంపేట లో టీడీపీ జెండా ఎగర వేస్తాం అంటున్న తెలుగు తమ్ములు,,,రాజంపేట నియోజకవర్గం. రాజంపేట టిడిపి అసెంబ్లీ ఇంచార్జి గా అందరి వాడు,పార్టీ కి విధేయుడు,కార్యకర్తలకు అండగా ఉండే అందరివాడు చమర్తి జగన్ మోహన్ రాజు ను నియమించినందుకు నియోజకవర్గ తెలుగు తమ్ముళ్లు టీడీపీ అధినేతకు ధన్యవాదాలు చెప్తూ నియోజకవర్గ వ్యాప్తం గా ఊరూవాడ సంబరాలు చేసుకున్నారు.పెద్ద ఎత్తున్న బాణా సంచ పేలుస్తూ,కేక్ లు కట్ చేసి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తెలుగు తమ్ముళ్లు మాట్లాడుతూ కొంచెం ఆలస్యంగా అయినా అందరి వాడిగా ఉన్న వ్యక్తికి ఇంచార్జి ఇవ్వడం చాలా ఆనందంగా ఉందని,చమర్తి ఆధ్వర్యం లో రాబోవు ఎన్నికలలో రాజంపేట నియోజకవర్గం లో టీడీపీ జెండా ఎగర వేస్తాం అని వారు తెలియజేస్తూ జై తెలుగుదేశం,జై చంద్ర బాబు,జై లోకేష్,జై చమర్తి అంటూ. పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి ముఖ్య నాయకులు, కార్యకర్తలు,తెలుగు తమ్ముళ్లు మరియు మహిళలు పాల్గొన్నారు.

## శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయంలో వినాయక చవితి కరపత్రాల పంపిణీ

**ఉదయం న్యూస్ చాగలమర్రి**



చాగలమర్రి గ్రామంలో శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవి ఆలయంలో వినాయక చవితి పండుగ కరపత్రాలు శ్రీ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు మదళ్ళపల్లె లక్ష్మీనారాయణ మరియు యువజన సంఘం అధ్యక్షుడు తొమ్మనూరు వినోద్ కుమార్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మదళ్ళపల్లె లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఈ సంవత్సరం వినాయక చవితి పండుగ 5 రోజులు రావడంతో పూజలు పుష్కలంగా చేసి శ్రీ వాసవి యువజన సంఘం ఆధ్వర్యములో వినాయక చవితికి వినాయకుడికి విశేష పూజలు జరిపించాలని ఆయన కోరారు.అదే విధంగా శ్రీ వాసవి యువజన సంఘం అధ్యక్షుడు తొమ్మంద్రు వినోద్ కుమార్ మాట్లాడుతూ వినాయకచవితి పండుగకు ప్రతి ఒక్క కమిటీ సభ్యులు తప్పకుండా హాజరు కావాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు మదళ్ళపల్లె లక్ష్మీనారాయణ , ధర్మకర్త వంకదార లక్ష్మణ బాబు , ఉపాధ్యక్షులు కృష్ణం శివ ప్రసాద్ , తొమంద్రు మల్లికార్జున , కార్యదర్శి కూరపాటి రామకృష్ణ వర ప్రసాద్ ,సహాయ కార్యదర్శులు బచ్చు సుబ్రమణ్యం , మాలేపటి వెంకటేశ్వర బాబు, ముడియం జ్వాలా నరసింహులు , కోశాధికారి తొమ్మంద్రు నాగేంద్ర గుప్తా , సహాయ కోశాధికారులు సుంకు జగదీష్ కుమార్ ,
బచ్చు శ్రీనివాసులు ,కమిటీ సభ్యులు , శ్రీ వాసవి యువజన సంఘం అధ్యక్షుడు తొమ్మంద్రు వినోద్ కుమార్ , ఉపాధ్యక్షులు
కామిశెట్టి మధుసూధన్ రావు , బచ్చు సుగుణాకర్ , కార్యదర్శి బింగుమల్ల హరికృష్ణ , ఉప కార్యదర్శులు వల్లంకొండు సాయి సుదర్శన్ రావు , వందవాసి శివసుబ్బ చక్రధర్ , తలుపుల సునీల్ కుమార్ , కోశాధికారి లింగం రంగనాథ్ , ఉప కోశాధికారి కామిశెట్టి సుబ్రమణ్యం , కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ఈ రోజు గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ను మర్యాదపూర్వకంగా కలిసిన



**ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ**

ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ఈ సందర్భంగా ఆళ్ళగడ్డ నియోజకవర్గం లో రోడ్లు, డ్రైనేజీ లకు సంబంధించిన పలు అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు మంజూరు చేయాలని అలాగే:నియోజకవర్గంలో రైతుల సమస్యలు పరిష్కారం చూపాలని కోరిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ:

## చదువులోనే కాదు.... ప్రతిభ క్రీడల్లోనూ ప్రతిభ.... చాటుతున్న బాలికల పాఠశాల విద్యార్థినిలు.



**బ్రహ్మం గారి మఠం ఉదయం ప్రతినిధి**

మండల కేంద్రమైన బ్రహ్మంగారిమఠం లోని జిల్లా పరిషత్ గోవిందమాంబ బాలికోన్నత పాఠశాల నందు విద్యార్థులు చదువులోనే కాకుండా క్రీడాల్లో ప్రతిభ చాటుతున్నారు.ఆంధ్రప్రదేశ్ లోని జంప్ రోప్ పోటీ లు నెల్లూరు జిల్లాలో ని కావలిలో నిర్వహించడం జరిగింది. అందులో మా పాఠశాల విద్యార్థులు %ఎ% జస్సి గోల్డ్, సిల్వర్ మెడల్స్ మరియు %B% నాగ శ్వేత సిల్వర్ మెడల్, p ఉమా మహేశ్వరీ సిల్వర్ మెడల్ సాధించడం జరిగింది అంతే కాకుండా ఆంధ్రప్రదేశ్ లోని 3వ లగోరి రాష్ట్రస్థాయి పోటీలు కడప జిల్లాలోని మైదుకూరులో నిర్వహించిన పోటిల్లో అక్కడ మా స్కూల్ విద్యార్థులు ప్రతిభ చాటి రెండవ స్థానం సిల్వర్ మెడల్ సాధించడమైనది. ఆటల పోటీలకు వెళ్లేందుకు ప్రోత్సహించిన హెచ్ఎం O లక్ష్మణ స్వామి రెడ్డి, తెలుగు ఉపాధ్యాయులు ఎల్ కొండారెడ్డి,పిడి పుష్పలత, విజయలక్ష్మి, ఎలిజిబెత్ రాణి, కమల్ బి, సంధ్యారాణి, కే సుమతి, కే పరిమిల, కళాభారతి, చెన్నమ్మ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులను ప్రోత్సహించి అభినందించారు

## ఎస్సీ వర్గీకరణ వల్ల మాలలకు తీవ్ర అన్యాయం

**న్యూఢిల్లీ, ఉదయం న్యూస్, ఆగస్టు 21 :**



గురువారం న్యూఢిల్లీలోని కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ఆఫీసులో మాల మహానాడు జాతీయ మరియు రాష్ట్ర కమిటీలు కలసి ఎస్సి వర్గీకరణ పై రెండు తెలుగు రాష్ట్రాల్లో తెచ్చిన ఆర్డినెన్స్ వల్ల (ఎస్సీ మాల) మా వాళ్లకు తీవ్ర అన్యాయం జరుగుతుందని జాతీయ అధ్యక్షులు గోళ్ళ అరుణ్ కుమార్ నేతృత్వంలో కేంద్రమంత్రి పెమ్మ సాని చంద్రశేఖర్ ని కలిసి మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా అరుణ్ కుమార్ మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్లో 2011 జనాభా లెక్కల ఆధారంగా తెలుగుదేశం ప్రభుత్వం తెచ్చిన ఎస్సీ వర్గీకరణ పై ఆర్డినెన్స్ వల్ల మాలలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని సుమారు 80 లక్షలకు పై కలిగిన మాలలు అన్ని రంగాలలో యువతకు ఉద్యోగస్తులకు, విద్యార్థులకు అన్యాయం చేసే కుట్ర నడుస్తుందని దీనిపై ప్రభుత్వం పునరాలోచించాలని వారు కోరారు. అలాగే రాష్ట్రంలో, దేశంలో ఎస్సీలకు సంబంధించిన రిజర్వేషన్లు ఉన్న15%నుండీ 20%వరకు పెంచాలని, ప్రైవేట్ రంగాల్లో రిజర్వేషన్లు కల్పించాలని, అలాగే రాష్ట్రంలో జరుగుతున్న దళితులపై జరుగుతున్న దాడులు అరికట్టటానికి ఎస్సీ ఎస్టీ చట్టాన్ని బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, ప్రధానంగా ఎస్సీ వర్గీకరణ విషయంలో ప్రభుత్వం మరోసారి పునరాలోచించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయనను కలిసిన వారిలో మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ గోదా జాన్ పాల్, తెలంగాణ అధ్యక్షులు పసుల రామ్మూర్తి, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వెంటపల్లి జాన్ మార్క్, రాష్ట్ర ఉపాధ్యక్షులు గోగులమూడి రాజు, పల్నాడు జిల్లా సోషల్ మీడియా ఇంచార్జ్ గోదా బాల, కీర్తి పాటి వెంకటేశ్వర్లు, పెనుమాల రమేష్, వెంకటేశ్వర్లు, గోదా స్టీవెన్, జంగా సీతయ్య, పగిడిపల్లి విజయ్, నేలపాటి నాగేశ్వరావు, గోదా నీలంబరం, జెర్రీపోతు లోకేష్ తదితరులు వున్నారు.

## అంగన్వాడీలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను వర్తింపచేయాలి

**కనీస వేతనం 26000 మంజూరు చేయాలి.**

**తుగ్గలి:ఉదయం న్యూస్:**




అంగన్వాడీల సమస్యలను కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు పరిష్కరించాలని గురువారం రోజున మండల కేంద్రమైన తుగ్గలి నందు అంగన్వాడి,ఆయా లు స్థానిక తహసిల్దార్ కార్యాలయం ఎదుట ఏపీ అంగన్వాడి వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో ధర్నాను నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడిలకు కనీస వేతనం 26 వేలుకు పెంచి, ప్రభుత్వ సంక్షేమ పథకాలను అమలు చేయాలని వారు తెలియజేశారు. అదేవిధంగా ఫేస్ యాప్ లను రద్దుచేసి, పని భారాన్ని తగ్గించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.ప్రధానమంత్రి మాతృ వందనం పథకాన్ని అంగన్వాడీలకు అప్పగించరాదని వారు తెలియజేశారు. ఎన్నికలలో కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను నెరవేర్చి అంగన్వాడీల సమస్యలను పరిష్కరించాలని వారు తుగ్గలి తహసిల్దార్ రవి కు వినతిపత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి శ్రీరాములు, సిఐటియు నాయకులు రంగస్వామి, తుగ్గలి మండల అంగన్వాడీలు, మరియు ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ ఉత్సవాలకు పోలీస్ అనుమతి తప్పనిసరి




**కారంపూడి సీఐ టీవీ. శ్రీనివాసరావు వెల్లడి**

**కారంపూడి, ఉదయం న్యూస్, ఆగస్టు 21 :**

ఈ నెల 27 న వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా మండపాల వద్ద ఏర్పాటు చేసే వినాయక విగ్రహాలకు నిర్వాహకులు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని కారంపూడి సర్కిల్ సీఐ టీవీ. శ్రీనివాసరావు తెలిపారు. గురువారం కారంపూడి సర్కిల్ సీఐ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కారంపూడి సర్కిల్ పరిధిలోని కారంపూడి, దుర్గి, రెంటచింతల మండల పరిధిలో ఏర్పాటు చేయనున్న వినాయక విగ్రహాల మండపాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసే నిర్వాహకులు విద్యుత్, పంచాయితీ,అగ్నిమాపక శాఖల అనుమతి తప్పసరిగా తీసుకోవాలన్నారు. వినాయక మండపాలు, నిమజ్జన ఊరేగింపులో డీజేలకు అనుమతి లేదన్నారు. విగ్రహాలు ఏర్పాటు చేసే ప్రతి ఒక్కరు తప్పనిసరిగా ప్రభుత్వ అనుమతులను తీసుకోవాలని కోరారు. విగ్రహం ఏర్పాటుకు అనుమతి కు మీసేవ ద్వారా లేదా పోలీస్ స్టేషన్ లో తీసుకోవాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో సీఐతోపాటు ఎస్సై వాసు పాల్గొన్నారు.

## విభజన హామీలు అమలుపరచాలి

**కడప (బ్రహ్మంగారిమఠం) ఉదయం ప్రతినిధి**






కడప నగరంలో రవీంద్ర నగర్ లో జరిగిన రెవల్యూషనరీ మార్క్సిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర సదస్సు కు ముఖ్య అతిథి గా వచ్చినటువంటి %RMPI% జాతీయ కన్వీనర్ గంగాధరన్ మాట్లాడుతూ దేశంలో ఎన్డిఎ కూటమి అధకారంలోకి వచ్చి సంవత్సరం అవుతున్న ఇంత వరకు ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా ప్రజా ఉద్యమాలను అణచివేస్తూ, రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించకుండా రైతులను ముంచే ప్రభుత్వాన్ని గద్దె దించవాల్సిన అవశ్యకత ఎంతైనా ఉంది
అని ఈ సందర్భంగా ఆయన తెలిపారు అలాగే దేశ వ్యాప్తంగా అనేక కుంభకోణాలు వెలుగు లోకి వస్తె కేవలం ప్రతిపక్షాల మిద రుద్దడం ఏమాత్రం సబబు కాదని వారు ఈ సందర్భంగా ఆవేదన వ్యక్తం చేశారు దేశంలోని గవర్నమెంట్ కు సంబదించిన రైల్వే, పోర్ట్, ఎయిర్ పోర్ట్, విశాఖ ఉక్కు వంటి అనేక పరిశ్రమలు అంబానీ ఆదానికి కట్ట పెడుతూ ప్రజా ధనాన్ని వాళ్ళ జేబుల్లోకి వెల్లెల జీవో లు తెస్తూ దేశ ఆర్థిక పరిస్థితి దివాలా తీసే సంస్కరణలు తెస్తూ ఉంటే చూస్తూ ఊరుకోము అని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విడిపోయి దాదాపు 15 సంవత్సరాలు కావస్తున్న ఇంతవరకు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా ప్రజలను మభ్యపెడుతన్నారు అని వారు అన్నారు. ఆనాడు అప్పటి రాజ్యసభ సభ్యుడు మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు గారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి పార్లమెంట్ సాక్షిగా 10 సంవత్సరాలు కాదు 15 సంవత్సరాలు ప్రత్యేక హోదా కావాలని అడిగిన బిజెపి ప్రభుత్వం ఈరోజు అధికారంలోకి వచ్చాక నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రత్యేక హోదా మేము ఏనాడ ఇస్తామని చెప్పలేదు అని మాట మార్చడం ఏ మాత్రం సబబు కాదని ప్రత్యేక హోదా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కచ్చితంగా ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారు హెచ్చరించారు ఎందుకంటే ఈరోజు ఆంధ్ర రాష్ట్రం విడిపోయిన తర్వాత ఆర్థిక వనరుగా ఉన్నటువంటి ఉమ్మడి రాజధాని అయితే నేమి ఇంకా ఎన్నో పరిశ్రమలు ఈ రాష్ట్రం నుండి తరలిపోయాక ఈ రాష్ట్ర ప్రజలకు ఆదాయం లేఖ చాలా ఇబ్బందులు పడుతున్నారు అని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారంలోకి వచ్చిన వెంటనే స్మార్ట్ మీటర్ల పేరుతో ప్రజలపై విద్యుత్ భారాన్ని పెంచుతు , అలాగే డీఎస్సీలో అవకతవకలు జరిగిన ఏమాత్రం చలనం లేకుండా. కేంద్రంలో ఉపరాష్ట్రపతి ఎన్నికల కోసం ఎన్డీఏ,ఇండియా కూటమి లో రెండు పోటీ పడుతున్నాయి ఎన్ డి ఎ అభ్యర్థిగా ఉన్నటువంటి అతను ఆర్ఎస్ఎస్ విధానాలను అమలు చేయడం కోసమే కేంద్రంలో ఉన్నటువంటి బిజెపి ప్రయత్నం చేస్తుంది .ఇండియా కూటమి అభ్యర్థిని ప్రకటించింది ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్ లో ఉన్నటువంటి ఎంపీలు రాజ్యసభ సభ్యులు ఆంధ్రప్రదేశ్ విభజన హామీల దృష్టిలో పెట్టుకొని ఇప్పటికైనా ఓటు వేసే విధంగా ఆలోచించేయాలని ఎంపీలకు ఎమ్మెల్యేలకు విజ్ఞప్తి తెలుపుతున్నాము లేదంటే రాబోయే రోజుల్లో ఆర్ఎంపిఐ పార్టీ నిరంతరాయంగా ప్రజా పోరాటాలు నిర్వహించి విభజన హామీలు కడప ఉక్కు పరిశ్రమ తదితర అంశాల కోసం పోరాటాలను నిర్వహిస్తామని ఈ సందర్భంగా హెచ్చరిస్తున్నాం ఈ కార్యక్రమంలో తమిళనాడు, ఏపీ రాష్ట్ర కార్యదర్శిలు వెంకటేశన్,రమణయ్య, రాష్ట్రదర్శి కార్యవర్గ సభ్యులు అబ్దుల్ ఆలం,నాగరాజు,లెనిన్, కమిటి సభ్యులు శేషు,ప్రతిభ,చలపతి,గంగమ్మ,హిరణ్య తదితరులు పాల్గొన్నారు.

## క్రాంతి మండల సమైక్య ఆధ్వర్యంలో ఎంపీడీవో ఆఫీస్ ముట్టడి



**వికలాంగుల పింఛన్లు పాయె రీ వెరిఫికేషన్ పేరుతో నిజమైన వికలాంగులకు అన్యాయం**

**వికలాంగుల పింఛన్లు తొలగింపు అన్యాయం... తొలగించిన పింఛన్లను వెంటనే పునరుద్ధరించాలి**

**ఉదయం న్యూస్ : దేవనకొండ ఆగస్టు 21**

నూటికి నూరు శాతం వికలాత్వమున్న వికలాంగులకు సదరన్ డాక్టర్ ల నిర్లక్ష్యం,వికలాంగుల పట్ల ప్రభుత్వ వైఖరితో పింఛన్లు కోల్పోయామని అన్యాయంగా అక్రమంగా మా పింఛన్లు తొలగింపు ను వెంటనే ఆపాలని అర్హులైన వారందరికీ పింఛన్లు ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బి. వీరశేఖర్, ఏఐటీయూసీ జిల్లా నాయకులు ఎం నరసరావు, మండల సమైక సెక్రటరీ ఉరుకుందమ్మా,క్రాంతి మండల సమైక్య సభ్యులు ధోని బజారి, ఎలేశ్వర, ఆనందు, రంగమ్మ, రాఘవేంద్ర,వీరేష్, మల్లికార్జున, సుంకన్న, నాగరాజు, ఈరన్న, వీరేషు, వడ్డే సురేష్, పత్తికొండ శ్రీనివాసులు, లు డిమాండ్ చేశారు..

గురువారం నాడు స్థానిక ఎంపీడీవో కార్యాలయం ముందు వికలాంగుల పింఛను తొలగింపుకు నిరసనగా వికలాంగుల సంఘం నాయకులు ధోని అధ్యక్షతన ధర్నాకార్యక్రమాన్నినిర్వహించారు .ఈ సందర్భంగా వీరశేఖర్, నరసరావు మాట్లాడుతూ వికలాంగుల పింఛన్ తొలగింపు దుర్మార్గమైన చర్య అని పేర్కొన్నారు కళ్ళముందు నూటికి నూరు శాతం వికలాత్వం కనబడుతున్న దాన్ని చాలా నిర్లక్ష్యంగా 40%ఁ%45% గా పేర్కొన్నడం దారుణమని విమర్శించారు నడవలేని స్థితిలో ఉన్నటువంటి వికలాంగులు మరియు పుట్టుకతోనే మూగ చెవిటి అదేవిధంగా కళ్ళు కనపడని వారికి కూడా సదరన్ క్యాంపులో వికలత్వం ను తక్కువ చేసి చూపి వారి పింఛన్లు తొలగింపు చేస్తున్నారని ఇది దుర్మార్గమైన చర్యని వారి విమర్శించారు ప్రభుత్వం పింఛన్ల తగ్గింపును గొప్ప కార్యక్రమంగా భావించి సచివాలయ సిబ్బంది మరియు, డాక్టర్లతోనా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని ప్రభుత్వం ఒకసారి వికలాంగుల పట్ల మానవత్వంతో ఆలోచన చేయాలని విజ్ఞప్తి చేశారు వికలాంగులకు పింఛన్ వస్తుందని వారు గౌరవంగా సమాజంలో బతుకుతున్నారని పింఛన్లు రాకుంటే వారి భవిష్యత్తు అగమ్య గోచరమైపోతుందని ఫుట్ పాతులు మీదికి, రైల్వే స్టేషన్, బస్టాండ్ దగ్గరకి వెళ్ళిపోతుందని విమర్శించారు. అనర్హులకు పింఛన్ తొలగింపు సబబే అని అదే ఇదే సందర్భంలో వంద శాతం ఉన్న వారికి తొలగింపు ఏ మేరకు కరెక్ట్ అని ప్రభుత్వం మరియు అధికారులు తెలపాలని వారు డిమాండ్ చేశారు .కార్పొరేట్ సంస్థలకు వేలకు వేల కోట్ల రూపాయలు సబ్సిడీలు, మరియు రుణమాఫీ చేసే ప్రభుత్వాలు వికలాంగులకు ఇచ్చే డబ్బులు దగ్గర కక్కుర్తి పడడం మంచిది కాదని పేర్కొన్నారు అన్యాయంగా అర్హులైన వికలాంగులకు పింఛన్లు తొలగిస్తే ఎంపీడీవో కార్యాలయం ముందే ఆందోళన నిర్వహిస్తామని వారు హెచ్చరించారు అనంతరం ఎంపీడీవో కార్యాలయం పంచాయతీరాజ్ ఏఈ ,మరియు జూనియర్ అసిస్టెంట్లు వినతి పత్రాలను అందజేశారు ప్రభుత్వం రీ వెరిఫికేషన్కు అనుమతులు ఇచ్చిందని సచివాలయంలో సంబంధిత పత్రాలు అందజేస్తే అందరికీ న్యాయం జరిగే అవకాశం ఉందని తెలిపారు సచివాలయ సిబ్బందికి ఇప్పటికే తగు సూచనలు చేశామని ఎవరైనా సచివాలయ సిబ్బంది నిబంధనలు విరుద్ధంగా ప్రవర్తిస్తే ఎంపీడీవో గారికి ఫిర్యాదు చేయాలని వారు తెలిపారు అందరికీ న్యాయం జరిగే వరకూ మా వంతుగా కృషి చేస్తామని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల ఉపాధ్యక్షులు యూసుఫ్ భాష వికలాంగుల నాయకులు ......... పాల్గొన్నారు

## సమతా సైనిక్ దళ్ ఆధ్వర్యంలో రాజు కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

**ఆత్మకూరు ఉదయం న్యూస్ ప్రతినిధి**




సమతాసైనిక్ సమతా సైనిక్ దళ్ఆధ్వర్యంలో,ఎంలింగాపురం గ్రామానికి చెందిన చిమ్మె అక్కిరాజు తరపున, ఎదురుపాడు గ్రామానికి చెందిన పైడిమాను రాజు కుటుంబానికి 15016 రూపాయలు ఆర్థిక సహాయం చేసి ఆదుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సమతా సైనిక దళ్నంద్యాలజిల్లాఉపాధ్యక్షుడుసగినాల సురేష్, కొత్తపల్లి మండలం అధ్యక్షుడు నేరేడు పుల్లయ్య, న్యాయ సలహాదారుడు, న్యాయవాది వాడాల రవికుమార్ మరియు గ్రామస్తులు పాల్గొనడం జరిగింది. ఆర్థిక సహాయం చేసిన చిమ్మె అక్కిరాజు గారికి రాజు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# సీఎం గ్రీన్ ఛానల్ ఏమైంది!

అసెంబ్లీ సాక్షిగా మాట్లాడిన సీఎం, డిప్యూటీ సీఎం మాటలు ఉట్టివేనా

మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు

సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్



చెప్పుడు ఘనం చేసుడు సున్నా

దుస్తులు లేక హాస్టల్ విద్యార్తులు అవస్తలు

విద్యా సంవత్సరం ప్రారంభం నుండి అందని దుస్తులు.విద్యార్థుల కు 6 నెలల నుండి వచ్చే మెస్ ఛార్జ్, కాస్మోటిక్ ఛార్జ్ లు వెంటనే చెల్లించాలిహాస్టల్ విద్యార్థు లకు ఇచ్చే ప్యాకెట్ మని రెండు సంవత్సరాల నుండి పెండింగ్,హాస్టల్ లలో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల 8 నెలల జీతాలు పెండింగ్ పై మండిపడ్డ హరీష్ రావు.

హాస్టల్ లకు చెడ్డ పేరు తెవొద్దు నేను హాస్టల్స్ ను సందర్శిస్తా విద్యార్థుల తో కలిసి భోజనం చేస్తా.హాస్టల్ లలో పాముల, తేల్లు, ఎలుకలు లేకుండా చర్యలు చేపట్టాలిహాస్టల్ లలో సమస్యలు మౌలిక సదుపాయాలు పై ప్రభుత్వం కు ప్రతిపాదనలు పంపండి.

వసతి గృహ విద్యార్థుల ను కన్న పిల్లలు గా చూసుకోవాలిబాధ్యతయుతంగా హాస్టల్స్ నిర్వహణ చూసుకోవాలిహాస్టల్ లలో విద్యార్థుల సంఖ్య పెంచేందుకు కృషి చేయాలి.వసతి గృహాల సలహా సంఘం సమావేశం లో మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు.వసతి గృహ విద్యార్థులను మన కన్నా పిల్లలు గా చూసుకోవాలని, ప్రభుత్వం దృష్టి కి హాస్టల్ లలో సమస్యల పరిష్కారం కు కృషి చేస్తానని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. సిద్దిపేట ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో వసతి గృహాల సలహా సంఘం సమావేశం లో పాల్గొన్నారు.

ఈ సందర్బంగా సిద్దిపేట నియోజకవర్గ స్థాయి ఎస్సి, ఎస్టీ, బిసి పాఠశాల ల అనుబంధ హస్థల్స్, కళాశాల ల అనుబంధ హాస్టల్స్ పని తీరు పై హాస్టల్స్ వారీగా సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

గ్రీన్ ఛానల్ ఏమైంది అసెంబ్లీ సాక్షి గా సీఎం, డిప్యూటీ సీఎం మాటలు ఉట్టివేనా

చెప్పుడు ఘనం ఉంది చేసుడు శూన్యం, ప్రభుత్వం పై మండి పడ్డ హరీష్ రావు.

హాస్టల్స్ లలో ఉండే విద్యార్థుల పేద విద్యార్థులని వారిని మన కన్నా పిల్లలు గా చూసుకోవాలని గత ప్రభుత్వం లో సంక్షేమ హస్థల్స్ అంటే నమ్మకం ఉండే కానీ ఈ ప్రభుత్వం లో సంక్షోభ హాస్టల్స్ గా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. సీఎం గ్రీన్ ఛానల్ ఏమైందిని అసెంబ్లీ సాక్షిగా మాట్లాడిన సీఎం రేవంత్, డిప్యూటీ సీఎం భట్టి మాటలు ఉట్టివేనా అని ఏద్దేవా చేశారు. చెప్పుడు ఘనం..చేసుడు శూన్యమని విద్యాసంవత్సరం ప్రారంభం నుండి దుస్తులు లేక హాస్టల్ విద్యార్తులు అవస్తలు పడుతున్నారని, విద్యార్థుల కు 6 నెలల నుండి వచ్చే మెస్ ఛార్జ్, కాస్మోటిక్ ఛార్జ్ లు రావడం లేదని ముఖ్యమంత్రి కి హాస్టల్ విద్యార్థుల అవస్థలు కనపడం లేదా. స్టూడెంట్ మేనేజ్మెంట్ హాస్టల్ విద్యార్థు లకు ఇచ్చే రూ. 500 ప్యాకెట్ మని రెండు సంవత్సరాల నుండి పెండింగ్ లో ఉన్నాయని. హాస్టల్ లలో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల 8 నెలల జీతాలు పెండింగ్ పై మండిపడ్డారు. వెంటనే విద్యార్థుల కు మెస్ ఛార్జ్ లు, కాస్మోటిక్ ఛార్జ్ లు చెల్లించాలని డిమాండ్ చేసారు. విద్యా సంవత్సరం ప్రారంభం నుండి నేటికి విద్యార్థుల కు ఇచ్చే బ్లాంకెట్స్, మంకి క్యాప్స్, స్వేటర్స్, రెండు జతల షూ స్, సాక్స్ లు నేటి ఇవ్వక పోవడం హాస్టల్ పిల్లల పై ప్రభుత్వం కు ఉన్న చిన్న చూపుకు నిదర్శనమన్నారు.. వేంటనే షూస్, బ్లాకేంట్స్ అందించాలని చెప్పారు.

హాస్టల్స్ కి చెడ్డ పేరు తెవొద్దు?

నేను హాస్టల్స్ ను సందర్శిస్తా విద్యార్థుల తో కలసి భోజనం చేస్తా

ప్రభుత్వ హాస్టల్స్లో ఉంటున్న ప్రతి విద్యార్ధి ఆరోగ్యంగా ఉండాలి. అందుకు అనుగుణంగా ప్రతి హాస్టల్లో నాణ్యమైన ఆహారం అందించాలన్నారు.రోజువారీగా మెనూ ప్రకారం భోజనం అందించాలి. హాస్టల్లో పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలి. మరుగుదొడ్లు, స్నానాల గదులు ప్రతిరోజూ శుభ్రంగా ఉంచాలి. విద్యార్థుల ఆరోగ్యంపై ప్రభావం పడకుండా చూడాలి. శుభ్రత పాటించకపోవడం వల్ల ఫుడ్ పాయిజన్ అయ్యి విద్యార్థులు అస్వస్థకు గురైన సంఘటనలు ప్రతి రోజు జరుగుతున్నందున అలాంటి పరిస్థితులు రాకుండా చూసుకోవాలన్నారు. హాస్టల్స్ కి చెడ్డ పేరు తెవొద్దని నేను హాస్టల్స్ ని సందర్శించి, విద్యార్థుల తో కలసి భోజనం చేస్తానన్నారు. హాస్టల్స్ లలో సమస్యలు, మౌలిక సదుపాయాలపై ప్రతి పాదనలు ప్రభుత్వానికి పంపాలని చెప్పారు. నియోజకవర్గం లో అన్ని హాస్టల్స్ విద్యాధికారులు, ఎమ్మార్వో లు ప్రత్యేక ద్రుష్టి సారించాలని చెప్పారు అద్దె భవనాలు ఉండే హాస్టల్స్ లలో అద్దె కట్టక నెలలు గడుస్తున్నాయని నా వంతుగా ప్రభుత్వం ద్రుష్టి కి తీసుకెళ్తాని, కొన్ని హాస్టల్స్ లలో మరామ్మతులు చేపట్టెందుకు జిల్లా కలెక్టర్ కు నివేదిక ఇవ్వాలని కోరారు. అందరి సమన్వయం తో హాస్టల్స్ ను కాపాడేందుకు, విద్యార్తులకి ఇబ్బందులు రాకుండా కృషి చేద్దామని చెప్పారు. ఈ సమావేశం లో మండల విద్యాధికారులు, ఎంపీడీఓ లు, ఎమ్మార్వో లు, సంక్షేమ శాఖ అధికారులు, వార్డెన్ లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సహాయ న్యాయవాది వెల్లాల జ్యాలా నరసింహ శర్మ తల్లి...

శ్రీమతి వెల్లాల శారదమ్మ (78) మృతికి రెడ్యం సంతాపం.

మైదుకూరు (బ్రహ్మంగారిమఠం) ఉదయం ప్రతినిధి



మైదుకూరు పట్టణానికి చెందిన నా చిరుకాల మిత్రుడు ప్రభుత్వ సహాయ న్యాయవాది వెల్లాల నరసింహ శర్మ తల్లి శ్రీమతి వెల్లాల శారదమ్మ అనారోగ్యంతో గురువారం ఉదయం మృతి చెందారు. వైయస్సార్ సిపీ రాష్ట్ర కార్యదర్శి రెద్యం వెంకటసుబ్బారెడ్డి మైదుకూరు లోని వారి స్వగృహంలో శ్రీమతి వెల్లాల శారదమ్మ మృతదేహంపై పూలమాలవేసి ఘన నివాళి అర్పించి తీవ్ర సంతాపం వ్యక్తపరిచారు. వారి కుమారుడు జ్యాలా మరియు కుటుంబ సభ్యులను పరామర్శించి, ఓదార్చి ధైర్యం చెప్పారు. మంచి మనిషి శారదమ్మ మృతి అత్యంత బాధాకరమని రెద్యం ఆవేదన చెందారు. కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కుటుంబానికి ధైర్యాన్ని, స్తైర్యాన్ని, మనోనిబ్బరాన్ని ఇవ్వాలని రెద్యం ప్రార్ధించారు.

# వినాయక చవితి మండపాల ఏర్పాటుకు పోలీసుల అనుమతులు తప్పనిసరి

తుగ్గలి,జొన్నగిరి,మద్దికేర ఎస్సైలు బాల నరసింహులు,మల్లికార్జున, విజయ్ కుమార్ నాయక్.

తుగ్గలి/మద్దికేర:ఉదయం న్యూస్:



తుగ్గలి,మద్దికేర మండలాల పరిధిలోని గల గ్రామాల్లోని ప్రజలందరూ వినాయక మండపాల ఏర్పాటుకు పోలీసుల అనుమతి తప్పకుండా తీసుకోవాలని తుగ్గలి,జొన్నగిరి, మద్దికేర ఎస్సైలు బాల నరసింహులు, మల్లికార్జున,విజయ్ కుమార్ నాయక్ లు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎస్.ఐలు వారి స్టేషన్ నందు మాట్లాడుతూ ఈ నెల 27వ తారీఖున వినాయక చవితి పండుగ సందర్భంగా గ్రామాలలో వినాయక విగ్రహాలు పెట్టి మండపాలు ఏర్పాటు చేసేవారు ముందస్తుగా ఆంధ్రప్రదేశ్ పోలీసు వెబ్ సైట్ గణేష్ఉత్సవ్.నెట్ లో పూర్తి వివరాలు నమోదు చేసుకున్న తరువాత పోలీసు వారు పరిశీలించి అనుమతులు మంజూరు చేస్తారని వారు తెలియజేశారు.పోలీసులు అనుమతి ఇచ్చిన తరువాత విగ్రహ కమిటీ వారు ఆన్లైన్ నందు క్యూఆర్ కోడ్ ప్రింట్ తీసుకొని గణేష్ మండపాల దగ్గర కనపడేటట్లు లామినేషన్ చేసి ఉంచవలెనని,పోలీస్ వారు సందర్శించి ఆన్లైన్ నందు స్కాన్ చేసి ఫొటోస్ ఆన్లైన్ నందు పొందపరుస్తారని వారు తెలియజేశారు. ఈ వినాయక విగ్రహాలు ఏర్పాటకు ఎటువంటి రుసుము అవసరం లేదని వారు తెలియజేశారు.వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేసే నిర్వాహకులు ఈ నిబంధనలను తప్పకుండా పాటించాలని వారు తెలియజేశారు.వినాయక ఉత్సవాల నందు ఎటువంటి డీజే లకు అనుమతి లేదని,ప్రతి మండపం దగ్గర సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, వినాయక మండపాలు దగ్గర ఎలక్ట్రికల్ షార్ట్ సర్క్యూట్ జరగకుండా పలు జాగ్రత్తలు తీసుకోవాలని,వినాయక మండపాలు రోడ్డుకు అడ్డంగా ప్రజలకు ఇబ్బంది కలిగే విధంగా ఏర్పాటు చెయ్యరాదని,ప్రతి విగ్రహం దగ్గర రోజు 24ఐ7 ఎవరో ఒకరు బాధ్యత కలిగిన వ్యక్తి ఉండేలా కమిటీ సభ్యులు చూసుకోవాలని,పోలీస్ వారు,వినాయక కమిటీ వారు నిర్ణయించిన రూట్ నందు మాత్రమే ఊరేగింపుగా తీసుకొని వెళ్ళాలని,నిమ్మజ్జనం జరుగు ప్రదేశలలో చిన్నపిల్లలు,మహిళలు మరియు వృద్దులు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని,నిమజ్జనం రోజున మధ్యాహ్నం 1 గంటలకు విగ్రహాలను కదిలించి సాయంత్రం 6 గంటల లోపు నిమజ్జనం పూర్తి చేయాలని,ఎటువంటి గొడవలు,అల్లర్లు జరగకుండా విగ్రహ కమిటీ వారు జాగ్రత్తగా చూసుకోవాలని, మండపం వద్ద కానీ,ఊరేగింపు సమయంలో కానీ ఎవరైనా వ్యక్తులు శాంతి భద్రతలకు భంగం కలిగించిన,చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడిన అంటువంటి వారిపైన చట్ట పరమైన చర్యలు తీసుకోనుబడతాయని వారు తెలియజేశారు. వినాయక నిమజ్జనం రోజున ప్రజలు,కమిటీ నిర్వాహకులు అందరూ పోలీసులకు సహకరించి నిమజ్జనంలో ఎలాంటి గొడవలు లేకుండా ప్రశాంతంగా ప్రజలు జరుపుకోవాలని తుగ్గలి,జొన్నగిరి, మద్దికేర ఎస్సైలు బాల నరసింహులు,మల్లికార్జున,విజయ్ కుమార్ నాయక్ లు తెలియజేశారు

.ఈ కార్యక్రమంలో తుగ్గలి,జొన్నగిరి,మద్దికేర పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 30 రోజులు జైల్లో ఉంటే పదవి ఊడినట్టే?

పీఎం, సీఎం, కేంద్ర, రాష్ట్ర మంత్రులకు ఇదే రూల్.!

న్యూఢిల్లీ, ఉదయం న్యూస్




మూడు కీలక బిల్లులు లోక్?సభలో ప్రవేశపెట్టిన అమిత్ షాతీవ్రంగా వ్యతిరేకించిన ప్రతిపక్షాల ఎంపీలు.

బిల్లు కాపీలు చించి అమిత్ షాపై విసిరిన సభ్యులుఅమిత్ షా, కేసీ వేణుగోపాల్ మధ్య మాటల యుద్ధంఅధికార, ప్రతిపక్ష పార్టీ ఎంపీల తోపులాట.రాష్ట్ర ప్రభుత్వాలను కూల్చే కుట్ర అని మండిపాటు

బిల్లు రాజ్యాంగ విరుద్ధం: ప్రియాంక గాంధీ. క్లీనర్ పాలిటిక్స్ అన్న కేంద్ర ప్రభుత్వం.

నిరసనల మధ్యే 3 బిల్లులను జేపీసీకి పంపిస్తూ తీర్మానం.రాష్ట్రంలోని మంత్రి అయినా, దేశ ప్రధాని అయినా తీవ్ర నేరారోపణలతో నెలరోజులు జైల్లో ఉంటే ఆ మరుసటి రోజే గద్దె దిగేలా కేంద్ర ప్రభుత్వం మూడు కీలక బిల్లులను తీసుకొచ్చింది. ఐదేండ్లకు పైగా శిక్ష పడే నేరారోపణలతో వరుసగా 30 రోజుల పాటు జైలులో ఉన్నట్లైతే 31వ రోజు పదవి నుంచి స్వచ్ఛందంగా తప్పుకోవాల్సి ఉంటుందని బిల్లుల్లో పేర్కొంది. రాజీనామాకు నిరాకరించినా 31వ రోజు ఆటోమేటిక్?గా పదవి కోల్పోయేలా ప్రతిపాదనలు చేసింది. ఈమేరకు కేంద్రం సిద్ధం చేసిన మూడు బిల్లులను కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా లోక్?సభలో ప్రవేశపెట్టారు. ఆర్టికల్ 75 ప్రధానమంత్రి, కేంద్ర మంత్రుల నియామకం, ఆర్టికల్ 164 సీఎంలు, రాష్ట్ర మంత్రుల నియామకం లో మార్పుల కోసం 130వ రాజ్యాంగ సవరణ బిల్లును ప్రతిపాదించారు. కేంద్ర పాలిత ప్రాంతాలు, జమ్మూ కాశ్మీర్?కు కూడా ఈ నిబంధన వర్తించేలా గవర్నమెంట్ ఆఫ్ యూనియన్ టెరిటరీస్ సవరణ, బిల్లు-2025, జమ్మూ అండ్ కాశ్మీర్ రీ ఆర్గనైజేషన్ సవరణ, బిల్లు -2025ను అమిత్ షా ప్రవేశపెట్టారు. ఈ 3 బిల్లులపై లోక్?సభలో ప్రతిపక్ష నేతలు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. బిల్లు ప్రతులను చించి అమిత్ షాపైకి విసిరారు. ఈడీ, సీబీఐ వంటి దర్యాప్తు సంస్థలను ఉపయోగించి రాష్ట్ర ప్రభుత్వాలను కూల్చేందుకు కేంద్రం ఈ బిల్లు తీసుకొస్తున్నదని మండిపడ్డారు. అమిత్ షా మాట్లాడుతుండగానే. ప్రతిపక్ష, అధికార పార్టీ ఎంపీలు ఒకరిని ఒకరు తోసుకున్నారు. చివరికి 3 బిల్లులను జాయింట్ పార్లమెంటరీ కమిటీకి పంపిస్తూ చేసిన తీర్మానానికి సభ్యులు ఆమోదం తెలిపారు.

అమిత్ షా వర్సెస్ కేసీ వేణుగోపాల్.

బిల్లులు రాజ్యాంగం, సమాఖ్య వాదానికి వ్యతిరేకంగా ఉన్నట్లు ప్రతిపక్షాలు ఆరోపించాయి. బిల్లులను హడావుడిగా తీసుకొచ్చారని ఆగ్రహం వ్యక్తం చేశాయి. కొంతమంది ప్రతిపక్ష ఎంపీలు వెల్‌లోకి దూసుకెళ్లి నినాదాలు చేశారు. దీంతో అధికార, ప్రతిపక్ష పార్టీ ఎంపీల మధ్య వాగ్వాదం చోటు చేసుకున్నది. గుజరాత్ హోంమంత్రిగా ఉన్న టైమ్?లో అమిత్ షా అరెస్టయిన అంశాన్ని కాంగ్రెస్ ఎంపీ కేసీ వేణుగోపాల్ సభలో లేవనెత్తారు. దీన్ని అమిత్ షా ఖండిస్తూ, అరెస్టుకు ముందు నైతిక బాధ్యత వహిస్తూ రాజీనామా చేశానని, కోర్టు నిర్దోషిగా ప్రకటించాకే ప్రభుత్వంలో చేరానని కౌంటర్ ఇచ్చారు.

జైలు నుంచి పాలిస్తారా.. సిగ్గుచేటు: షా

బుధవారం మధ్యాహ్నం 2 గంటలకు అమిత్ షా ఈ బిల్లులను సభలో ప్రవేశపెట్టారు. దీనికి ముందు బీజేపీ 3 లైన్ విప్ జారీ చేసింది. ఎంపీలంతా సభకు హాజరుకావాలని, బిల్లులపై చర్చల్లో పాల్గొనాలని ఆదేశించింది. ఆ తర్వాత, అమిత్ షా బిల్లులు ప్రవేశపెట్టిన వెంటనే.. కాంగ్రెస్ ఎంపీలు మనీశ్ తివారి, కేసీ వేణుగోపాల్, ప్రియాంకా గాంధీ వాద్రా, ఎంఐఎం నేత అసదుద్దిన్ ఒవైసీ, టీఎంసీ ఎంపీలు వ్యతిరేకించారు. అమిత్ షా మాట్లాడుతూ..”తీవ్ర నేరారోపణలు ఎదుర్కొంటూ రాజ్యాంగబద్ధమైన పదవుల్లో కొనసాగడం సిగ్గుచేటు. వరుసగా 30 రోజుల పాటు నిర్బంధంలో ఉంటే.. 31వ రోజు అది ప్రధాని అయినా, సీఎంలైనా, కేంద్ర మంత్రులైనా పదవి కోల్పోతారు. గుజరాత్ హోంమినిస్టర్?గా తప్పుడు ఆరోపణలతో పోలీసులు నన్ను అరెస్ట్ చేశారు. అప్పుడు నేను పదవికి రాజీనామా చేశా. ఢిల్లీ మాజీ సీఎం అర్వింద్ కేజ్రీవాల్, తమిళనాడు మంత్రి వీ.సెంథిల్ బాలాజీ వంటివాళ్లు నెలల తరబడి జైల్లో ఉన్నారు. అక్కడి నుంచే పాలన సాగించారు. ఇది కరెక్ట్ కాదు. ఈ బిల్లు చట్టంగా మారితే అందరికీ వర్తిస్తుంది’ అని అమిత్ షా అన్నారు.

అధికార, ప్రతిపక్ష ఎంపీల మధ్య తోపులాట, అమిత్ షా మాట్లాడుతుండగానే ప్రతిపక్ష ఎంపీలు బిల్లు ప్రతులను చించి ఆయనపై విసిరారు. దీంతో సభలో ఉద్రిక్త పరిస్థితి ఏర్పడింది. అపోజిషన్, అధికార పార్టీ ఎంపీల మధ్య తోపులాట జరిగింది. ఒకరిపై ఒకరు తీవ్ర విమర్శలు చేసుకున్నారు. కేంద్ర మంత్రులు రవ్?నీత్ సింగ్ బిట్టు, కిరణ్ రిజిజు సహా బీజేపీ ఎంపీలు, మార్షల్స్ అమిత్ షాకు రక్షణగా నిలబడ్డారు. ఎంత రిక్వెస్ట్ చేసిన ఎంపీలు వినిపించుకోకపోవడంతో స్పీకర్ సభను వాయిదా వేశారు.

బిల్లులను జేపీసీకి పంపిస్తూ తీర్మానం.

బిల్లులను జాయింట్ పార్లమెంటరీ కమిటీకి పంపే తీర్మానానికి వాయిస్ ఓటు ద్వారా ఆమోదం లభించినట్లు అమిత్ షా తెలిపారు. కమిటీలో లోక్?సభ నుంచి 21 మంది, రాజ్యసభ నుంచి 10 మంది సభ్యులు ఉంటారు. కమిటీత తన రిపోర్టును వచ్చే వింటర్ సెషన్ ప్రారంభంలో హౌస్?కు సబ్మిట్ చేస్తుంది. నవంబర్ మూడో వారంలో పార్లమెంట్ వింటర్ సెషన్ ప్రారంభమయ్యే చాన్స్ ఉంది.

రాష్ట్ర ప్రభుత్వాలను కూల్చే కుట్ర: ప్రతిపక్షాలు,

అమిత్ షా ప్రవేశపెట్టిన 3 బిల్లులపై ప్రతిపక్షాలు తీవ్ర విమర్శలు చేశాయి. రాష్ట్ర ప్రభుత్వాలను కూల్చేందుకే బీజేపీ ఈ బిల్లులు ప్రవేశపెట్టిందని టీఎంసీ ఎంపీలు ఆరోపించారు. మోదీ, అమిత్‌షా రాష్ట్రాలను అస్థిర పర్చేందుకు సరికొత్త పన్నాగాలు పన్నుతున్నారని టీఎంసీ రాజ్యసభ ఎంపీ సాకేత్ గోఖలే విమర్శించారు. కొత్త బిల్లు సమాఖ్య, న్యాయవ్యవస్థలను తప్పించుకొని వెళ్తున్నదని టీఎంసీ ఎంపీ మహువా మొయిత్రా ఆరోపించారు. ఈ బిల్లులు దేశాన్ని పోలీస్ స్టేట్ గా మారుస్తాయని ఎంఐఎం నేత అసదుద్దిన్ ఓవైసీ మండిపడ్డారు. వామపక్ష సభ్యులు కూడా వీటిని వ్యతిరేకించారు.

బిల్లుకు మద్దతిచ్చిన శశిథరూర్.

ప్రతిపక్షాలన్నీ బిల్లును వ్యతిరేకిస్తుంటే, కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ మాత్రం మద్దతిచ్చారు. ప్రతిపక్షాల వాదనలను తప్పుబట్టారు. ఇది ఇంగిత జ్ఞానానికి సంబంధించిన విషయం. ఇందులో ఎలాంటి తప్పు కన్పించడం లేదు,కామెంట్ చేశారు.

బిల్లులో ఏముంది?

ఎన్నికైన ప్రతినిధులు ప్రజల ఆశలు, ఆకాంక్షలను ప్రతిబింబిస్తారు. వారు రాజకీయ ప్రయోజనాలకు అతీతంగా ప్రజా ప్రయోజనాలు, ప్రజా సంక్షేమం కోసం పని చేయాలి.

తీవ్రమైన నేరారోపణలు ఎదుర్కొంటున్న ప్రధాని, సీఎంలు లేదంటే మంత్రులు అరెస్ట్ అయి కస్టడీలో ఉంటే.. రాజ్యాంగ నైతికత, మంచి పాలనకు ఆటంకం ఏర్పడుతుంది. చివరికి ప్రజలకు రాజ్యాంగంపై ఉన్న నమ్మకం పోతుంది.

తీవ్ర ఆరోపణలు ఎదుర్కొనే ప్రధాని, సీఎంలు, కేంద్ర, రాష్ట్ర మంత్రులు 30 రోజులు జైల్లో ఉంటే.. 31వ రోజు పదవి కోల్పోతారు.

ఇది కన్విక్షన్ దోషిగా తీర్పు, అవసరం లేకుండా.. కేవలం చార్జెస్, అరెస్ట్ ఆధారంగా జరుగుతుంది.

కస్టడీ నుంచి విడుదలయ్యాక సదరు నేత మళ్లీ అధికారం చేపట్టేందుకు అర్హుడవుతారు.

ఆర్టికల్ 75,

ఆర్టికల్ 164లో సవరణలు చేస్తారు. ఆర్టికల్ 75 అనేది ప్రధాని, కేంద్ర మంత్రులకు వర్తిస్తుంది. ఆర్టికల్ 164 అనేది సీఎంలు, రాష్ట్ర మంత్రులకు వర్తిస్తుంది.

ఇప్పటి దాకా ఉన్న చట్టాల కంటే ఇది కఠినమైనది. ఎందుకంటే ఇప్పుడు కన్విక్షన్ తర్వాతే డిస్ క్వాలిఫికేషన్ ఉంది. తాజాగా కొత్త చట్టం అమల్లోకి వస్తే ఆరోపణలు ఎదుర్కొంటూ 30 రోజులు కస్టడీలో ఉన్నా పదవి పోతుంది.

# వాటర్ షెడ్ కమిటీ చైర్మన్గా రమణారెడ్డి ఎన్నిక .

బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి



బ్రహ్మంగారిమఠం మండలంలోని పలుగురాళ్లపల్లె నూతన వాటర్ షెడ్ చైర్మన్ గా ఉప్పతి రమణారెడ్డిని వాటర్ షెడ్ కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి మండల తెదేపా అధ్యక్షుడు చెన్నుపల్లె సుబ్బారెడ్డి,నాయకులు కానాల మల్లికార్జునరెడ్డి,ముదుమాల పోలిరెడ్డి,ఎస్ ఆర్ శ్రీనివాసులరెడ్డి తో సహా వాటర్ కమిటీ సభ్యులు,నాయకులు, కార్యకర్తలు అభిమానులు,ప్రజలు,అధికారులు తదితరులు పాల్గొన్నారు. కొత్త రమణారెడ్డి ని వాటర్షెడ్ కమిటి చైర్మన్ ఎన్నికైన అనంతరం ఆయనను పూలమాలలు వేసి దృశ్యాలతో ఘనంగా సన్మానించారు. కూడా సత్కరించారు ఆ తర్వాత వాటర్ కమిటీ చైర్మన్ కమిటీ సభ్యులు అందరూ కలిసి తెలుగు దేశం నేతలను ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా చైర్మన్ రమణారెడ్డి మాట్లాడుతూ ఈ ప్రాంతంలో జరిగే వాటర్ షెడ్ పనులను ప్రజలందరికీ అనుకూలంగా మంచిగా ఉపయోగపడే విధంగా ఏర్పాటు చేస్తానని ఆయన తెలిపారు.

# సొసైటీ చైర్మన్గా సాంబశివారెడ్డి తో ప్రమాణ స్వీకారం చేయించిన ఎమ్మెల్యే

బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి



మండల కేంద్రమైన బ్రహ్మంగారిమఠం లో ఉన్న సోమిరెడ్డి పల్లె సహకార పరపతి సంఘం (సొసైటీ) కార్యాలయం నందు లిప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం(సోమిరెడ్డి పల్లె) చైర్మన్ గా యల్లటూరు సాంబ శివా రెడ్డి గారి ప్రమాణ స్వీకార కార్యక్రమంనకు ముఖ్య అతిథిగా మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ గారు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు సోమిరెడ్డి పల్లె సహకార పరపతి సంఘం చైర్మన్గా సాంబశివారెడ్డి చేత ప్రమాణ స్వీకారం చేయించారు అలాగే సురేష్ రెడ్డి వెంకటేశ్వర్లు డైరెక్టర్ కూడా ప్రమాణస్వీకారం చేయించారు . అనంతరం శాసనసభ్యులు మాట్లాడుతూ సహకార సంఘం ధ్వారా రైతులకు ఉపయోగపడేలా ఎరువులు, మరియు అర్హులైన వారికి రుణాలు అందేజేసి రైతుల సంక్షేమానికి కృషి చెయ్యాలి అని తెలియజేసినారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారిని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చిన్న పల్లె సుబ్బారెడ్డి యువ నాయకుడు కానాల మల్లికార్జునరెడ్డి సొసైటీ చైర్మన్ సాంబశివారెడ్డి పూజా శివాలతోపాటు నేను తెలుగుదేశం పార్టీ నాయకులు ఎస్ఆర్ శ్రీనివాసులు రెడ్డి పూజా శివ మల్లేపల్లి సుధాకర్ లు కలసి ఎమ్మెల్యే గారిని గజ మాలతో ఘనంగా సత్కరించినా రు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అభిమానులు జై తెలుగుదేశం జై జై తెలుగుదేశం నినాదాలు చేశారు ఈ కార్యక్రమంలో మండలంలో నుండి పెద్ద ఎత్తున కార్యకర్తలు అభిమానులు తదితరులు తరలివచ్చారు.

# ఆలయ నిర్మాణానికి భూమిపూజ చేసిన ఎమ్మెల్యే పుట్టాసుధాకర్ యాదవ్

బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి



మండల పరిధిలోని దిర్శవంచ పంచాయతీలో చెన్నకేశవ స్వామి ఆలయ నిర్మాణానికి ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ గురువారం భూమి పూజ నిర్వహించారు.ఎమ్మెల్యే తో పాటు టిడిపి మండల అధ్యక్షులు చెన్నుపల్లి సుబ్బారెడ్డి, టిడిపి మండల నాయకులు కానాల మల్లికార్జున రెడ్డి, ఎస్ఆర్ శ్రీనివాసుల రెడ్డి,పోల్ రెడ్డి, వేల్పుల భాస్కర్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ గారికి మరియు టిడిపి మండల నాయకులకు సాలువలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో టిడిపి కార్యకర్తలు మరియు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

# ఫిరాయింపు ఎమ్మెల్యేలకు నోటీసులు జారీ చేయనున్న తెలంగాణ స్పీకర్?

హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్



ఇటీవల నెల రోజుల లోపు పార్టీ మారిన ఎమ్మెల్యేల విషయంలో స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని ఆదేశించిన సుప్రీంకోర్టు. ఈ నేపథ్యంలో అడ్వకేట్ జనరల్, న్యాయవాదుల సూచనల అనంతరం 10 మంది ఎమ్మెల్యేలకు నోటీసులు జారీ చేయాలని నిర్ణయించుకున్న స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్.

# చరిత్రకు సాక్ష్యం... ఫోటో..





## ఐ అండ్ పీఆర్ డీడీ జయమ్మ

## ప్రెస్ ఫోటో జర్నలిస్టుల అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ డే వేడుకలు

## ఏపీపీజేఏ నూతన కమిటీ ఎన్నిక

**కర్నూలు, ఆగస్టు .ఉదయం న్యూస్**

చరిత్రకు సాక్ష్యం ఫోటో అని సమాచార మరియు పౌర సంబంధాల శాఖ డిప్యూటీ డైరెక్టర్(డీడీ) జయమ్మ అన్నారు. ప్రపంచ ఫోటో గ్రఫి దినోత్సవం సందర్భంగా ప్రెస్ ఫోటో జర్నలిస్టుల అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక ఎస్టీయూ భవన్ నందు ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా ఫోటో గ్రఫీ పితామహుడు లూయిస్ డాగురే చిత్రపటానికి డీడీ పూలమాలలు వేసి నివాళు ళ్ళ అర్పించారు. అనంతరం జరిగిన సభలో ఆమె మాట్లాడారు. కెమెరా కనుకున్న తర్వాత చరిత్రలో విప్లవాత్మకమైన మార్పులు వచ్చాయన్నారు. గతంలోని ప్రజల పరిస్థితులు, ఇబ్బందులు, రాజరిక పాలన అన్ని ఎలా ఉండేది.. నాడు తీసిన ఫోటోల ద్వారా నేటి సమాజానికి తెలుస్తుందన్నారు. సమాజంలో ప్రతి అంశం రేపటి తరానికి సాక్షి భూతంగా.. నిలుస్తుందన్నారు. అంతటి అందమైన దృశ్య కావ్యాలను బాధించే వ్యక్తులు ఫోటో జర్నలిస్టులు అన్నారు. వారు ఎంతో ధైర్య, సాహసాలకు ఒడ్డి సమాజంలో జరుగుతున్న అన్యాయాలను, అక్రమాలను తమ కెమెరాలో బంధించి ప్రపంచానికి అందిస్తున్న యోధులు ఫోటో జర్నలిస్టులు అన్నారు. ప్రపంచ ఫోటో గ్రఫి దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం సీనియర్ ఫోటో జర్నలిస్టులను ఫోటో జర్నలిస్ట్ యూనియన్ నాయకులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర ఉపాధ్యక్షులు కొండప్ప, ఐజేయూ జాతీయ సమితి సభ్యులు కే నాగరాజు, ఏపీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు ఈ.ఎన్.రాజు, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, జిల్లా కోశాధికారి అంజి, జిల్లా సహాయ కార్యదర్శులు శివ రాజ్ కుమార్, అవినాష్, ఫోటో జర్నలిస్టులు రఫీ, అంజి,
మోహన్ బాబు, శివయ్య శెట్టి, బీవీ రెడ్డి, చంద్ర వంశీ, శేషగిరి. సమాచార శాఖ ఫోటో గ్రాఫర్ దేవకాంత్ తదితరులు పాల్గొన్నారు. ఏపీపీజేఏ నూతన జిల్లా కమిటి ఎన్నిక:ఏపీయూడబ్ల్యూజే కు అనుబంధంగా ఆంధ్ర ప్రదేశ్ ఫోటో జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా నూతన కమిటీని మంగళవారం ఏకగ్రీవంగా సభ్యులు ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడు నాయకల్లు సుధాకర్, ఉపాధ్యక్షులు గా ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి గా మోహన్ బాబు, సహాయ కార్యదర్శి గా శివయ్య శెట్టి, కోశాధికారి ఎస్ఎన్డీ రఫీ, సభ్యులుగా బీవీ రెడ్డి, ఎండీ రఫీ, చంద్ర వంశీ, శేష గిరిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.



# చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేసిన కమ్మరి పార్వతమ్మ

ఉదయం న్యూస్‌నేడు విజయవాడ,గొల్లపూడి లోని బీసీ సంక్షేమ భవన్ లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ గా కే పార్వతమ్మ గారి పదవి ప్రమాణస్వీకార%శీ% కార్యక్రమం లో ముఖ్య అతిథులుగా పాల్గొన్న పాణ్య%శీ% ఎమ్మెల్యే శ్రీమతి గౌరు చరిత రెడ్డి గారు ఈ కార్యక్రమం లో టీడీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు టీటీడీ బోర్డు మెంబర్ మల్లెల రాజశేఖర్ గారు పాల్గొన్నారు



# స్త్రీ శక్తి పథకం

# భారం కాదు, బాధ్యత.



## స్త్రీ శక్తి పథకం ఎప్పుడెప్పుడా అని మీడియా, ప్రతిపక్షాలు ఎదురు చూసారు

## సినిమా సక్సెస్ మీట్ లాగా స్త్రీ శక్తి సక్సెస్ మీట్ పెట్టడం సంతోషం

## సూపర్ సిక్స్ పథకాలు రాష్ట్రంలో ఒకదాన్ని మించి ఒకటి ఇస్తున్నాం

## ఎక్కువమంది లబ్ధిదారులు ఉన్న పథకం స్త్రీ శక్తి.

## స్త్రీ శక్తి పథకం విజయవంతం %-% మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

**విజయవాడ, ఆగస్టు 20:ఉదయం న్యూస్**

స్త్రీ శక్తి పథకం రాష్ట్రవ్యాప్తంగా విజయవంతంగా అమలవుతుండటంపై రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు ఆర్టీసీ హౌస్ లో ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో మీడియాతో మాట్లాడారు. "స్త్రీ శక్తి పథకం ఎప్పుడొస్తుందా అని మీడియా, ప్రతిపక్షాలు ఎదురు చూశాయి. ఇప్పుడు సినిమా సక్సెస్ మీట్ లాగా, స్త్రీ శక్తి సక్సెస్ మీట్ నిర్వహించడం నాకు ఎంతో ఆనందంగా ఉంది" అని ఆయన అన్నారు .మంత్రి మాట్లాడుతూ, రాష్ట్రంలో అమలవుతున్న సూపర్ సిక్స్ పథకాలలో ఒకదాన్ని మించి ఒకటి ప్రజల ఆదరణ పొందుతున్నాయని తెలిపారు. వాటిలో ఎక్కువ మంది లబ్ధిదారులు ఉన్న పథకం స్త్రీ శక్తి అని, దీని ద్వారా రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది మంది మహిళలు లబ్ధి పొందుతున్నారని పేర్కొన్నారు.

**ఎలాంటి సమస్యలు లేకుండా అమలు**

స్త్రీ శక్తి పథకం ప్రారంభించి ఆరవ రోజుకే సుమారు 65 లక్షల మంది మహిళలు ఉచిత బస్సు ప్రయాణం చేసారని మంత్రి తెలిపారు. ఇప్పటివరకు సుమారు ?25 కోట్లు ఖర్చయిందని, ఆ మొత్తం మొత్తాన్ని ఏపీఎస్ఆర్టీసీకి చెల్లిస్తున్నామని వివరించారు.ఘాట్ రోడ్ల విషయంలో మొదట్లో వచ్చిన కొన్ని విమర్శలను గంటల్లోనే పరిష్కరించామని చెప్పారు. ప్రతిపక్షాల్లో ఉన్న మాజీ ఎమ్మెల్యేలు కూడా స్త్రీ శక్తి పథకం అమలును కొనియాడటం రాష్ట్ర ప్రభుత్వానికి గర్వకారణమని తెలిపారు. భవిష్యత్ ప్రణాళికలు త్వరలోనే 750 ఎలక్ట్రిక్ ఏసీ బస్సులు రానున్నాయని, రాబోయే 4 ఏళ్లలో 2500 ఎలక్ట్రిక్ బస్సులు ప్రవేశపెట్టనున్నామని తెలిపారు. వచ్చే 2 ఏళ్లలో పల్లె వెలుగు బస్సులలో కూడా ఏసీ సౌకర్యం కల్పించనున్నామని ప్రకటించారు.
తిరుమల మినహా రాష్ట్రంలోని అన్ని ఘాట్ రోడ్లలో మహిళలకు ఉచిత ప్రయాణం వర్తిస్తుందని స్పష్టం చేశారు.%ఎ%రాష్ట్ర బోర్డర్ ప్రాంతాల్లో ఉన్న సమస్యలను వారం రోజుల్లో పరిష్కరిస్తామని మంత్రి మండిపల్లి తెలిపారు.

**మహిళలకు ప్రత్యేక గుర్తింపు**

కండక్టర్ల కొరత అంశం తమ దృష్టికి వచ్చిందని, తగిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. పురుషులు ఇబ్బందులు పడుతున్నారనే అంశంపై ఇప్పటివరకు ఎలాంటి ఫిర్యాదులు రాలేదని స్పష్టం చేశారు. భవిష్యత్తులో మహిళలకు ప్రత్యేక గుర్తింపు కోసం స్మార్ట్ కార్డ్ జారీ చేసే ఆలోచన ఉందని మంత్రి ప్రకటించారు.


**పెట్టుబడులపై స్పష్టత**

పెట్టుబడిదారులను రాష్ట్రానికి ఆకర్షించడంలో భాగంగా మాత్రమే భూములను కేటాయిస్తున్నామని, ఆ భూములు పూర్తిగా ఏపీఎస్ఆర్టీసీ ఆధీనంలో ఉన్నవే అని స్పష్టం చేశారు.

**మా పూర్వజన్మ సుకృతం**

ఈ పథకం అమలు చేయగలగడం మా పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నాం. స్త్రీ శక్తి భారం కాదు, ఇది రాష్ట్ర ప్రభుత్వ బాధ్యత. మహిళల ఆశీస్సుల వలననే చంద్రబాబు గారు నాలుగోసారి ముఖ్యమంత్రిగా అయ్యారు. మహిళల కోసం ఈ పథకాన్ని ప్రారంభించడం గర్వకారణం" అని అన్నారు.
ఈ సమావేశంలో ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణ, ఎండీ ద్వారక తిరుమల రావు, రవాణా శాఖ ముఖ్య కార్యదర్శి కాంతిలాల్ దండే, విజయవాడ జోనల్ చైర్పర్సన్ రెడ్డి అప్పలనాయుడు, ఆర్టీసీ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ఫ్రీ బస్సు-సూపర్ హిట్...!




**ఉదయం న్యూస్**

కూటమి ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలన్నింటినీ వరుసగా నెరవేర్చుకుంటూ వస్తోంది. దానిలో భాగంగా ఈనెల 15వ తేదీన ప్రవేశపెట్టిన మహిళలకు ఉచిత బస్సు పథకం సూపర్‌డూపర్ హిట్ అయింది. ఈ పథకం ఇంతగా విజయవంతం అవుతుందని ఎవరూ ఊహించలేదు. ఎవరూ ఊహించనంతగా పథకం విజయవంతం అవడానికి ప్రధాన కారణం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ముందుచూపే కారణమని చెప్పవచ్చు. ఎందుకంటే..ఆయన ఈ పథకం అమలుకు తొందరపడలేదు. ఇతర రాష్ట్రాల్లో అమలు అవుతోన్నఫ్రీబస్సు పథకంపై ఏడాదిగా ఆయన తన మంత్రులతో, అధికారులతో చర్చిస్తూనే ఉన్నారు. పథకం అమలుకు ముందు వారిని ఆయా రాష్ట్రాలకు పంపి దానిలోని సమస్యలు, ఇతర లొసుగులను తెలుసుకోమని, దాని ద్వారా ఇక్కడ అటువంటి ఇబ్బందులు రాకుండా ముందస్తుగానే చర్యలు తీసుకున్నారు. రాష్ట్రంలో ఎంత మంది మహిళలు ఉన్నారు..? వారిలో రోజుకు ఎంత మంది ప్రయాణాలు చేస్తారు..? ఎన్ని బస్సులు ఉన్నాయి..? వాటిలో ఏయే బస్సుల్లో అనుమతించాలి..? ఇతర సర్వీసులకు ఆటంకం కలగకుండా ముందస్తు చర్యలు ఎలా తీసుకోవాలనే దానిపై ఆయన ప్రత్యేక దృష్టిసారించారు. ఎక్కడా ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా ముందస్తు చర్యలు తీసుకుని పథకాన్ని పక్కాగా ఆయన అమలులోకి తెచ్చారు. దీంతో..ఇప్పటి పథకం సూపర్ డూపర్ హిట్ అయింది. వాస్తవానికి ఈ పథకం అమలు చేస్తారనే వార్తలు వచ్చిన వెంటనే పక్కనే ఉన్న తెలంగాణ, కర్ణాటకల పరిస్థితి ఇక్కడా ఉంటుందని మెజార్టీ ప్రజలు ఊహించారు. తెలంగాణలో ఈ పథకం అమలులోకి వచ్చిన్నప్పుడు బస్సులో సీట్ల కోసం మహిళలు కుస్తీలు పట్టారు. ఇది ఒకరోజో..రెండు రోజులో కాదు...దాదాపు ఇప్పటికీ అదే సీన్ కనిపిస్తోంది. ప్రభుత్వ ముందస్తు ఏర్పాట్లు లేకపోవడం దీనికి కారణం. కర్ణాటకలోనూ అదే పరిస్థితి. అయితే..ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం ఎటువంటి గందరగోళ పరిస్థితులు లేవు. రోజుకు సుమారు 15లక్షలకు పైగా మహిళలు ఉచితంగా ప్రయాణిస్తున్నారు. పథకం అమలులోకి వచ్చిన తరువాత రోజు రోజుకు మహిళా ప్రయాణికుల సంఖ్య పెరిగిపోతోంది. పల్లెవెలుగు, అల్ట్రాపల్లెవెలుగు, సిటీ ఆర్డినరీ, ఎక్స్‌ప్రెస్, ఆల్ట్రా ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో మహిళలకు ఉచితంగా ప్రయాణించే అవకాశం కల్పిస్తున్నారు. దీంతో మహిళలు భారీగా దీన్ని ఉపయోగించుకుంటున్నారు. అయితే..ప్రభుత్వం తీసుకున్న చర్యల వల్ల ఎక్కడా ఎటువంటి ఇబ్బంది కలగడం లేదు. కొంత మంది సామాన్య ప్రజలకు కొన్ని సర్వీసుల్లో ఇబ్బందులు ఏర్పడుతున్నాయి.

**చిరునవ్వులు చిందిస్తోన్న మహిళ...!**

ముఖ్యంగా ఫ్రీ బస్సుల వల్ల బస్సుల్లో ఆక్యుపెన్సీ రేటు పెరిగి ఇతర బస్సుల్లో భారీగా రద్దీ ఏర్పడుతోంది. దీంతో కొందరికి కొంత మేర ఇబ్బందులు వస్తున్నాయి. అయితే కూటమి ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సంపూర్ణంగా ఈ పథకం అమలు చేయడంతో మహిళల్లో పూర్తి సంతృప్తి కనిపిస్తోంది. మహిళలు ఎవరైనా..వాళ్లు ఏర్గానికి చెందిన వారికైనా ఫ్రీ బస్సు పథకం వర్తించడంతో వారి మోముల్లో సంతోషం స్పష్టంగా కనిపిస్తోంది. నిన్న గుంటూరు నుంచి విజయవాడకు %ఝుఋఎశీఅశ్రీఱఅవ.ఎశీఎ% ప్రతినిధి ప్రయాణిస్తోన్నప్పుడు కొందరు మహిళలను ఫ్రీ బస్సు ప్రయాణం గురించి ప్రశ్నించినప్పుడు ఆనందంతో చిరునవ్వులు చిందించారు. మీకు ఉచితమేగా..అన్నప్పుడు..వాళ్ల మోహాల్లో కనిపించిన ఆనందం మాటల్లో చెప్పలేనిది. స్వల్పమొత్తమైనా..ఉచితంగా ప్రయాణించడం గతంలో ఎప్పుడూ జరగని విషయం. దాంతో వారిలో ఆనందం పొంగిపొర్లతోంది. ఒక కుటుంబంలో ఎంత మంది మహిళలు ఉన్నా..వారంతా ఉచితంగా ప్రయాణించడం.. పెద్దగా ఇబ్బందులు లేకపోవడంతో వారి సంతోషం మరింత రెట్టింపవుతోంది. కాగా..ఈ ఉచిత ప్రయాణంపై ప్రతిపక్ష వైకాపా ఎప్పటిలాగానే విమర్శలు గుప్పించింది. కొంత మంది పార్టీ వారితో ఎస్సీ బస్సుల్లో ప్రయాణిస్తూ తమకు ఉచితబస్సు ఇవ్వడం లేదని సోషల్ మీడియాలో పోస్టులు పెట్టింది. అయితే..వాళ్లు ఎంత చెప్పినా..ఎన్ని ఆరోపణలు చేసినా..ఇంకేమి చేసినా మహిళలు మాత్రం దాన్ని పట్టించుకోవడం లేదు. ఉచిత బస్సుపై వైకాపా చెప్పే అబద్దాలను వారు నమ్మడం లేదు. దీంతో వైకాపా కూడా ఇక దీనిపై విమర్శలు అనవసరమని ప్రస్తుతానికి సైలెంట్ అయింది. కాగా..కొందరుమహిళలు అసలు పథకం ఎలా అమలు అవుతుందో చూద్దామనుకుని బస్సులు ఎక్కుతున్నారు.



దేవాదాయ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ని కలిసిన ఏమ్మెల్యే గౌరు చరితారెడ్డి

# హైదరాబాద్ రిక్రూట్మెంట్లో నకిలీ సర్టిఫికెట్ల కలకలం..?

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**




పోలీస్ శాఖలో నకిలీ సర్టిఫికెట్లు వెల్కిరావడంతో తీవ్ర చర్చనీయాంశం అయ్యింది. ఇలా నకిలీ సర్టిఫికెట్లతోఎంతమంది పోలీసులు ఉద్యోగాలు చేస్తున్నారో అనే అనుమానాలకు ఈ ఘటన తావిస్తోంది. హైదరాబాద్ తెలంగాణ పోలీస్ కానిస్టేబుల్‌రిక్రూట్మెంట్లో నకిలీ సర్టిఫికెట్లు కలకలం రేపాయి.
2022 నోటిఫికేషన్లో సెలెక్ట్ అయిన కానిస్టేబుళ్లు ఫేక్‌సర్టిఫికెట్లు సబ్మిట్ చేసినట్లు అధికారులు గుర్తించారు.
హైదరాబాద్ పరిధిలో ఉద్యోగం కోసం స్థానికతనుచూపించడానికి నకిలీ బోనఫైడ్ సర్టిఫికెట్లు సమర్పించినట్ల తెలిపారు. నకిలీ సర్టిఫికెట్లు సమర్పించిన 59 మందిలో 54మంది కానిస్టేబుల్ సెలెక్టెడ్ క్యాండిడేట్స్ అని పేర్కొన్నారు.వారిపై సిసిఎస్లో కేసు నమోదు చేసినట్లు చెప్పారు. నకిలీ సర్టిఫికెట్లు సమర్పించిన అభ్యర్థుల శిక్షణనునిలిపివేసి, తదుపరి చర్యలకు సిద్ధమవుతున్నట్లు అధికారులు వెల్లడించారు.అయితే, నకిలీ సర్టిఫికెట్ల ప్రస్తావన మనం ఎక్కడో ఓ చోట చూస్తునే ఉంటాం..కానీ పోలీస్ శాఖలో నకిలీ సర్టిఫికెట్లు వెల్కిరావడంతో తీవ్ర చర్చనీయాంశం అయ్యింది. ఇలా నకిలీ సర్టిఫికెట్లతో ఎంతమంది పోలీసులు ఉద్యోగాలు చేస్తున్నారో అనే అనుమానాలకు ఈ ఘటన తావిస్తోంది. ఈ మేరకు అధికారులు ప్రతి అభ్యర్థి సర్టిఫికెట్లను క్షుణంగా పరిశీలిస్తున్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని అధికారులు స్పష్టం చేశారు.



# ఆ రెండు సినిమాల పైనే ఆశలు!

తెలుగు సినీ పరిశ్రమలో మెగా ఫ్యామిలీకి ఉండే క్రేజే వేరు. ఎలాంటి బ్యాక్‌గ్రౌండ్ లేకుండా ఇండస్ట్రీకి వచ్చిన మెగాస్టార్‌గా ఎదిగిన చిరంజీవి మెగా ఫ్యామిలీ అంటే ఓ బ్రాండ్‌గా మార్చేశారు. ఆయన తర్వాత పవన్ కళ్యాణ్ , రామ్‌చరణ్, వరుణ్ తేజ్, అల్లు అర్జున్, సాయిధరమ్ తేజ్, వైష్ణవ్ తేజ్, అల్లు శిరీష్.. ఇలా ఫ్యామిలీలో అందరూ హీరోలే. మెగా ఫ్యామిలీ నుంచి సినిమా వస్తుందంటే ఇండస్ట్రీలో సందడి వాతావరణం నెలకొంటుంది. అయితే ఇటీవల కాలంలో వీరి సినిమాలు బాక్సాఫీస్ దగ్గర పెద్దగా ప్రభావం చూపించలేకపోతు న్నాయి. ఎంతలా అంటే మెగా ఫ్యామిలీలో అల్లు అర్జున్('పుష్ప 2'తో బ్లాక్‌బస్టర్) మినహా మరే హీరో రెండేళ్లుగా హిట్టు కొట్టలేదు. వీరి నుంచి ఈ మధ్యకాలంలో వచ్చిన 8 సినిమాలు ఫ్లాప్ కావడంతో ఏకంగా రూ.400 కోట్లకు పైగా నష్టాలు వచ్చినట్లు ఇండస్ట్రీ వర్గాల సమాచారం. మెహర్ రమేష్ దర్శకత్వంలో చిరంజీవి, తమన్నా జంటగా, కీర్తిసురేష్ కీలకపాత్రలో నటించిన 'భోళా శంకర్'తో చిరంజీవి ఫ్లాఫ్ ఎదురైంది. 2023లో వచ్చిన ఈ మూవీ చిరంజీవి కెరీర్‌కు మచ్చ తెచ్చే రేంజ్‌లో ప్రేక్షకులు తిరస్కరిం చారు. ఈ సినిమా వల్ల రూ.50 కోట్ల వరకు నష్టం వచ్చినట్లు సమాచారం. ఆ దెబ్బతో చిరంజీవి తన ఫ్యూచర్ ప్రాజెక్టులపై స్పెషల్ ఫోకస్ పెట్టాల్సి వచ్చింది. అందుకే ఆ తర్వాత ఆయన్నుం చి మరో సినిమా రాలేదు. ఈ ఏడాది 'విశ్వం భర'తో, వచ్చే సంక్రాంతికి అనిల్ రావిపూడితో తీస్తోన్న సినిమాతో గట్టి హిట్లు కొట్టాలని ధ్యేయంగా పెట్టుకున్నారు.

ఇక పవన్ కళ్యాణ్ పరిస్థితి కూడా అందుకు భిన్నంగా ఏమీ లేదు. సముద్ర ఖని దర్శకత్వం లో సాయిధర మ్ తేజ్‌తో కలిసి పవన్ కళ్యాణ్ నటించిన 'బ్రో' మూవీ అందరినీ నిరాశపరిచింది. ఈ చిత్రం ద్వారా రూ.40కోట్ల నష్టాలు వచ్చినట్లు టాక్. ఇక ఈ ఏడాది ఆయన్నుం చి వచ్చిన 'హరిహర వీరమల్లు' చిత్రం బాక్సాఫీస్ వద్ద డిజాస్టర్‌గా నిలిచింది. తొలిరోజు టాక బాగానే ఉన్నా నాసిరకం వీఎఫ్ఎక్స్ పరమచెత్తగా ఉన్నాయని ప్రేక్షకులు పెదవి విరిచారు. దీనికితోడు ఓ వర్గం నెగిటివ్ టాక్ స్ప్రెడ్ చేయడం మైనస్‌గా మారింది. దీంతో వారం రోజులకే థియేటర్ల నుంచి వెళ్లిపోయి పవన్ కళ్యాణ్‌కి భారీ ఫ్లాప్‌ని మిగిల్చింది. ఈ చిత్రం ద్వారా సుమారు రూ.85 కోట్ల వరకు నష్టాలు వచ్చినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఆయన ఆశలన్నీ సుజీత్ దర్శకత్వంలో తెరకెక్కిన 'ఓజీ'పైనే ఉన్నాయి. ఈ మూవీ సెప్టెంబర్ 25న దసరా కానుకగా విడుదల కానుంది.



# టీజర్ అదిరింది




తెలుగులో టాలెంటెడ్ యాక్టర్లలో ఒకరిగా ముద్ర వేసుకున్న నటుల్లో సత్యదేవ్ ఒకరు. చదువుకునే రోజుల్లోనే సినిమాల మీద ప్యాషన్‌తో షార్ట్ ఫిల్మ్ మేకర్‌గా మారిన సత్యదేవ్.. ఓ వైపు ఉద్యోగం చేస్తూనే సినీ ఇండస్ట్రీలో అవకాశాల కోసం కాళ్లరిగేలా తిరిగాడు. 'మిస్టర్ పర్‌ఫెక్ట్'తో క్యారెక్టర్ ఆర్టిస్టుగా సినీ ప్రయాణం మొదలుపెట్టి హీరోగా, విలన్‌గా మాత్రమే కాకుండా సపోర్టింగ్ రోల్స్ చేస్తూ తనకంటూ ప్రత్యేక గుర్తింపును సొంతం చేసుకున్నాడు. అయితే సత్యదేవ్ టాలెంట్‌కి తగ్గిన బొమ్మ ఇప్పటివరకు పడలేదనే చెప్పాలి. కొన్ని సినిమాల్లో అతడికి మంచి పేరొచ్చినా ఆ దర్శకులు సత్యదేవ్‌ని సరిగ్గా వాడుకోలేదనే చెప్పాలి. మంచి పాత్ర పడాలే గానీ వెండితెరపై చెలరేగిపోతాడు. అలాంటి సత్యదేవ్ తాజాగా 'రావు బహదూర్'గా త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానున్నాడు.

కేరాఫ్ కంచరపాలెం, ఉమామహేశ్వర ఉగ్రరూపస్య వంటి చిత్రాలతో మంచి గుర్తింపు సాధించిన వెంకటేష్ మహా దర్శకత్వంలో సత్యదేవ్ నటిస్తోన్న సినిమాయే 'రావు బహదూర్'. వీళ్లిదరి కాంబినేషన్లో ఇది రెండో చిత్రం. దీనికి సంబంధించి మేకర్స్ ఇటీవలే సత్యదేవ్ లుక్‌తో టైటిల్ అనౌన్స్‌మెంట్ పోస్టర్‌ని రిలీజ్ చేస్తూ 'అనుమానం పెనుభూతం' అంటూ క్యాప్షన్ ఇచ్చారు. ఈ మూవీని సూపర్ స్టార్ మహేశ్ బాబు నిర్మాణ సంస్థ జీఎంబీ ఎంటర్ టైన్‌మెంట్ సమర్పిస్తుండగా శ్రీ చక్రాస్ ఎంటర్ టైన్‌మెంట్స్, అప్లాజ్ మూవీస్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. వచ్చే ఏడాది సమ్మర్‌లో విడుదల చేసేలా ప్లాన్ చేస్తున్నారు.

తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన టీజర్‌ని దర్శకధీరుడు ఎస్ఎస్ రాజమౌళి సోమవారం విడుదల చేశారు. 'నాకు అనుమానం అనే భూతం పట్టింది' అంటూ ఆసక్తికరమై డైలాగ్‌తో టీజర్ స్టార్ట్ అవుతోంది. అక్కడి నుంచి పలు విభిన్న గెటప్పుల్లో సత్యదేవ్ ఇరగదీశాడు. అసలు ఈ కథ ఆయన కోసమే పుట్టిందా అనిపించేలా ఉంది. ప్రతి గెటప్‌కి కరెక్ట్‌గా సూటయ్యాడు. టీజర్ చూస్తుంటే దీన్ని సైకలాజికల్ డ్రామాగా తెరకెక్కిస్తున్నట్లు అనిపిస్తోంది. ఈ టీజర్‌ని రిలీజ్ చేసిన రాజమౌళి 'రావు బహదూర్' టీమ్‌కి విషెస్ చెబుతూ ట్వీట్ చేశారు. 'సత్యదేవ్ ఎప్పటిక్కపుడు ఎదుగుతూ అద్భుతమైన పాత్రలు పోషించడం చూస్తుంటే ఆనందంగా ఉంది. 'రావు బహదూర్' సినిమా కోసం ఆయనతో పాటు డైరెక్టర్ వెంకటేష్ మహాకు నా శుభాకాంక్షలు. ఈ సినిమా చూడటానికి ఆత్రుతగా ఎదురు చూస్తున్నాను' అని ట్వీట్‌లో పేర్కొన్నారు. జక్కన్న ట్వీట్‌కు స్పందించిన సత్యదేవ్... రాజమౌళి గారికి కృతజ్ఞతలు. తెలుగు సినిమా ఎంత దూరం వెళ్లగలదో మీరు చూపించారు.

# వాళ్ల సాయంతోనే సొంతంగా సినిమాలు.....



ఆయనెప్పుడూ ప్రజల పక్షమే.. ఆయన సినిమాలెప్పుడూ ప్రజల గొంతుకే. సామాజిక సృహను తట్టిలేపే విప్లవగీతం ఆర్ నారాయణ మూర్తి తాజాగా 'యూనివర్సిటీ పేపర్ లీక్' అనే చిత్రాన్ని తీశారు. ఈ సినిమా ఆగస్టు 22న థియేటర్స్‌లో విడుదల కాబోతుంది. అయితే తన సినిమాలను ఎలాంటి ఆర్భాటాలు లేకుండా రిలీజ్ చేసే ఆర్ నారాయణమూర్తి.. ఈసారి కూడా అదే పంథాలో తన సినిమాని రిలీజ్ చేస్తున్నారు.

మీడియా ఇంటర్వ్యూలు, ప్రమోషన్ ఈవెంట్‌లకు దూరంగా ఉండే ఆర్ నారాయణ మూర్తి.. తాజాగా ప్రముఖ యాంకర్ తులసీచంద్‌కి ఇంటర్వ్యూ ఇచ్చారు. ఇందులో పలు ఆసక్తికరమైన విషయాలను పంచుకుంటూ.. తన సినిమా ప్రస్థానం ఎలా మొదలైందో చెప్పుకొచ్చారు. "నేను యాక్టర్ అవుదాం అని ఇండస్ట్రీకి వచ్చాను. కాని ఎంత ప్రయత్నించినా కాలేకపోతున్నాను. నేను బొమ్మలు కూడా వేసేవాడ్ని. అదే నా సినిమా ప్రస్థానానికి అడుగులు పడేట్టు చేసింది. దాసరి గారి డైరెక్షన్‌లో ఓ సినిమాకి బొమ్మలు వేసే ఆర్టిస్ట్‌గా వెళ్లాను. ఫస్ట్ నాగేశ్వరరావుగారి బొమ్మవేశాను. ఆ సినిమాకి దాసరి గారు డైరెక్టర్. ఆయన ఆ బొమ్మ చూసి మెచ్చుకుని.. ఏ తమ్ముడూ అంటూ భుజంపై చేయి వేశారు.

వేషం కావాలి సార్ అని అడిగాను. ఇప్పుడేం చేస్తున్నావ్ అని అడిగారు. ఇంటర్మీడియేట్ అని చెప్పాను.. నువ్వు డిగ్రీ పూర్తి చేసి రా నీకు వేషం ఇస్తా అన్నారు. నేను డిగ్రీ పూర్తి చేశా.. మద్రాస్ వెళ్లి దాసరిగారిని కలిశా. అన్నట్టుగానే ఆ మహానుభావుడు 'నీడ' సినిమాలో నాకు వేషం ఇచ్చారు. ఆ సినిమా హీరో కృష్ణగారి అబ్బాయి రమేశ్ బాబు. మహేష్ బాబు గారి అన్నగారాయన. ఆయన హీరో.. ఆ తరువాత మెయిన్ రోల్ నాదే. ఆ పాత్రకి మంచి పేరు వచ్చింది.

ఆ తరువాత సంధ్య సినిమాలో నన్నే హీరోగా పెట్టి సినిమా తీశారు మా గురువుగారు. ఆ తరువాత నాకు మంచి మంచి వేషాలు వచ్చాయి. కానీ.. యాక్టర్‌గా బిజీ కాలేకపోయాను. పెద్ద వేషాలు రావడం లేదు.. హీరో వేషాలు రావడం లేదు.. మళ్లీ జూనియర్ వేషాలే వస్తున్నాయి. అక్కడ నుంచి స్ట్రగుల్ స్టార్ట్ అవుతుంది. ఆర్థికంగా బలహీనుడ్ని. ఇటు పెద్ద వేషాలు రావడం లేదు. చాలా స్ట్రగుల్ చేశాను. నేను ఇంకెప్పుడు హీరోని అవుతానని చాలా బాధపడ్డాను. మానసిక వేదన పడ్డా.. అలాంటి దశలో శ్రీశ్రీ గారి పాట గుర్తొచ్చింది. 'కలకానిదీ.. విలువైనదీ.. బతుకూ కన్నీటి ధారలలోనూ బలిచేయకూ.. ఏదీ తనంతట తానే నీ దరికి రాదు.. శోధించి సాధించాలి' అని ఆ మహాకవి శ్రీశ్రీ రాశారు. ఆ పాట నన్ను మార్చేసింది. బాధల్ని మర్చిపోయేట్టు చేసింది. నాకు హీరో వేషాలు ఇవ్వడం లేదు కాబట్టి.. నేనే హీరో అవ్వాలి. హీరో అవ్వాలంటే నేనే సినిమా తీయాలి. నేనే డబ్బులు పెట్టాలి. నా దగ్గరేమో డబ్బుల్లేవ్. ఆ టైమ్‌లో నాకు నా ఫ్రెండ్స్ హెల్ప్ చేశారు. వాళ్ల సాయంతో 'స్నేహచిత్ర పిక్చర్స్' బ్యానర్ స్టార్ట్ చేశాను. ఆ బ్యానర్‌లో నా ఫస్ట్ మూవీ అర్థరాత్రిస్వాతంత్ర్యం అనే సినిమా తీశాను. అక్కడ నుంచి కథ,స్క్రీన్ ప్లే, యాక్షన్, పాటలు, మాటలు, డైరెక్షన్ అన్నీ నేనే చేసుకునేవాడ్ని. అవసరమే అలా చేసేట్టు చేసింది. అలా నా సినిమా ప్రయాణం మొదలైంది.. కొనసాగిస్తూనే ఉన్నాను' అంటూ చెప్పుకొచ్చారు ఆర్ నారాయణ మూర్తి.

# ఇండియా పరేడ్‌లో జంట



అమెరికా న్యూయార్క్‌లో జరిగిన 79వ భారత స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఇండియా డే పరేడ్‌లో కాంగ్రెస్ సభ్యుడు థానేదార్, మేయర్ ఎరిక్ ఆడమ్స్, ఎంపీ సత్నామ్ సింగ్‌తో పాటు ఈ జంట హాజరైంది. రియల్ లైఫ్ కపుల్‌లా కనిపించిన వీరి ఫోటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. అభిమానులు మాత్రం "ఎప్పుడు పెళ్లి చేసుకుంటారు?", "ఇలా ఫోటోలతోనే సరిపెట్టేస్తారా?" అంటూ కామెంట్లు చేస్తున్నారు. విజయ్-రష్మిక జంట తమ సంబంధాన్ని ఎప్పుడు అధికారికంగా ప్రకటిస్తుందో అన్న ఆసక్తి అభిమానుల్లో పెరుగుతోంది.

టాలీవుడ్‌లో విజయ్ దేవరకొండ , రష్మిక మందానా గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనేలేదు. గీత గోవిందం, డియర్ కామ్రేడ్ చిత్రాల్లో కలిసి నటించిన ఈ జంట కొన్నాళ్లుగా రిలేషన్‌లో ఉన్న సంగతి అందరికీ తెలిసినా వాళ్లు మాత్రం అఫిషియల్‌గా చెప్పరు. జిమ్‌లో కలిసి వర్కౌట్లు చేస్తారు, రెస్టారెంట్లకి, వెకేషన్స్‌కి కలిసే వెళ్తారు. రష్మిక పండగ సమయాల్లో విజయ్ దేవరకొండ ఇంట్లో ప్రత్యక్షమవుతుంటుంది. ఇంత జరుగుతున్నావాళ్ల మధ్య సంబంధం గురించి మాత్రం చెప్పరు. ఇటీవల విజయ్ దేవరకొండ నటించిన 'కింగ్‌డమ్' రిలీజ్ కాగా 'మనం హిట్టు కొట్టినం' అంటూ రష్మిక కంగ్రాట్స్ కూడా చెప్పింది. అయితే తమ మధ్య బంధం గురించి అఫిషియల్‌గా చెప్పేస్తే కిక్ ఉండదన్న ఉద్దేశంతోనే వీరు ఫ్యాన్స్‌ని ఊరిస్తూ ఉంటారని పలువురు అభిప్రాయపడుతున్నారు.

ఇక అసలు విషయానికొస్తే భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా అమెరికాలోని న్యూయార్క్ 43వ వార్షిక ఇండియా డే పరేడ్‌ని గ్రాండ్‌గా నిర్వహించారు. ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ అసోసియేషన్స్ ఆధ్వర్యంలో భారత కాన్సులేట్ ఏటా ఈ పరేడ్ నిర్వహించింది. 1970లో ప్రారంభమైన ఈ పరేడ్ న్యూయార్క్, న్యూజెర్సీ, కనెక్టికట్, మాసాచుసెట్స్, రోడ్ ఐలాండ్, న్యూ హాంప్‌షైర్, వెర్మాంట్ మరియు మైన్ రాష్ట్రాల్లో భారతీయ సముదాయానికి ప్రాతినిధ్యం వహిస్తుంది. తాజా వేడుకకు వేలాది మంది భారతీయ అమెరికన్లు, విదేశీయులు హాజరయ్యారు. విజయ్ దేవరకొండ, రష్మిక మందానా ఈ కార్యక్రమంలో "గ్రాండ్ మార్షల్స్"గా హాజరై పరేడ్‌కి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఇందుకు సంబంధించిన వీడియోలు, ఫోటోలు సోషల్‌మీడియాలో వైరల్‌గా మారాయి. వీరిద్దరు ఇలా కనిపించడం సంతోషంగానే ఉన్నా ఆ గుడ్‌న్యూస్ కూడా చెప్పేస్తే సెలబ్రేషన్స్ చేసుకుంటామని ఫ్యాన్స్ అంటున్నారు. మీ ఇద్దరి మధ్య రిలేషన్ గురించి ఇంకా ఊరించకుండా ఇప్పటికే చెప్పండి అంటూ రిక్వెస్ట్ చేస్తున్నారు. మరి అభిమానుల కోరిక ఈ జంట ఇప్పటికైనా తమ రిలేషన్ గురించి బయటపెడుతుందా? లేదా? అన్నది చూడాలి.

ఈ వీరి సినిమాల సంగతికొస్తే.. విజయ్ దేవరకొండ ఇటీవల 'కింగ్‌డమ్' మూవీతో ప్రేక్షకుల ముందుకొచ్చాడు. ఈ చిత్రానికి తొలిరోజు మంచి టాక్ వచ్చినా రెండో రోజు నుంచే డౌన్ అయిపోయింది. ఓవరాల్‌గా చూసుకుంటే నిర్మాత నాగవంశీకి నష్టాలు తెచ్చిపెట్టినట్లు ఇండస్ట్రీలో గుసగుసలు వినిపిస్తున్నాయి. దీని తర్వాత విజయ్ దేవరకొండ 'రౌడీ జనార్దన్' అనే సినిమాలో నటించనున్నాడు. అంతేకాకుండా 'టాక్సీవాలా' డైరెక్టర్ రాహుల్ సాంకృత్యాయన్ దర్శకత్వంలో చిత్రంలో నటించనున్నట్లు తెలుస్తోంది. ఇందులో రష్మికతో విజయ్ రొమాన్స్ చేయనున్నాడట. మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్ నిర్మిస్తోన్న ఈ మూవీ హిస్టారికల్ బ్యాక్‌డ్రాప్‌లో రాయలసీమ నేపథ్యంలో తెరకెక్కబోతోందట.




# హే భగవాన్.. ఇంతకీ బిజినెస్ ఏంటి?

'కలర్ ఫోటో' సినిమాతో హీరోగా మారిన సుహాస్.. చేతినిండా సినిమాలతో బిజీగా ఉన్నారు. హిట్టు ఫ్లాపులతో సంబంధం లేకుండా వరుసగా సినిమాలు చేసుకుంటూ వెళ్తున్నారు. ఈ ఏడాదిలో ఇప్పటికే 'ఉప్పు కప్పురంబు', 'ఓ భామ అయ్యో రామా' చిత్రాలతో అలరించిన టాలెంటెడ్ యాక్టర్.. 'హే భగవాన్' అనే మరో మూవీని రిలీజ్ కు రెడీ చేస్తున్నారు. సుహాస్ బర్త్ డే సందర్భంగా తాజాగా టైటిల్ గ్లింప్స్ లాంచ్ చేశారు. ఇందులో సుహాస్, శివానీ నగరం జంటగా నటించగా.. భగవాన్ గా వీకే నరేష్ కనిపించారు. హీరో హీరోయిన్లు తమ ఫ్యామిలీ బిజినెస్ విషయంలో ఒకరినొకరు విమర్శించుకుంటున్న ఈ వీడియో నవ్వులు పూయిస్తోంది. గోపీ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాని నరేంద్ర రెడ్డి నిర్మిస్తున్నారు.

# కోట శ్రీనివాసరావు సతీమణి కన్నుమూత



ప్రముఖ నటుడు కోట శ్రీనివాసరావు మరణించిన నెల రోజుల వ్యవధిలోనే ఆయన కుటుంబంలో మరో విషాదం చోటుచేసుకుంది. కోట శ్రీనివాసరావు భార్య రుక్మిణి సోమవారం తెల్లవారుజామున హైదరాబాద్ లోని తన నివాసంలో కన్నుమూశారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న రుక్మిణి పరిస్థితి విషమించడంతో తుదిశ్వాస విడిచారు. ఈరోజు ఆమె అంత్యక్రియలు పూర్తయ్యాయి. కోట, రుక్మిణిల మృతితో వారి కుటుంబ సభ్యులు తీవ్ర దుఃఖంలో మునిగిపోయారు.

సీనియర్ నటుడు కోట శ్రీనివాసరావు ఇటీవల కన్నుమూసిన విషయం తెలిసిందే. వయోభారంతో గత కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధ పడిన ఆయన.. జులై 13న తుదిశ్వాస విడిచారు. అయితే కోట ఇంట మరో విషాదం చోటు చేసుకుంది. ఆయన సతీమణి రుక్మిణి ఈరోజు కన్నుమూశారు. కోట రుక్మిణి సోమవారం తెల్లవారుజామున హైదరాబాద్ నివాసంలో తుదిశ్వాస విడిచినట్లు తెలుస్తోంది. ఆమె కొంతకాలంగా అనారోగ్య కారణాలతో ఇబ్బంది పడుతున్నారు. ఇవాళ పరిస్థితి విషమించి కన్నుమూశారు. కొద్దిసేపటి క్రితమే రుక్మిణి అంత్యక్రియలు కూడా పూర్తయినట్లు వార్తలు వస్తున్నాయి. కోట శ్రీనివాసరావు మరణించిన నెల రోజుల వ్యవధిలోనే ఆయన భార్య కూడా మృతి చెందడంతో ఫ్యామిలీలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,